జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం




కృష్ణ | శుక్రవారం 23 జనవరి 2026 | సంపుటి : 01 | సంచిక : 22 | పేజీలు : 12 | వెల : 4/- | PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## పార్లమెంట్ ప్రజా సమస్యలపై
# పోరాడండి

- వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ అధ్యక్షతన వైఎస్సార్ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశం, హాజరైన ఎంపీలు
- రాష్ట్ర ప్రజల కష్టాలు, సమస్యలు, ఆకాంక్షలను జాతీయ స్థాయిలో వినిపించే బాధ్యత వైఎస్సార్సీపీ ఎంపీలదే
- ఏపీలో రైతులు, యువత, మహిళలు, కార్మికులు, పేదలు, బడుగుబలహీన వర్గాల ప్రజలు సమస్యలతో సతమతమవుతున్నారు



**అమరావతి**

పార్లమెంట్ రాజ్యసభలో ప్రజా సమస్యలపై పోరాడాలని రాష్ట్రంలో జరుగుతున్న అరాచక పాలనపై మాట్లాడాలని రాష్ట్రానికి రావలసిన నిధులపై పోరాడాలని వైయస్సార్సీపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పార్టీ ఎంపీలకు సూచించారు. వైఎస్సార్సీపీ పార్లమెంటరీ పార్టీ సమావేశానికి అధ్యక్షత వహించిన వైఎస్ జగన్ప్రజా సమస్యలను పార్లమెంట్‌లో బలంగా లేవనెత్తాలని ఎంపీలకు దిశానిర్దేశం ఆంధ్రప్రదేశ్ ప్రజలకు సంబంధించిన ప్రతి ముఖ్యమైన సమస్యను పార్లమెంట్ ఉభయ సభల్లో సమర్థవంతంగా, ధైర్యంగా లేవనెత్తాలని వైఎస్సార్‌సీపీ ఎంపీలకు వైఎస్ జగన్ సూచించారు. రాష్ట్ర ప్రజల కష్టాలు, సమస్యలు, ఆకాంక్షలను జాతీయ స్థాయిలో వినిపించే బాధ్యత వైఎస్సార్సీపీ ఎంపీలదేనని ఆయన గుర్తు చేశారు. తాడేపల్లిలోని వైఎస్సార్సీపీ కేంద్ర - మిగతా3లో




## అంతరిక్షం అంటే నక్షత్రాలు, గ్రహాలే కాదు

- దేశాల హద్దులు లేకుండా మనమంతా ఒకే గ్రహంపై ఉన్నామన్న భావన కలుగుతుంది
- దిల్లీ ఐఐటీలో ఏర్పాటు చేసిన 'ది మేకింగ్ ఆఫ్ యాన్ ఆస్ట్రోనట్' ప్రోగ్రామ్‌లో సునీతా విలియమ్స్ ప్రసంగం - స్పేస్ సైన్స్, తన అనుభవాన్ని పంచుకుని విద్యార్థులకు ప్రేరణ కలిగిస్తూ
- "ప్రస్తుతం మానవ అంతరిక్ష పరిశోధనకు చాలా ప్రత్యేకమైన సమయం
- నిజ జీవితంలో ఉన్నట్లే ప్రతి స్పేస్ మిషన్‌కూ ఎత్తుపల్లాలు ఉంటాయి
- కానీ ప్రతీ అనుభవం మనల్ని రాబోయే సవాళ్లను ఎదుర్కొనేందుకు మెరుగుపరుస్తుంది

## దుష్ప్రచాలను పార్టీ శ్రేణులు
# ఖండించాలి

- పార్టీ నేతలకు కీలక సూచన చేసిన పవన్ కల్యాణ్
- ఇతర వ్యక్తుల మధ్య జరిగే వాటిని జనసేనకు ఆపాదించే ప్రయత్నాలు జరుగుతున్నాయన్న పవన్
- వివాహేతర సంబంధాలను కూడా జనసేనపై రుద్దే ప్రయత్నాలు జరుగుతున్నాయని వ్యాఖ్య
- ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఈ విధమైన నీచ రాజకీయాలు చేస్తున్నారు



**అమరావతి**

జనసేన పార్టీపై ఎటువంటి దుష్టశక్తుల ప్రభావం పడకుండా జనసైనికులు, వీర మహిళలు, పార్టీ నాయకులు కాపు కాస్తున్నారని... పార్టీ పట్ల వారికున్న నిబద్ధత చాలా గొప్పదని ఏపీ డిప్యూటీ సీఎం ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ అన్నారు. పార్టీకి చెందిన కొందరు కీలక నాయకులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా.. సంస్థాగత అంశాలపై నేతలకు ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ.. ఇటీవలి కాలంలో వ్యక్తుల మధ్య జరిగే ఘర్షణలు, ఆర్థిక లావాదేవీలు, మానసిక బలహీనతలు, వ్యక్తిగత కుల విభేదాలను జనసేన పార్టీకి ఆపాదించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కిరాయి వక్తలు, కిరాయి మాధ్యమాలు కలిసి పార్టీ ప్రతిష్ఠను దెబ్బతీయాలనే ఉద్దేశంతో ఇలాంటి దుష్ప్రచారాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రత్యేకంగా వివాహేతర సంబంధాలు వంటి వ్యక్తిగత అంశాలను కూడా - మిగతా3లో




## ఝార్ఖండ్‌లో మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ

- ఎన్‌కౌంటర్‌లో 15 మంది నక్సల్స్ మృతి
- మావోయిస్టుల ఏరివేత ముమ్మరం
- సారండా అడవుల్లో భద్రతా దళాల వేట
- 2026 మార్చి నాటికి దేశాన్ని మావోయిస్ట్ రహితంగా మార్చాలన్నది కేంద్రం లక్ష్యం


## 2035 నాటికి ఏపీ
# 'డే-జీరో రెడీ స్టేట్'

- దావోస్‌లో మంత్రి నారా లోకేశ్
- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో ముందుకెళుతున్న ఏపీ
- 2035 నాటికి 'డే-జీరో రెడీ స్టేట్'గా మారడమే లక్ష్యం
- గత 18 నెలల్లో 50కి పైగా సంస్కరణలు అమలు చేసినట్టు వెల్లడి
- ప్రతి జిల్లాలో ఎంఎస్ఎంఈ ఆధారిత వృద్ధికి ప్రత్యేక ప్రణాళిక
- దావోస్ రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడిన మంత్రి లోకేశ్



**దావోస్**

ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సు వేదికగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తమ పారిశ్రామిక విధానంలో సరికొత్త అధ్యాయాన్ని ఆవిష్కరించింది. 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' నుంచి 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' వైపు అడుగులు వేస్తున్నామని, పెట్టుబడులను వారాల వ్యవధిలోనే కార్యరూపంలోకి తెచ్చేలా 2035 నాటికి రాష్ట్రాన్ని 'డే-జీరో రెడీ స్టేట్'గా తీర్చిదిద్దడమే లక్ష్యమని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. నమ్మకం, వేగం అనే రెండు అంశాలు ఏపీని కీలక పెట్టుబడుల గమ్యస్థానంగా మారుస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. దావోస్‌లో జరిగిన 'ద ఫాస్ట్ లేన్: ఇన్వెస్టింగ్ ఎట్ ది స్పీడ్ ఆఫ్ గ్రోత్' అనే అంశంపై నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో మంత్రి లోకేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే వారికి సమయం ఆదా చేయడమే అతిపెద్ద లాభం. ఇదే రాష్ట్రానికి ఆర్థిక పోటీలో ఆధిక్యతను - మిగతా3లో




## రాజకీయాల్లోకి విజయసాయిరెడ్డి రీఎంట్రీ.!

- లిక్కర్ స్కాంలో పాల్గొన్నవారే అసలు విషయాలు చెప్పాలని ఈడీ అధికారులకు తాను సూచించా
- వైసీపీలో నెంబర్-2 స్థానం అనేది ఉండదు
- పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డే ఒకటి నుంచి వంద వరకు అన్నీ అన్నట్టుగా వ్యవహరిస్తారు
- తన ఆస్తుల వివరాలన్నింటినీ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నా
- తాను రాజకీయ సన్యాసం తీసుకోలేదు
- వచ్చే జూన్ 25 తర్వాత మళ్లీ రాజకీయాల్లోకి రీఎంట్రీ ఇస్తా

**హైదరాబాద్/అమరావతి**

లిక్కర్ స్కాం అంశంలో తనకు ఎలాంటి సంబంధం లేదని వైసీపీ మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి స్పష్టం చేశారు. తన దృష్టిలో అసలు లిక్కర్ స్కాం అనే విషయమే లేదని ఆయన వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విచారణ అనంతరం విజయసాయిరెడ్డి మీడియాతో మాట్లాడారు. లిక్కర్ స్కాంలో పాల్గొన్నవారే అసలు విషయాలు చెప్పాలని ఈడీ అధికారులకు తాను సూచించానని విజయ సాయిరెడ్డి తెలిపారు. ఈ విచారణలో తన స్టేట్‌మెంట్‌ను ఈడీ రికార్డు - మిగతా3లో



## లోయలో పడిన ఆర్మీ వాహనం..

- 10 మంది సైనికులు మృతి
- జమ్మూకశ్మీర్ లోని దోడా జిల్లాలో ఘోర ప్రమాదం
- 200 అడుగుల లోతులోకి పడిపోయిన బుల్లెట్ ప్రూఫ్ వాహనం
- గాయపడిన సైనికులు మిలిటరీ ఆసుపత్రికి తరలింపు

## రైతుల తర్వాత ఇప్పుడు కార్మికులా?

- నల్ల చట్టాల మాదిరిగానే కొత్త కుట్ర
- అదానీ, అంబానీల కోసమే ఇదంతా
- మహాత్మా గాంధీ పేరును చెరిపేసే ప్రయత్నం
- కొన్నేళ్ల క్రితం మోదీ ప్రభుత్వం మూడు నల్ల వ్యవసాయ చట్టాలను తెచ్చింది
- బడ్జెట్ సమావేశాల్లో తేల్చుకుంటాం: మల్లికార్జున ఖర్గే



# టీడీపీలో సెకండ్ జనరేషన్




**విజయవాడ :** తెలుగుదేశం పార్టీ రాజకీయ ప్రయాణం ఇప్పుడు ఒక కీలక మలుపు వద్ద నిలిచింది. ఈ మార్చితో పార్టీకి 44 సంవత్సరాలు పూర్తై 45వ సంవత్సరంలోకి అడుగుపెడుతోంది. పార్టీ ఆవిర్భావ సమయంలో యువకులుగా రాజకీయాల్లోకి వచ్చిన చాలా మంది నేతలు ఇప్పుడు వయోభారంతో సీనియర్ స్థాయికి చేరుకున్నారు. అప్పట్లో అన్న ఎన్టీఆర్ చేతుల మీదుగా తొలి టికెట్ తీసుకుని అసెంబ్లీలో అడుగుపెట్టిన యువ నాయకులే, నేడు పార్టీలో అత్యంత అనుభవజ్ఞులుగా గుర్తింపు పొందుతున్నారు. కాలం మారినట్లే, రాజకీయాల్లోనూ మార్పు అవసరమన్న ఆలోచనలు ఇప్పుడు ఆ సీనియర్లలో మొదలయ్యాయని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ అంతటా చూస్తే, టీడీపీలోని సీనియర్ నేతల నుంచి ఒకే రకమైన మాట వినిపిస్తోంది. తాము ఇక రాజకీయాల నుంచి తప్పుకోవాలని, యువతకు అవకాశం ఇవ్వాలని పలువురు బహిరంగంగానే చెబుతున్నారు. ఇది ఒకరిద్దరి అభిప్రాయం మాత్రమే కాకుండా, చాలా జిల్లాల్లో వినిపిస్తున్న స్వరం కావడం విశేషం. ఈ జాబితా ఎంత పెద్దదంటే, ఒక ప్రాంతీయ పార్టీలో ఇంతమంది నేతలు ఒకేసారి పక్కకు తప్పుకునే పరిస్థితి దేశ రాజకీయాల్లో అరుదేనని చర్చ సాగుతోంది. సాధారణంగా రాజకీయాల్లో వయస్సుతో సంబంధం లేదని, చివరి శ్వాస వరకూ కొనసాగుతామని చెప్పే నాయకులు ఎక్కువ. కానీ టీడీపీ సీనియర్లు మాత్రం భిన్నంగా ఆలోచిస్తున్నారని అంటున్నారు. దీనికి ప్రధాన కారణంగా రాబోయే ఎన్నికల్లో యువతకు ప్రాధాన్యం ఇవ్వాలన్న పార్టీ వ్యూహం ఉందన్న ప్రచారం సాగుతోంది. ముఖ్యంగా నారా లోకేష్ నాయకత్వం మరింత బలపడుతూ, ఆయన చుట్టూ కొత్త తరం నాయకుల బృందం తయారవుతుందని భావిస్తున్నారు. ఈ మార్పును దృష్టిలో పెట్టుకుని, ముందుగానే తాము తప్పుకుంటే మంచిదన్న ఆలోచన సీనియర్లలో ఏర్పడినట్టు చెబుతున్నారు. ఇదే సమయంలో మరో వ్యూహాత్మక ఆలోచన కూడా ఉందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. గతంలో చంద్రబాబు నాయుడు వద్ద తాము కీలక పాత్ర పోషించినట్లే, ఇప్పుడు తమ వారసులను లోకేష్ టీంలోకి చేర్చితే భవిష్యత్తులో కుటుంబ రాజకీయాలకు భరోసా ఉంటుందన్న భావన కూడా ఈ నిర్ణయాల వెనుక ఉందని అంటున్నారు. "దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలి" అన్న సామెత రాజకీయాల్లో ఉన్నవారికి మరింత వర్తిస్తుందన్న మాట వినిపిస్తోంది. ఇటీవల నర్సీపట్నం లో జరిగిన ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ సభలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు తనకు 70 ఏళ్లు వచ్చాయని, ఇక రాజకీయాలకు గుడ్‌బై చెప్పాలని వేదికపైనే ప్రకటించడం పెద్ద చర్చకు దారితీసింది. ఆయన కుమారుడు విజయ్ పాత్రుడుకు వచ్చే ఎన్నికల్లో అవకాశం కల్పించాలన్న ప్రయత్నం జరుగుతోందన్న ప్రచారం కూడా ఉంది. అదే విధంగా భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కూడా వయోపరంగా అదే దశకు చేరుకుంటుండటంతో, ఆయన కుటుంబ వారసత్వంపై దృష్టి పెట్టారని అంటున్నారు. ఈ జాబితాలో బండారు సత్యనారాయణమూర్తి , కిమిడి కళా వెంకటరావు , దాడి వీరభద్రరావు వంటి పలువురు ప్రముఖులు ఉన్నారు. ఒక అంచనాగా చూస్తే 2029 ఎన్నికల నాటికి కనీసం ముప్పయి నుంచి నలభై మంది సీనియర్ నేతలు రాజకీయాల నుంచి తప్పుకునే అవకాశం ఉందన్న మాట వినిపిస్తోంది. అదే సంఖ్యలో కొత్త తరం నాయకులు రంగప్రవేశం చేసే అవకాశమూ ఉందని అంటున్నారు. ఈ మార్పులను టీడీపీ హైకమాండ్ ఎలా సమతుల్యం చేస్తుంది, అనుభవం? యువత మధ్య సమన్వయాన్ని ఎలా సాధిస్తుంది అన్నదే ఇప్పుడు రాజకీయ వర్గాల్లో ప్రధాన చర్చగా మారింది.

# కార్యకర్తలు సరే... లీడర్లు ఏరీ



**కడప :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాబోయే ఎన్నికల్ని లక్ష్యంగా చేసుకుని తన వ్యూహాలను పునర్వ్యవస్థీకరించుకునే ప్రయత్నంలో ఉంది. ప్రధానంగా ప్రజల మధ్యకు వెళ్లడం, ప్రజా సమస్యలపై పోరాటాలు చేయడం, వచ్చే ఎన్నికల్లో తిరిగి అధికారంలోకి రావడం అన్నదే పార్టీ ముందున్న ప్రధాన లక్ష్యంగా కనిపిస్తోంది. అయితే ఈ లక్ష్యాలు కార్యరూపం దాల్చడంలో మాత్రం స్పష్టత కొరవడినట్టు రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేయాలని పార్టీ నిర్ణ యించి నప్పటికీ, ఆ ఉద్యమాలు పరిమిత స్థాయిలోనే కొనసాగుతు న్నాయి. ఎక్కువగా కార్యకర్తలు, స్థానిక నాయకులకే ఈ బాధ్యతలు అప్పగించడంతో ప్రజల్లోకి బలమైన సంకేతం వెళ్లడం లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. దాదాపు గత ఇరవై నెలలుగా పార్టీ చేపట్టిన పలు కార్యక్రమాల్లో పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రత్యక్షంగా పాల్గొనకపోవడం గమనార్హం. అంతేకాదు, ఆయనకు సన్నిహితుడిగా భావించే సీనియర్ నేత సజ్జల రామకృష్ణారెడ్డి కూడా ఈ కార్యక్రమాల్లో ఎక్కడా కనిపించలేదు. ఈ పరిస్థితుల్లో పార్టీ పోరాటాలు కేవలం కార్యకర్తల స్థాయికే పరిమితమయ్యాయని విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రజల మధ్యకు వస్తానని జగన్మోహన్ రెడ్డి గతంలో రెండు సార్లు తేదీలు ఇచ్చారన్న ప్రచారం జరిగింది. గత ఏడాది జూలై నెలలో ప్రజల్ని కలుస్తానని చెప్పినా, అది కేవలం కొద్ది సమయం పర్యటనకే పరిమితమైంది. ఆ తర్వాత ఈ ఏడాది జనవరి నుంచి విస్తృతంగా ప్రజల్లోకి వస్తానన్న మాట కూడా వాయిదా పడింది. తాజాగా పార్టీ వర్గాల్లో పాదయాత్రే తుది నిర్ణయం అన్న చర్చ నడుస్తోంది. అయితే ఈ పాదయాత్ర ఎప్పుడు అనే దానిపై స్పష్టత లేదు. పార్టీ నాయకుల మాటల్లో చెప్పాలంటే 2027 లేదా 2028 వరకూ దీనికి ముహూర్తం ఉండకపోవచ్చని అంటున్నారు. ఇప్పుడే పాదయాత్ర చేపట్టినా ఎన్నికలకు ఇంకా సమయం ఎక్కువగా ఉండటంతో దాని ప్రభావం తగ్గిపోతుందనే ఆలోచనతోనే ఈ నిర్ణయం తీసుకుంటున్నారని సమాచారం. అందుకే ఎన్నికలకు ఒకటి లేదా రెండు సంవత్సరాల ముందు మాత్రమే పాదయాత్ర ప్రారంభించే యోచనలో ఉన్నారని చెబుతున్నారు. ఇదిలా ఉండగా, మధ్యలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు , కార్పొరేషన్ ఎన్నికలు పార్టీకి కీలకంగా మారనున్నాయి. ఈ ఎన్నికల్లో వైసీపీ ఎలా ముందుకు సాగుతుంది, ఎలాంటి వ్యూహాలు అమలు చేస్తుందన్నది పెద్ద ప్రశ్నగా మారింది. పైగా జగన్మోహన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిపై కూడా చర్చ సాగుతోంది. ఆయన మోకాళ్ల సమస్యతో పాటు నడుము నొప్పితో బాధపడుతున్నారని ప్రచారం ఉంది. బహిరంగంగా చెప్పకపోయినా, గత కొన్నేళ్లుగా ఆయన వ్యవహార శైలిని గమనిస్తే ఆరోగ్య ఇబ్బందులు ప్రభావం చూపుతున్నాయన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇలాంటి పరిస్థితులను ఎదుర్కొంటూ వైసీపీ భవిష్యత్ అడుగులు ఎలా ఉండబోతాయన్నదే రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది.

# వైసీపీకి కొత్త అధ్యక్షుడు... ధర్మాన



**గుంటూరు :** చంద్రబాబు ఆలోచన జగన్ చేస్తున్నారా? పార్టీ అధినేతగా ఉంటూ రాష్ట్ర పగ్గాలు మరొకరికి అప్పగించను న్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. 2014 వరకు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా ఉండేవారు చంద్రబాబు. కానీ తర్వాత జాతీయ అధ్యక్షుడిగా మారి రాష్ట్ర పార్టీ బాధ్యతలను వేరొకరికి అప్పగించారు. ఇప్పుడు జగన్ సైతం వైసీపీ రాష్ట్ర పగ్గాలు సీనియర్ నేతకు అప్పగించాలన్న నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. మొత్తం జగన్మోహన్ రెడ్డి సోలో అన్నట్టు పరిస్థితి మారింది. ఆపై ఆయన చుట్టూ ఆ నలుగురు చేరారని.. వారి వల్లే పార్టీ ఓడిపోయిందన్న విమర్శ ఉంది. అందుకే ఈసారి రాష్ట్ర పార్టీ అధ్యక్ష బాధ్యతలను సీనియర్ నేతకు అప్పగించేందుకు జగన్మోహన్ రెడ్డి కీలక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. తద్వారా పార్టీలో సీనియర్లకు సైతం గౌరవం కల్పించినట్లు అవుతుంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం తర్వాత ఆ పార్టీ అధ్యక్షుడిగా జగన్మోహన్ రెడ్డి కొనసాగుతూ వచ్చారు. గౌరవ అధ్యక్షురాలిగా విజయమ్మ ఉండేవారు. కానీ షర్మిల తెలంగాణలో పార్టీ పెట్టడంతో ఆమెకు అండగా నిలిచేందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గౌరవ అధ్యక్షురాలి పదవి నుంచి తప్పుకున్నారు విజయమ్మ. అప్పటినుంచి పార్టీని అంతా తానై నడిపిస్తున్నారు జగన్మోహన్ రెడ్డి. అయితే గతంలో విజయసాయిరెడ్డి కొద్దిరోజులపాటు జగన్ తర్వాత అన్నట్టు పరిస్థితి ఉండేది. అటు తరువాత సజ్జల రామకృష్ణారెడ్డి పార్టీ బాధ్యతలను చూస్తున్నారు. అయితే జగన్ చుట్టూ ఉన్న వారితో పని జరగదని.. పార్టీ అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నందున రాష్ట్ర అధ్యక్ష పదవి అనేది క్రియేట్ చేయాలన్న ఆలోచన వచ్చినట్లు సమాచారం. పార్టీ అధినేతగా జగన్మోహన్ రెడ్డి ఉంటే.. రాష్ట్ర పార్టీ బాధ్యతలను వేరే నేతకు అప్పగిస్తే బాగుంటుందన్న అభిప్రాయం పార్టీ వర్గాల నుంచి వినిపించిందట. అందుకే పార్టీలో ఒక సీనియర్ నేతకు అధ్యక్ష బాధ్యతలు కానీ.. పార్టీ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్గా కానీ అవకాశం ఇస్తారని తెలుస్తోంది. ఉమ్మడి రాష్ట్రంలోనే సీనియర్ నేతగా ఉన్నారు ధర్మాన ప్రసాదరావు. 1989లో తొలిసారిగా ఆయన పోటీ చేసి గెలిచారు. అసెంబ్లీలో అడుగు పెట్టారు. మంత్రి కూడా అయ్యారు. రాజశేఖర్ రెడ్డి కి అత్యంత ఆప్తుడిగా మెదిలారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పదేళ్లపాటు మంత్రిగా వ్యవహరించారు. వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో రెండున్నర ఏళ్ల పాటు మంత్రి అయ్యారు. మంచి వాగ్ధాటితోపాటు సబ్జెక్టు ఉన్న నేత. అటువంటి నాయకుడికి వైసిపి రాష్ట్ర అధ్యక్ష పదవి కానీ.. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి కానీ ఇస్తే బాగుంటుందన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది. తద్వారా జగన్మోహన్ రెడ్డి చుట్టూ ఉన్న కోటరీ కి చెక్ పడవచ్చు అన్నది ఆలోచన. ఆపై జగన్మోహన్ రెడ్డి సీనియర్లను కలుపుతున్నారని సంకేతాలు పంపించినట్లు అవుతుంది. అందుకే త్వరలో ధర్మాన ప్రసాదరావు కు కీలక పదవి ఖాయమని తెలుస్తోంది.

## పార్లమెంట్ ప్రజా సమస్యలపై పోరాడండి

-మొదటిపేజీ తరువాయి

కార్యాలయంలో వైఎస్ జగన్ అధ్యక్షతన జరిగిన పార్లమెంటరీ పార్టీ సమావేశానికి వైఎస్సార్‌సీపీ ఎంపీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ మాట్లాడుతూ ఏపీలో రైతులు, యువత, మహిళలు, కార్మికులు, పేదలు, బడుగుబలహీన వర్గాల ప్రజలు సమస్యలతో సతమతమవుతున్నారన్న వైఎస్ జగన్‌ ఈ వర్గాలపై కూటమి ప్రభుత్వం చేస్తున్న నిర్లక్ష్యం, అన్యాయాన్ని పార్లమెంట్ వేదికగా ఎండగట్టాలని ఎంపీలకు సూచించారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో అమలైన అనేక సంక్షేమ పథకాలను నిర్వీర్యం చేయడం, ప్రజల హక్కులను కాలరాస్తున్న తీరును కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని ఎంపీలకు చెప్పారు. దీంతోపాటు రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చారని, అప్పులు చేయడంలో యధేచ్ఛగా రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్నారని, దీంతో రాష్ట్రం భయంకరమైన రుణభారంలో కూరుకుపోతుందన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి అత్యంత ఆందోళనకరంగా మారిందని వైఎస్ జగన్ అన్నారు. టీడీపీ అమలు చేస్తున్న "రెడ్ బుక్ పాలన" కారణంగా రాష్ట్రంలో రాజకీయ కక్ష సాధింపు పెరిగిపోయిందని, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులపై దాడులు, అక్రమ కేసులు, వేధింపులు కొనసాగుతున్నాయ న్నారు. ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ హక్కులు కూటమి నాయకులు కాలరాస్తున్నారని వైయస్ జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల వైఎస్సార్సీపీకి చెందిన దళిత కార్యకర్త మందా సల్మాన్‌పై జరిగిన దాడి, హత్య ఘటనను ప్రస్తావించిన వైఎస్ జగన్‌ రాష్ట్రంలో దళితులపై దాడులు, అక్రమ కేసులు, వేధింపులు రోజురోజుకీ పెరుగుతున్నాయని, ప్రభుత్వం చోద్యం చూస్తుందని వైయస్ జగన్ మండిపడ్డారు. ఈ నేపథ్యంలో దళితులపై జరుగుతున్న అఘాయిత్యాలపై ఎంపీలు జాతీయ షెడ్యూల్డ్ కులాల కమిషన్‌ను కలసి సమగ్ర నివేదికతో కూడిన వినతిపత్రం అందజేయాలని వైఎస్ జగన్ సూచించారు. రాష్ట్రంలో జరుగుతున్న దాడులు, హత్యలు, వేధింపులపై రాజ్యాంగబద్ధ సంస్థలు తక్షణమే స్పందించి జోక్యం చేసుకోవాలన్నారు. బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆపవద్దని ఎంపీలకు వైయస్ జగన్ స్పష్టం చేశారు. పార్లమెంట్‌ను ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఒక శక్తివంతమైన వేదికగా ఉపయోగించాలని, కేంద్రంపై నిరంతర ఒత్తిడి తీసుకువచ్చే విధంగా ఎంపీలు పనిచేయాలని వైఎస్ జగన్ సూచించారు. వైఎస్సార్సీపీ ఎప్పుడూ ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తుందని, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం, రాజ్యాంగ విలువల పరిరక్షణ కోసం అంకితభావంతో పనిచేస్తుందని వైఎస్ జగన్ స్పష్టం చేశారు.

## రాజకీయాల్లోకి విజయసాయిరెడ్డి రీఎంట్రీ.!

-మొదటిపేజీ తరువాయి

చేసిందని, భవిష్యత్‌లో మరోసారి తనను పిలిచే అవకాశం కూడా ఉందని చెప్పారు. వైసీపీ పార్టీ అంతర్గత వ్యవహారాలపై కూడా ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. వైసీపీలో నెంబర్-2 స్థానం అనేది ఉండదని, పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డే ఒకటి నుంచి వంద వరకు అన్నీ అన్నట్టుగా వ్యవహరిస్తారని చెప్పారు. పార్టీ లోపల తాను ఎదుర్కొన్న అవమానాలను తట్టుకోలేకే వైసీపీని వీడినట్లు వెల్లడించారు. తనపై వందల కోట్ల రూపాయలు దోచుకున్నానని ఆరోపణలు చేస్తున్నారని, అయితే తన ఆస్తుల వివరాలన్నింటినీ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నానని చెప్పారు. అలాగే, అరబిందో సంస్థలకు సంబంధించిన వ్యాపారాలు తనవి కాదని, ఇంకా ఎలాంటి అనుమానాలున్నా దర్యాప్తు చేసుకోవచ్చని సవాల్ విసిరారు.

రాజకీయాల్లోకి రీఎంట్రీ..

రాజకీయాల నుంచి పూర్తిగా తప్పుకున్నానన్న ప్రచారాన్ని విజయసాయిరెడ్డి ఖండించారు. తాను రాజకీయ సన్యాసం తీసుకోలేదని, వచ్చే జూన్ 25 తర్వాత మళ్లీ రాజకీయాల్లోకి రీఎంట్రీ ఇస్తానని తెలిపారు. రాజకీయంగా తన భవిష్యత్ ప్రణాళికలను అప్పటివరకు వెల్లడించబోనని కూడా ఆయన పేర్కొన్నారు.

## దుష్ప్రచాలను పార్టీ శ్రేణులు ఖండించాలి

-మొదటిపేజీ తరువాయి

జనసేనపై రుద్దే ప్రయత్నాలు జరుగుతున్నాయని పవన్ పేర్కొన్నారు. ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఈ విధమైన నీచ రాజకీయాలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఇలాంటి దుష్ప్రచారాలను పార్టీ శ్రేణులు తీవ్రంగా ఖండించాలని సూచించారు.

## 2035 నాటికి ఏపీ 'డే-జీరో రెడీ స్టేట్'

-మొదటిపేజీ తరువాయి



ఇస్తోంది. దీనికోసం రాష్ట్ర పెట్టుబడి ప్రోత్సాహక మండలి (రాక్షాదీ) ప్రతినెలా సమావేశమై ప్రాజెక్టుల పురోగతిని సమీక్షించడంతో పాటు, అంతర్గత సమస్యలను పరిష్కరిస్తోంది. భూమి, యుటిలిటీస్, పర్యావరణ అనుమతుల వంటి అంశాల్లో వరుస అనుమతులకు బదులుగా ప్యారలల్ ప్రాసెసింగ్‌ను ప్రవేశపెట్టడం ద్వారా ప్రాజెక్టులు ప్రారంభించే సమయాన్ని గణనీయంగా తగ్గించాం" అని వివరించారు.

**'డే-జీరో రెడీ స్టేట్' అంటే...!**

2035 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను 'డే-జీరో రెడీ స్టేట్'గా గుర్తింపు పొందేలా చేయడమే తమ లక్ష్యమని లోకేశ్ పునరుద్ఘాటించారు. అంటే, పెట్టుబడి నిర్ణయం తీసుకున్న కొన్ని వారాల్లోనే క్షేత్రస్థాయిలో పనులు ప్రారంభమయ్యేలా వ్యవస్థను సిద్ధం చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో నిర్ణయాలు వ్యక్తుల ఇష్టానుసారం కాకుండా, పటిష్టమైన వ్యవస్థ ఆధారంగా జరుగుతాయని హామీ ఇచ్చారు. రియల్ టైం డేటాతో పనిచేసే యూనిఫైడ్ డిజిటల్ గవర్నెన్స్ ద్వారా జాప్యాన్ని ముందుగానే గుర్తించి, అవరోధాలను తొలగిస్తున్నామని వివరించారు.

**నిబంధనల సరళీకరణ**

పరిపాలనలో వేగాన్ని పెంచేందుకు డీ-రెగ్యులేషన్ డ్రైవ్‌లో భాగంగా గత 18 నెలల్లో 50కి పైగా సంస్కరణలు చేపట్టామని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా నాలా చట్టాన్ని రద్దు చేశామని, డీ-క్రిమినలైజేషన్ దిశగా మరిన్ని చర్యలు తీసుకోనున్నామని వెల్లడించారు. తాము రిస్క్ బేస్డ్ రెగ్యులేటరీ ఫ్రేమ్‌వర్క్‌ను అనుసరిస్తున్నామని, తక్కువ రిస్క్ ఉన్న ప్రాజెక్టులకు వేగంగా అనుమతులు ఇస్తూ, అధిక ప్రభావం చూపే ప్రాజెక్టుల విషయంలో లోతైన పరిశీలన చేస్తున్నామని చెప్పారు. ఇది సుస్థిర అభివృద్ధికి దోహదపడుతుందన్నారు.

**ఎంఎస్ఎంఈ ఆధారిత వృద్ధి**

రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధిని కొన్ని నగరాలకే పరిమితం చేయకుండా, అన్ని ప్రాంతాలకు విస్తరింపజేస్తున్నామని లోకేశ్ తెలిపారు. ఇందులో భాగంగా 175 నియోజకవర్గాల్లోనూ ఎంఎస్ఎంఈ పార్కులను ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించారు. ప్రతి జిల్లాలో ఎంఎస్ఎంఈ ఆధారిత వృద్ధి ద్వారా ఉద్యోగాలు, ఆదాయం, సంపద సమానంగా పంపిణీ అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి పార్కును స్థానిక వనరుల ఆధారంగా, అగ్రో-ప్రాసెసింగ్, సముద్ర ఉత్పత్తులు, టెక్స్‌టైల్స్, ఎలక్ట్రానిక్స్ వంటి రంగాల కోసం ప్రత్యేక క్లస్టర్లుగా అభివృద్ధి చేస్తున్నట్లు వివరించారు. ఇది వలసలను తగ్గించడంతో పాటు, పెద్ద పరిశ్రమలకు సరఫరా వ్యవస్థను బలోపేతం చేస్తుందన్నారు. పరిశ్రమలకు వేగవంతమైన అనుమతులు, నాణ్యమైన మౌలిక వసతులు, నైపుణ్యం కలిగిన మానవ వనరులను అందించడమే ఏపీ ప్రత్యేకత అని లోకేశ్ అన్నారు. విధానాల స్థిరత్వం, సంస్థల విశ్వసనీయతతో పెట్టుబడిదారులకు భరోసా కల్పిస్తున్నామన్నారు. నమ్మకం, వేగం రెండూ కలిసి ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ పోటీ వాతావరణంలో ఒక ప్రత్యేక పెట్టుబడి గమ్యస్థానంగా నిలబెడుతున్నాయని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో కెర్నీ సీనియర్ పార్టనర్ సుకేతు గాంధీ, గూగుల్ ఏసియా-పసిఫిక్ ప్రెసిడెంట్ సంజయ్ గుప్తా, కాగ్నిజెంట్ గ్లోబల్ సీఎఫ్ఓ జతిన్ దలాల్, రెన్యూ ఛైర్మన్ సుమంత్ సిన్హా తదితరులు పాల్గొన్నారు.

# ధర్మాతాళ్లగూడెం గిరిజన బిడ్డకు జాతీయస్థాయిలో అరుదైన గౌరవం..

## వద్దిరాల దొడియం రోడ్డు అత్యంత ప్రమాదకరంగా మారింది



**జవరి 22 ప్రజా జ్యోతి మైలవరం :** గ్రామాలను కలిపే ప్రధాన రహదారి రోజురోజుకు ప్రమాదకరంగా మారుతోంది. రోడ్డు పక్కల సరైన భద్రతా ఏర్పాట్లు లేకపోవడం, మధ్యలో గుంతలు ఏర్పడటం, రాళ్లు చెల్లాచెదురుగా ఉండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రత్యేకంగా ద్విచక్ర వాహనదారులు, ఆటో డ్రైవర్లు, పాదచారులు ఈ రహదారిపై ప్రయాణించాలంటే భయపడాల్సిన పరిస్థితి నెలకొంది. రాత్రి వేళల్లో సరైన లైటింగ్ లేకపోవడం వల్ల ప్రమాదాల ముప్పు మరింత పెరుగుతోంది. ఈ రోడ్డు ద్వారా నిత్యం రైతులు, విద్యార్థులు, ఉద్యోగులు ప్రయాణిస్తుండటంతో చాలా ఇబ్బందులు పడుతున్నరు ముక్యంగ సిమెంట్ కంకర తో నిండి ప్రమాదం పూర్తి స్థాయి లో ఉంది

## సైబర్ నేరాల పై అవగాహన కల్పించిన ఎస్ఐ రమేష్



**చింతూరు జనవరి 22 ప్రజాజ్యోతి :** చింతూరు మండలం లోని నరసింహపురం గిరిజన ఆశ్రమ హైస్కూల్లో గురువారం ఎస్సై రమేష్ సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. అంతేగాక విద్యార్థులతో మాట్లాడుతూ రోడ్డు భద్రత ఉత్సవాలు సందర్భంగా భద్రతా నియమాల గురించి వివరించారు. అలాగే మహిళలపై జరుగుతున్న నేరాలు గురించి సోదాహరణంగా వివరించారు. బాల్యం నుండే విద్యార్థులు ముఖ్యంగా మత్తు పదార్థాలు జోలికి వెళ్ళవద్దని, మద్యం, పొగ తాగటం, గంజాయి సేవించడం, అమ్మడం, అమ్మేవారికి సహకరించడం లాంటి పనులకు దూరంగా ఉండాలని విద్యార్థులకు ఉద్బోధ చేశారు. ఈ కార్యక్రమంలో నరసింహాపురం గిరిజన ఆశ్రమ హై స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 327 యూనియన్ ఆధ్వర్యంలో 2026 డైరీ,క్యాలెండర్ల పంపిణీ




**మోతుగూడెం,జనవరి 22 (ప్రజాజ్యోతి):** 327 యూనియన్ ఆధ్వర్యంలో 2026 సంవత్సరానికి సంబంధించిన డైరీలు, క్యాలెండర్లు పంపిణీ కార్యక్రమం గురువారం లోయర్ సీలేరు ప్రాజెక్టులో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా లోయర్ సీలేరు చీఫ్ ఇంజనీర్ శ్రీ కె.వి.రాజారావు,సూపరింటెండెంట్ ఇంజనీర్ చిన కామేశ్వర రావు, ప్లాంట్ మేనేజర్ బి. బాలకృష్ణ, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ వి. ప్రసాద్?తో పాటు ఇతర జెన్కో అధికారులకు యూనియన్ ప్రతినిధులు డైరీలు, క్యాలెండర్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో రీజినల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఆర్.వి. రమణ, బ్రాంచ్ సెక్రటరీ టి. దుర్గా ప్రసాద్, బ్రాంచ్ ప్రెసిడెంట్ పి. శ్రీను, యు.ఏ.పి. శర్మ, సిహెచ్. రాము, ఎస్. నూకరాజు, వి. శ్రీనివాసరావు, ఎం. రంగా, టి. రఘు, పి. సురేష్, ఎం. చిన్నమ్మడు, బి. సుజాత, ఎం. ధనలక్ష్మి, ఎం. వరలక్ష్మీ, జి. శ్రీవాణి, బి. పద్మ, జి. అచ్చమ్మ, ఠాగూర్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా యూనియన్ నాయకులు ఉద్యోగుల ఐక్యత, సంక్షేమ కార్యక్రమాలపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తామని తెలిపారు.

## ఘనంగా అయోధ్య రామాలయ వార్షికోత్సవ వేడుకలు





**కాట్రేనికోన ప్రజాజ్యోతి :** డా బి ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా ముమ్మిడివరం నియో జక వర్గం కాట్రేనికోన అయోధ్యలో నిర్మించిన రామాలయం రెండు సంవత్సరాలు పూర్తి చేసు కుని మూడో సంవత్సరంలోకి అడుగు పెట్టింది. ఈ సందర్భంగా కాట్రేనికోనలో వార్షికోత్సవ వేడుకలు ఓలేటి రాధాకృష్ణ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. గెద్దనపల్లి గ్రా మం నుండి ఉప్పూడి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. జై శ్రీరామ్ అంటూ నినాదాలు చే శారు. భజనలు చేస్తూపాటలు పాడుకుంటూ పుర వీధుల్లో భక్తులు చేసిన ర్యాలీ ఆకట్టుకుంది. చిన్నారులు రాముడు, సీత వేషాలు వేశారు. దారి పొడవునా పలువురు వీరికి స్వాగతం పలికారు. సుమారు 1500 మంది ఈ కార్యక్రమంలో పాల్గొని ఉప్పూడి వరకు పాదయాత్ర చేశారు.

### 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా..ఉత్తమ సేవాపతకం..

**వి.ఆర్.పురం,జనవరి22(ప్రజాజ్యోతి)** :వరరామచం ద్రాపురం మండలం ధర్మతాళ్లగూడెం గ్రామం,సున్నం రాజు,భార్య శ్రీమ తి లక్ష్మి కుమారి, తమ గ్రామానికి జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చారు.వివరాల్లోకి వెళితే!గిరిజన ప్రాంతానికి చెందిన అంగన్వాడీవర్కర్,జాతీయస్థాయిలో గుర్తింపు పొందడం. చిం తూరు డివిజన్ కి గర్వకారణంగా మారింది.వరరా మచంద్రా పురం మండలం వడ్డీగూడెం గ్రామానికి చెందిన పులి లక్ష్మి కుమారి, వడ్డీగూడెం--1 అంగన్వాడీ సెంటర్?లో వర్కర్?గా పనిచేస్తూ,అద్భుతమైన ప్రతిభ కనబరుస్తూ గుర్తింపు తెచ్చు కుంది.ఉత్తమ సేవలకు గాను 77వ గణతంత్రదినోత్సవం సందర్భంగా జాతీయస్థాయి ఉత్తమ సేవాపతకంకు ఎంపిక య్యారు.కూనవరం ప్రాజెక్ట్ పరిధిలో నుంచి జాతీయ అవార్డుకు ఎంపికైన లక్ష్మికుమారి, రిపబ్లిక్ డే వేడుకలలో భాగంగా ఎర్రకోట,ఢిల్లీలో జరిగే కార్యక్రమంలో రాష్ట్రపతి చేతుల మీదుగాఈగౌరవాన్నిఅందుకోనున్నారు.గిరిజన మహిళ గా,గ్రామీణ ప్రాంతంలో పనిచేస్తూ జాతీయస్థాయికి ఎదగడం అనేక మందికి ఆదర్శంగా నిలుస్తోంది. లక్ష్మికుమారి,




తనఅంకితభావం,క్రమశిక్షణ,విద్యా నైపుణ్యం,అన్నీ ఆన్?లైన్ వర్క్స్,నిర్వహణ,స్కూల్ వాతావరణ అభివృద్ధి,ప్రీ--స్కూల్ యాక్టివిటీస్,టి.ఎల్.ఎం,(టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్)సమర్థ వంతమైన వినియోగం వంటి అంశాలలో ప్రత్యేక ప్రతిభ చూపించారు. చిన్నారులపట్ల శ్రద్ధ,విద్యా, ఆరోగ్యం,పోషణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ,తల్లిదండ్రులలోనూ అవగాహన పెంచడంలో ఆమె కీలకపాత్ర పోషించారు.జాతీయ అవార్డుకు ఎంపికైన సందర్భంగా సి.డి.పి.ఓ,ఐ.సి.డి.ఎస్,ఆఫీస్ స్టాఫ్, వి.మల్లిక (సి.డి. పి.ఓ)నాయోమి రాణి (సూపర్వైజర్) అంగన్వాడీ వర్కర్లు సూర్యాంబ,పద్మావతి,సుజాత,విజయలక్ష్మి, లక్ష్మి కుమారికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఢిల్లీకి వెళుతున్న లక్ష్మి కుమారికి,అల్ ది బెస్ట్ లక్ష్మికుమారి,"హేయ్ ఏ సేఫ్ జర్నీ" అంటూ ఆమెకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈవిజయం గిరిజనప్రాంత అంగన్వాడీ వ్యవస్థకు,వరరామ చంద్రాపురం, మండలానికి గర్వకారణంగా నిలిచింది.గ్రామీణ గిరిజన మహిళలుకృషిచేస్తేజాతీయస్థాయిలో గుర్తింపు సాధించవచ్చని లక్ష్మికుమారి,మరోసారి నిరూపించారు.

## పోరుమామిళ్లలో పందుల బెడద అధికారుల చొరవకు విజ్ఞప్తి



**పోరుమామిళ్ల అర్బన్ (ప్రజా జ్యోతి ప్రతినిధి) :** పోరుమామిళ్ల పట్టణంలోని 13వ వార్డులో పందుల స్వైర విహారం స్థానికులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. ప్రధాన వీధుల్లో పందులు గుంపులు గుంపులుగా తిరుగుతుండటంతో అపరిశుభ్రత పెరిగిపోవడమే కాకుండా, చిన్నారులు, వృద్ధులు బయటకు రావాలంటేనే భయపడుతున్నారు.పందుల వల్ల వీధులన్నీ కలుషితమై దుర్వాసన వెదజల్లుతున్నాయి. దీనివల్ల సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. పందుల పెంపకందారులు వాటిని బయట వదిలేయడం వల్లే ఈ సమస్య తలెత్తుతోందని వార్డు వాసులు వాపోతున్నారు. ఈ సమస్యపై రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదా పీర్ గారు స్పందించారు. ఉన్నతాధికారులు తక్షణమే క్షేత్రస్థాయిలో పర్యటించి, పందుల బెడద నుండి తమను కాపాడాలని ఆయన కోరారు. మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి, పందుల యజమానులపై చర్యలు తీసుకోవాలని మరియు వార్డులో పారిశుద్ధ్య పనులను మెరుగుపరచాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## రాతన గ్రామం సర్పంచ్ రిటైర్డ్ టీచర్ రాచప్ప నివాళులర్పించిన వైయస్సార్సీపి మాజీ ఎమ్మెల్యే కాగంటి శ్రీదేవమ్మా



**తుగ్గలి జనవరి 22 (ప్రజా జ్యోతి) :** మండల పరిధిలోని రాతన గ్రామంలో ఇటీవల హైదరాబాద్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మృతి చెందిన తుగ్గలి మండలం రాతన గ్రామం సర్పంచ్ రిటైర్డ్ టీచర్ రాచప్ప స్వగృహమునందు చిత్రపటానికి వైయస్సార్సీపి మాజీ ఎమ్మెల్యే కాగంటి శ్రీదేవి,పూలమాలవేసి నివాళులర్పించారు. సీనియర్ నాయకుడిని కోల్పోయామని సంతాపం వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకి పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలియజేశారు. వైఎస?ర్ పార్టీ జిల్లా నాయకులు మోహన్ రెడ్డి, ఉమామహేశ్వర్ రెడ్డి, తుగ్గలి మండల ఉపాధ్యక్షుడు సురేష్ సురేష్,సయ్యద్ వలి,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంపీ మిథున్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన వైకాపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాదిలింగేశ్వర బాబు



**గుంతకల్లు జనవరి 22 (ప్రజా జ్యోతి):** విజయవాడ నందు వైఎస?ర్ కాంగ్రెస్ పార్టీ రీజినల్ కోఆర్డినేటర్, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి నివాసం నందు మాజీ ఎమ్మెల్యే గాదిలింగప్ప కుమారుడు అనంతపురం జిల్లా వైస్సార్సీపీ గాదిలింగేశ్వర బాబు ( చిన్న బాబు) మర్యాదపూర్వకంగా కలిశారు.

## వీబీ-జి రామ్ జీ చట్టం 2025తో వలసలు పెరిగే ప్రమాదం... MGNREGAను యధాతథంగా అమలు చేయాలి

### సిపిఎం మండల కార్యదర్శి జి, శ్రీరాములు




**తుగ్గలి జనవరి 22 ( ప్రజా జ్యోతి) :** తుగ్గలి మండల పరిధిలోని ఉప్పర్లపల్లె గ్రామంలో ఉపాధి పనులు జరుగుతున్న ప్రదేశానికి వెళ్లి పని గురించి అవగాహన కల్పించారు,కూలీలతో మాట్లాడుతున్న సిపిఎం మండల కార్యదర్శి జి, శ్రీరాములు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం పేదలకు సంబంధించిన ఉపాధి హామీ చట్టాన్ని తొలగించి దాని స్థానంలో జి రాంజీ పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు, జి రాంజీ పథకానికి-చట్టానికి గల తేడాని కూలీలకు వివరించారు.వి బి జి రాంజీ ఉపాధి హామీ పథకం వద్దు 2025లో వచ్చిన మహాత్మా జాతీయ ఉపాధి హామీ చట్టం కావాలి అని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి జి,శ్రీరాములు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విబి జి రాంజీ పథకాన్ని ఎన్ డి ఏ ప్రభుత్వం తీసుకురావడం వెనుక 2005లో వాము పక్షాల ఆధ్వర్యంలో ఎన్నో పోరాటాల ఫలితంగా వచ్చిన మహాత్మా జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని పూర్తిగా రూపుమాపి కొన్ని రోజుల తర్వాత వీబి జి రాంజీ పథకాన్ని కూడా పూర్తిగా ఎత్తివేసే కుట్ర పన్నుతున్నారని దీన్ని గ్రామీణ ప్రాంతంలో ఉపాధి పని చేసే ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల అధ్యక్షులు శ్రీరాములు ఉపాధి పని కార్మికులు, తదితరులు పాల్గొని

## మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిని కలిసిన మాజీ ఎమ్మెల్యే వై. వెంకటరామి రెడ్డి



**గుంతకల్లు జనవరి 22 (ప్రజా జ్యోతి):** గురువారం విజయవాడ తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో వైస్సార్సీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైస్.జగన్మోహన్ రెడ్డి ని కలిసిన వైస్సార్సీపీ గుంతకల్లు నియోజకవర్గం సమన్వయకర్త, మాజీ శాసన సభ్యులు వై. వెంకటరామి రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు.

## రజస్వల కార్యక్రమానికి హాజరై చిరంజీవిని ఆశీర్వదించినమాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి

**చింతూరు జనవరి 22 :ప్రజాజ్యోతి :** ఈరోజు పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం చింతూరు మండల ఎంపీపీ సవలం అమల కు మార్తె రజస్వల కార్యక్రమానికి హాజరై చిరం జీవిని ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే మరియు రంపచోడవరం నియోజవర్గ వైయస్సార్ కాంగ్రె స్ పార్టీ ఇంచార్జ్ నాగులపల్లి ధనలక్ష్మి.ఈ కార్య క్రమంలో జడ్పిటిసి చిచ్చడి మురళి.మండల పార్టీ అధ్యక్షులు వై.రామలింగారెడ్డి జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షులు కోట్ల కృష్ణ ఎం పీటీ సీ చిన్ని , రెడ్డి రాంప్రసాద్ కురుసం నాగే శ్వ రావు. జట్పుట్ మోహన్, బాబురావు , పంచా యతీ సర్పంచ్ లు.కారం కన్నారావు, చంద్ర య్య,సవలం సత్తిబాబు, ఆకేటి సీత, అరుణ కు మారి, భద్రమ్మగారు, వై.శ్రీలత, బీరబోయిన కృ ష్ణకుమారి, ఎంపీటీసీలు సున్నం గౌరమ్మ, సు న్నం నాగరాజు , పీసం పొ ద్దయ్య , మడివి జోగారావు, చోడి సీతయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి ఉపాధి పోస్టర్ విడుదల

**ఉపాధి పని ప్రతి ఒక్కరి హక్కు దాన్ని కాపాడుకుందాం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చక్రాల వెంకటేశ్వర్ రెడ్డి,**

**కొత్త చట్టం రాష్ట్ర ప్రభుత్వానికి భారం కార్పొరేట్ శక్తులకు లాభం. సిఐటియు మండల కార్యదర్శి ఎం రవిచంద్ర,**

**ఇంటింటికి ఉపాధి సిపిఎం పార్టీ సంకల్పం. కార్మిక సంఘం మండల కార్యదర్శి నరసన్న,**

**పత్తికొండ జనవరి 22 ( ప్రజా జ్యోతి) :** ఇంటింటికి ఉపాధి పోస్టర్ను పత్తికొండ పట్టణంలోని స్థానిక కుమ్మరి వీధిలో ఉన్న ఈశ్వర్ రెడ్డి భవనం నందు వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి నరసన్న, అధ్యక్షతన విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చక్రాల వెంకటేశ్వర్ రెడ్డి, సిఐటియు మండల కార్యదర్శి ఎం రవిచంద్ర, సీనియర్ నాయకులు రంగారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి పని ప్రతి ఒక్కరి హక్కు దాన్ని కాపాడుకుందామని కొత్త చట్టం రాష్ట్ర ప్రభుత్వానికి భారం కార్పొరేట్ శక్తులకు లాభం అని ఇంటింటికి ఉపాధి సిపిఎం పార్టీ సంకల్పం అని వారన్నారు. 2005 కంటే ముందు గ్రామీణ ప్రాంతాల్లో లక్షలాదిమంది వలసలు వెళ్తూ ఉన్న సందర్భంగా అనేక ఉద్యమాల కారణంగా వచ్చిన మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి చట్టాన్ని జి.రాంజీ పేరును మార్చి పథకంగా మార్చి పూర్తిగా ఉపాధి పనిని తీసివేసే దుర్మార్గమైన ఆలోచన విధానం కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తుంటే



పక్కనే ఉన్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా పూర్తిస్థాయిలో ఈ పథకంపై ఖండిస్తూ రాష్ట్ర ప్రభుత్వంపై భారం పడుతుందని గగ్గోలు పెడుతున్న మన కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి మాత్రం ఎలాంటి స్పందన లేకుండా కేంద్ర ప్రభుత్వాన్ని ఎదిరించలేని స్థితిలో ఉన్నారని అందుకే గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రతి ఒక్క ఉపాధి హామీ కూలీలు మేటీలు తప్పనిసరిగా ఉద్యమ కార్యచరణలో భాగస్తులు కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి సిద్దయ్య గౌడ్, అధ్యక్షులు రాజుల కారన్న, పి మాడ రాముడు,వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు బుజ్జులు, శికామణి, రషీద్, లక్ష్మన్న, తిరుపాల్, చిగిలి ఈరన్న, కృష్ణ తదితరులు పాల్గొన్నారు,

# ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నిరంకుశ వైఖరి వీడాలి.

**జమ్మలమడుగు టౌన్ (ప్రజా జ్యోతి న్యూస్) :** ఎనంయుఏ కడప జోనల్ కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు జమ్మలమడుగు డిపో కార్యదర్శి యం జి సి ఓ రెడ్డి ఆధ్వర్యంలో ఒక రోజు నిరాహార దీక్షా శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ 1/2019 సర్క్యులర్లు వెంటనే అమలు చేయాలని, డ్రైవర్లు కండక్టర్లు మరియు మెకానిక్స్ కు సంబంధించి న్యాయప్రక్రియ ద్వారా ఉన్న అడ్డంకులను తొలగించి వెంటనే ప్రమోషన్స్ ఇవ్వాలని, తిరుపతి మరియు కడప జిల్లాల నందు సిబ్బంది సమస్యలను వెంటనే పరిష్క రించాలని, కడప జోన్ నందు అన్ని గ్యారేజీలలో అసిస్టెంట్ మెకానిక్ డిప్యూటీ మెకానిక్, మెకానిక్ ,ఆర్టిజన్స్, లీడింగ్ హ్యాండ్ పదోన్నతులను తక్షణమే చేపట్టాలని, కడప జోన్ నందు ఉన్న అన్ని కేటగిరిలో ఖాళీలను ప్రమోషన్స్ ద్వారా భర్తీ చేయాలని, కడప జోనువ్యాప్తంగా ఆర్టీసీ సిబ్బందిపై జరుగుతున్న దాడులు అరిక ట్టాలని, జోన్ నందు ఉన్న అన్ని కేటగిరీలకు సంబంధించి గ్రేడ్ వన్ ప్రమోషన్స్ వెంటనే మంజూరు చేయాలని, కడప జోన్ నందు ఉన్న అన్ని కేటగిరి లకు ఏఏఎస్ స్పెషల్ గ్రేడ్లు మంజూరు చేయాలి, మరియు ఇప్పటికే మంజూరు చేసిన 6 ఇయర్స్ 12 ఇయర్స్ స్పెషల్ గ్రేడ్స్ లను కొందరికి అసంబద్ధమైన కారణాలతో ని లుపుదల చేయాలన్న నిర్ణ యాన్ని ఉపసంహరించు కోవాలని, టెక్నాలజీకి అనుగుణంగా మె యింటెన్స్ విభాగం నందు టూల్స్ మరియు మెటీరియల్స్ తెప్పించాలని, జోన్ నందు మహిళా సిబ్బందికి ఉన్న రెస్టు రూమ్స్ నందు సరైన వసతులు కల్పించాలని, జోన్ నందు ఉన్న మహిళా సిబ్బందికి జీవో ఎంఎస్ నెంబర్ 70 ప్రకారం




చైల్డ్ కేర్ లీవులను మంజూరు చేయాలని, జోన్ వ్యాప్తంగా సిబ్బందికి చెల్లించవలసిన మంత్లీ ఇన్సెంటివ్ సకాలంలోచెల్లించాలని, కేంద్ర కార్యాలయం ఇచ్చిన నోటిఫికేషన్ నెంబర్ 16/2023 ప్రకారం జోన్ నందు అన్ని డిపోలో ప్రతినెలా గ్రీవెన్స్ డే నిర్వహించాలని, కడప రీజన్లో ఎక్కడా లేని విధంగా ఏర్పాట్లు చేసిన లీవ్ డబ్బాలు తొలగించాలని కోరారు. ఇప్పటికైనా మా న్యాయమైన సమస్యలను పరిష్కరించకపోతే జోనల్ కమిటీ ఏపీ ఇచ్చిన కట్టుబడి ఉంటామని తెలియ జేశారు. దీక్షా శిబిరం వద్దకు జోనల్ కమిటీ మెంబర్ ఎస?ం వలి, ఒరిజినల్ కమిటీ మెంబర్లు పీఎస్ వాసులు, మోహన్ రెడ్డి, డిపో ఉపాధ్యక్షులు కాంతయ్య, గ్యారేజీ అధ్యక్ష కార్యదర్శులు రామచంద్రుడు, బ్రహ్మం మహిళా సోదరీమణి లుదియా మరియు అధిక సంఖ్యలో ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై ఎమ్మెల్యేను నిలదీస్తాం!..

**వరద డబ్బుల మర్చిపోయారా?..**

**సి.పి.ఎం,పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సోయం చిన్నబాబు..**

**సూటి ప్రశ్న..**

**వి.ఆర్.పురం,జనవరి22(ప్రజాజ్యోతి) :** కూటమి ప్రభుత్వ వైఖరిపై, స్థానిక సమస్యల పరిష్కారంలో జరుగుతున్న జాప్యంపై సి.పి.ఎం,పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సోయం చిన్నబాబు నిప్పులు చెరిగారు.గురువారం ఆయన ప్రెస్ నోట్ విడుదల చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ శుక్రవారం, వరరామచంద్రాపురం మండలానికి వస్తున్న ఎమ్మెల్యే శిరీషా దేవి,ఈక్రింది ప్రశ్నలకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.?(1:-వరద సాయం ఏది? 2025 వరదలసమయంలో ప్రభుత్వం ప్రకటించిన 3,000/-రూపాయల ఆర్థిక సహాయం ప్రతి కుటుంబానికి అందాల్సి ఉండగా, నేటికీ అందని పరిస్థితి.అదిఎక్కడఆగిపోయింది? లబ్ధిదారుల ఖాతాల్లోకి ఆసొమ్ము ఎందుకు చేరలేదు.(2:-అన్నవరం బ్రిడ్జిపైఅంతులేనినిర్లక్ష్యం ఎందుకు, ఏజెన్సీ ప్రజలంటే అంత సులకన భావం తగునా అన్నవరం బ్రిడ్జిని ర్మాణానికి రెండు దఫాలుగా కొబ్బరికాయలు కొట్టారుతప్ప,అడుగు ముందుకు పడలేదు.సమాధానం చెప్పాలి. జీ.వో విడుదలైనట్లు చెప్తున్నా, పనులు ప్రారంభించకపోవడంలో ఆంతర్యం ఏమిటి గిరిజనుల కష్టాలను ఎగతాళి చేస్తున్నారా రైతులకు మొండిచేయి,2025 తుపాను ధాటికి తీవ్రంగా నష్ట పోయిన రైతులకు నేటికీ పరిహారం అందలేదు. అన్నదాతలను ఆదుకోవడంలో ప్రభుత్వం ఎందుకు మీనమేషాలు లెక్క పెడుతోంది కారణం ఏంటి? బియ్యం పంపిణీలో మోసం, వరద బాధితులకు బియ్యం ఇస్తామని ప్రకటించి చేతులు దులు పుకున్నారు.ఇప్పటివరకు



ఆబియ్యం గిరిజన పల్లెలకుఎందుకు చేరలేదు (3:-రోడ్ల పరిస్థితిపై ఆగ్రహం?పెద్దమటపల్లి “నుండి” కుందులూరు, వరకు ఉన్న రహదారి పరిస్థితి దారుణంగా మారింది.గత వైఎస్సార్సీపీ హయాంలో మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ,లు శంకుస్థాపనచేసి, రోడ్డు తవ్వి వదిలేశారు.కొత్త ప్రభుత్వం వచ్చాక పరిస్థితి మారుతుందని గిరిజనులు ఆశపడ్డారు.ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్,కేవలం సిటీరోడ్లపైనే దృష్టి పెడుతున్నారు తప్ప,గిరిజన గ్రామాల రహదారులపై జాలి చూపడం లేదని విమర్శించారు. (4:-పోలవరం సర్వేల్లోగిరిజనులకు అన్యాయంరామవరం పంచాయతీ, రామవరంపాడులోని 104 కుటుంబాలు సర్వే జాబితాలో లేకపోవడానికి కారణం ఏమిటి?ఇది అధికారుల నిర్లక్ష్యమా లేక కావాలని చేస్తున్న కుట్రనా (5:-?బీసీ కాలనీ, వి.ఆర్.పురం బీసీ కాలనీలోని 111 కుటుంబాల పోలవరం సర్వేపరిస్థితి ఏంటి? వారి భవిష్యత్తుపై ప్రభుత్వం ఎందుకు స్పష్టత ఇవ్వడంలేదు”గిరిజన ప్రాంత సమస్యలను గాలి కొదిలేస్తే సహించేది లేదని, శుక్రవారం మండలానికి వస్తున్న శాసన సభ్యురాలు,మిరియాల శిరీషా దేవి,ఈసమస్యలపై స్పష్టమైన హామీ ఇవ్వాలని, లేనిపక్షంలో సి.పి.ఎం,పార్టీ ఆధ్వర్యంలో పోరాటాన్ని ఉధృతం చేస్తాంమని,సి.పి.ఎం,పార్టీ జిల్లా కమీటీ సబ్యులు సోయం చిన్నబాబు,రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రెస్ నోట్ విడుదల చేసిన వారిలో కుంజా నాగిరెడ్డి,వడ్లది రమేష్,పంకు సత్తిబాబు,తదితరులు ఉన్నారు.

# గ్రామాల అభివృద్దే రాష్ట్ర అభివృద్ధి

**- రాపాక గ్రామంలో ముమ్మరంగా సీసీ రోడ్డు ,కాలువ నిర్మాణ పనులకు శంకుస్థాపన**




**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్, ఆమదాల వలస నియోజకవర్గం ఎమ్మెల్యే కూన రవి కుమార్ ఆదేశాల మేరకు పొందూరు మండలం రాపాక గ్రామంలో అభివృద్ధి చర్యలు ముమ్మరంగా కొనసాగు తున్నాయి. అందులో భాగంగా గురువారం నాడు శ్రీ అభయాంజనేయ స్వామి గుడి నుండి వెంకటేశ్వర స్వామి గుడి వరకు రూ. 10 లక్షల అంచనా వ్యయంతో సీసీ రోడ్డు , కాలువ నిర్మాణ పనులను టిడిపి జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు, మండల తెలుగు యువత అధ్యక్షులు కండాపు శ్రీనివాసరావు ప్రారంభించారు. గ్రామాల అభివృద్దే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ఆ దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చర్యలు చేపడుతున్నారన్నారు. నియోజకవర్గంలో ప్రతీ గ్రామానికి సర్వాంగ సుందరంగా మార్చేందుకు స్థానిక ఎమ్మెల్యే కూన రవికుమార్ అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# బస్సు మరియు కంటైనర్ రోడ్డు ప్రమాద స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే అఖిలప్రియ



**శిరివెళ్ళ జనవరి 22 ప్రజా జ్యోతి న్యూస్ :** సిరివెళ్ల మెట్ట వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో కాళీ పోయిన బస్ మరియు కంటైనర్ ను ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పరిశీలించడం జరిగింది.అనంతరం చనిపోయిన ముగ్గురి మృతదేహాలను చూసి అనంతరం వారి కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ చనిపోయిన వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందేలాగా చూసుకుంటానని, అలాగే క్షతగాత్రులకు మంచి వైద్యం అందించాలని డాక్టర్స్ కు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సూచించారు.గత కొద్దికాలం నుండి ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు ఎక్కువగా యాక్సిడెంట్లకు గురవుతున్నాయని ప్రైవేట్ బస్సుల యాజమాన్యం వారు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, డ్రైవర్లకు విశ్రాంతి లేకుండా వెంట వెంటనే డ్యూటీలకు పంపించడం వలన యాక్సిడెంట్లు జరుగుతున్నాయని, ప్రైవేట్ బస్సుల యాజమాన్యానికి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలియజేసారు.ఎన్ హెచ్ హైవేలో జరుగుతున్న యాక్సిడెంట్ లను నిర్మూలించడానికి ఆళ్లగడ్డ ఏరియాలో ఎన్ హెచ్ హైవే మరియు ఆర్ టి సి సంబంధిత అధికారులతో చర్యలు తీసుకోవడం జరిగిందని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు.

# సుడా చైర్మెన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన నాయకులు



**శ్రీకాకుళం , ప్రజాజ్యోతి న్యూస్:** శ్రీకాకుళం జిల్లా సుడా చైర్మెన్ కోరికాన రవికుమార్ ను తన స్వగృహం లో ఆమదాలవలస నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో శ్రీకాకుళం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి కోరుకొండ మల్లేశ్వర రావు ,జిల్లా సంయుక్త కార్యదర్శు కొంచాడ చిన్నం నాయుడు , జిల్లా జనసేన పార్టీ కార్యనిర్వాహణ నాయకులు గార బాబూరావు ,దాళేశ్వర రావు ,దాసరి సురేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమదాలవలస నియోజకవర్గ ప్రతిష్ట రాజకీయ పరిస్థితులపై చర్చించారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను , సంక్షేమ ఫలాలను ప్రతీ ఇంటికి చేరవేయాల్సిన భాధ్యత అందరిపైన ఉందని రవికుమార్ స్పష్టం చేశారు.

# ఆళ్లగడ్డ ఆర్టీసీ డిపోలో మజ్దూర్ యూనియన్ కార్మికుల రిలే దీక్షలు




**ఆళ్లగడ్డ ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 22 :** ఆళ్లగడ్డ ఆర్టీసీ డిపో ఆవరణలో గురువారం నేషనల్ మజ్దూర్ యూనియన్ కార్మికులు ఒక రోజు రిలే నిరాహార దీక్షలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మజ్దూర్ యూనియన్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రాజశేఖర్ మీడియాతో మాట్లాడుతూ..1/19 సర్క్యులర్ ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. జోన్ పరిధిలోని మొత్తం 54 డిపోలలో నేడు ఇలాగే నిరసన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్మికుల ప్రయోజనాలను కాపాడాలని సూచించారు.ఈ రిలే దీక్షలలో డిపో డ్రైవర్లు, కండక్టర్లు రమేష్, ఏం. రోశయ్య, ఎంవి రాజా,కార్తీక్ ,నరసింహుడు, వై. మాధవుడు,వై.డి. సాయికుమార్ ఎం.ఎం. బాషా, సుబ్బన్న మద్దిలేటి, మణి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి నాయకులు జక్కంపూడి కుమార్ కు మంత్రి నిమ్మల రామానాయుడు పరామర్శ.



**పాలకొల్లు. ప్రజా జ్యోతి రిపోర్టర్. కొట్టి రామం జనవరి 22. :** భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, పోడూరు మండలం బిజెపి ఇన్ చార్జి, సెంట్రల్ రైల్వే డి ఆర్ యు సి సి మెంబర్ జక్కంపూడి కుమార్ గారి తండ్రి జక్కంపూడి నరసింహరావు ఇటీవల అకాల మృతి చెందారు. పాలకొల్లు శాసనసభ్యులు, రాష్ట్ర జల వనరుల శాఖామాత్యులు నిమ్మల రామానాయుడు గురువారం పాలకొల్లులోని జక్కంపూడి కుమార్ ఇంటికి వచ్చి కుమార్ ను వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ సానుభూతి తెలిపారు.. కుమార్ తండ్రి జక్కంపూడి నరసింహారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని నివాళులు అర్పించారు. మంత్రి నిమ్మల రామానాయుడు వెంట టీడీపీ నాయకులు జీవి, పెచ్చెట్టి బాబు, కడలి గోపాలరావు, గెద్దా వెంకట అప్పారావు, కొల్లి పవన్, గంధం సుబ్బారావు, వాకాడ గణేష్, సత్యనారాయణ, బేతిరెడ్డి మల్లికార్జున రెడ్డి తదితరులు ఉన్నారు.

# ఎన్ సి సి విద్యార్థుల ఆధ్వర్యంలో శ్రమదాన కార్యక్రమం





**ఆళ్లగడ్డ జనవరి 22 ప్రజా జ్యోతి న్యూస్ :** ప్రజ్ఞ డిగ్రీ కళాశాల శివరామి రెడ్డి ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో ఎన్ సి సి విద్యార్థులు చిన్న భారతీ పాఠశాల ఆవరణలో శ్రమదానం చేయడం జరిగింది. రేపు వసంత పంచమి వేడుకలు సందర్భంగా, హోమం నిర్వహించి, చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించడం జరుగుతుంది అని హెడ్మాస్టర్ నిర్మల, నిర్వాహకులు సత్య ప్రసాద్ తెలిపారు. సాయంత్రం 4.గంటల నుండి 6 గంటల వరకు శ్రమదానం చేశారు.ప్రిన్సిపాల్ శివరామిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు సేవా గుణం కలిగి వుండి, సమాజానికి సేవ చేసినప్పుడు మనకు మంచి గుర్తింపు వుంటుంది అని తెలిపారు. అధ్యాపకులు మరియు సమాజ సేవకులు డా.గంగన్న మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## లోకేష్ జన్మదిన వేడుకలకు తెలుగుదేశం పార్టీ నాయకులు.కార్యకర్తలు. అభిమానులు. తరలిరావాలి.



**అనంతగిరి మండలం. జనవరి 22.:** ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్. అల్లూరి సీతారామరాజు జిల్లా. అరకునియోజకవర్గం. అరకువేలి మండల కేంద్ర తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 23.వ తేదీ శుక్రవారం నాడు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఐటీ శాఖ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు జరుగుతున్న నేపథ్యంలో అరకు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ శ్రేయోభిలాషులు. పార్టీ నాయకులు. కార్యకర్తలు.నియోజకవర్గస్థాయి. మండల స్థాయి వివిధహోదలో ఉన్న నాయకులు వేడుక కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని అనంతగిరి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సోవేరిసుబ్బారావు కోరారు

## గాంధీ వర్ధంతి సందర్భంగా మూడు రోజుల సందేశ యాత్ర



**మడకశిర , (ప్రజా జ్యోతి) జనవరి 22: మడకశిర ఇన్చార్జ్ :** మహాత్మా గాంధీ 78వ వర్ధంతిని పురస్కరించుకొని, జనవరి 28 నుండి 30వ తేదీ వరకు మూడు రోజుల పాటు నీలకంఠాపురం గ్రామం నుండి హిందూపురం గాంధీ చౌక్ వరకు "మహాత్మా గాంధీ సందేశ యాత్ర" పేరుతో పాదయాత్ర నిర్వహించనున్నట్లు ఈ యాత్రను రాజకీయాలకు అతీతంగా నిర్వహించాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. గాంధీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లే ఉద్దేశంతో చేపట్టిన ఈ యాత్రలో గాంధీ అభిమానులు, మిత్రులు, సహచరులు పాల్గొంటున్నారని తెలిపారు. శాంతి, సామరస్యము, మానవతా సమత వంటి విలువలను సమాజంలో బలపరిచే లక్ష్యంతో ఈ యాత్రను నిర్వహిస్తున్నట్లు వివరించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రముఖులు సి.డబ్ల్యూ.ఎస్.ఎన్. రఘువీరారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు సుధాకర్, ప్రభాకర్ రెడ్డి, మంజునాథ్, డాక్టర్ రవిశంకర్ తదితరులు పాల్గొనడం గమనార్హం.యాత్ర విజయవంతం కావాలన్న ఆకాంక్షను వ్యక్తం చేసిన జనసేన ప్రతినిధి, గాంధీజీ ఆశయాలను నేటి సమాజానికి చేరవేసే ప్రయత్నంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు.

## మాజీ సైనికుల ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**జనవరి 22 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** డిఫెన్స్ ఎక్స్ సర్వీస్ మెన్ అసోసియేషన్ ప్రొద్దుటూరు డివిజన్ ఆధ్వర్యంలో సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నామని డివిజన్ ప్రెసిడెంట్ నెట్ల బాల వీరారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్థానిక మున్సిపల్ హైస్కూలు గ్రౌండ్ కు చేరుకోవాలని ప్రార్థిస్తున్నాను. కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ హైస్కూలు గ్రౌండ్ లో జాతీయ జండా వందనం, గాంధీ రోడ్ లో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం, టీ బీ రోడ్ లో సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం జనరల్ బాడీ సమావేశం నిర్వహించడం జరుగుతుందనీ వివరించారు. కావున ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, యర్రగుంట్ల, పరిసర ప్రాంత సైనికుల, మాజీ సైనికులకు, వీరనారీ మనులు పాల్గొనాలని కోరారు.

## ఆలమూరు గ్రామంలో పూజలందుకున్న ఉత్సవ మూర్తులు.



**రుద్రవరం జనవరి 22 ప్రజా జ్యోతి న్యూస్ :** రుద్రవరం మండలంలోని ఆలమూరు గ్రామంలో ఉత్సవ మూర్తులకు ఘనంగా పూజలు నిర్వహించారు. అహోబిలం జ్వాలా వరద లక్ష్మీనరసింహస్వామి పార్వేట ఉత్సవాల భాగంగా ఆళ్లగడ్డ మండలం యాదవాడ గ్రామం నుంచి ఉత్సవ పల్లకి గ్రామ సమీపంలోకి రాగానే గ్రామస్తులు సాంప్రదాయ ప్రకారము మంగళ వాయిద్యాలతో గ్రామంలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపిక చేయబడిన తెలుపులపై కొలువైన లక్ష్మీ నరసింహ స్వామికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఫార్వేట ఉత్సవాల్లో భాగంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. పూజా కార్యక్రమాలు వైసిపి నాయకులు పాణ్యం చంద్ర, పాణ్యం నాగేష్, మాజీ సర్పంచ్ జయరాముడు, పలువురు వైసిపి నాయకులు కార్యకర్తలు పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## రామనపల్లి విఆర్ఓ సస్పెన్షన్

జనవరి 22 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ : చెన్నూరు మండలం రామనపల్లి విఆర? వేణుగోపాల్ ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి. వివరాల్లోకి వెళితే చెన్నూరు మండలం రామన పల్లి గ్రామ రెవెన్యూ అధికారిగా విధులు నిర్వర్తిస్తున్న వేణు గోపాల్ పై అందిన లైంగిక వేధింపుల ఫిర్యాదు మేరకు క్రమశిక్షణ చర్యలలో భాగంగా రామనపల్లి విఆర్వో ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి గురువారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు.

# రొయ్యల సాగులో స్థిరత్వం దిశగా!.

మన రొయ్య..మన భూమి..మన నీరు..వర్కుషాఫ్ లో..

ఏ.ఎస్.డి.ఎస్,సంస్థ చైర్మన్ ఉండవల్లి గాంధీబాబు..

**వి.ఆర్.పురం.జనవరి22(ప్రజాజ్యోతి) :** రొయ్య సాగులో స్థిరత్వం దిశగా 'పరిష్కారం -- మన రొయ్య, మనభూమి,మన నీరు'వర్క్‌షాప్ మలికిపురంలోని క్లబ్ మహీంద్ర దిండీ రిసార్ట్?లో ఫిష్?వైజ్ సహకారంతో 'పరిష్కారం -- మన రొయ్య,మన భూమి,మన నీరు' అనే అంశంపై మూడు రోజుల పాటు అవగాహన వర్క్?షాప్ జనవరి 21 నుంచి 23 వరకు నిర్వహించనున్నారు.ఈవర్క్ షాప్ రొయ్య సాగులో ఎదురవుతున్న సవాళ్లకు స్థిరమైన,సమిష్టి పరిష్కారాలను కనుగొనే లక్ష్యంతో ఏర్పాటు చేయబడింది.వర్క్?షాప్ రెండోరోజు నిర్వహించిన సమావేశంలో,ఏ.ఎస్.డి.ఎస్,సంస్థ చైర్మన్ ఉండవల్లి గాంధీ బాబు,ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రొయ్య సాగురంగంలో ప్రస్తుతం చేపడుతున్న చర్యలు,వ్యాధుల నివారణకు తీసుకుంటున్న చర్యలు,అలాగే సస్యసంరక్షణ పద్ధతులు,నీటి నిర్వహణ విధానాలు గురించి విస్తృతంగా వివరించారు.రైతులు నాణ్యమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని అవలంబిస్తూ సాగుచేయాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ష్రిమ్ప్ చిన్న రైతులు,గ్రామ నాయకులు,సముదాయ సంఘాలు,ఫీడ్ సప్లయర్లు, టెక్నాలజీ ప్రొవైడర్లు,ప్రాసెసర్లు, ఎక్స్‌పోర్టర్లు, స్థానిక ప్రభుత్వ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





వర్క్‌షాపులో భాగంగా నిర్వహించిన ఫోరమ్?లలో పాల్గొన్న ప్రతినిధులు ష్రిమ్ప్ ఉత్పత్తికి సంబంధించిన మూడు ప్రధాన ప్రయారిటీ సమస్యలను గుర్తించారు.(1:-నాణ్యమైన సీడ్ మరియు ఫీడ్?కు సరైన ప్రాప్తి లేకపోవడం,నీటి నాణ్యత లోపం మరియు మౌలిక సదుపాయాల కొరత కారణంగా పదేపదే వచ్చే వ్యాధులు,రైతులమధ్య బలమైన ఐక్యత,సమిష్టి నిర్ణయాల అవసరం.ఈవర్క్‌షాప్‌కు ముందు ఏర్పాట్లలో భాగంగా అగ్రికల్చరల్ అండ్ సోషియల్ డెవలఎమెంట్ సొసైటీలు, ఫిష్‌వైజ్, ఎం.బి.ఏ, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం -- సోషియాలజీ ఌ సోషియల్ వర్క్ డిపార్ట్‌మెంట్, అలాగే స్థానిక భాగస్వాములు ఎస్‌స్మార్ట్,మేరిటెక్ కలిసి తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాల్లోని ఆరుమండలాల్లో కమ్యూనిటీ పబ్లి క్ ఫోరమ్‌లను నిర్వహించారు.ఈ వర్క్ షాప్ ప్రత్యేకత ఏమిటంటే,పూర్తి ష్రిమ్ప్ ఫార్మింగ్ వ్యవస్థను -- రైతుల నుంచి ఎగుమతిదారుల వరకు -- ఒకే వేదికపైకి తీసుకువచ్చి, సమస్యలనుసమిష్టిగా చర్చించి, షేర్డ్ సొల్యూషన్లను గుర్తించి అమలు చేయడం.పాల్గొన్నవారిని గతం,వర్తమానం ష్రిమ్ప్ ఫార్మింగ్ పరిస్థితులపై ఆలోచింపజేస్తూ, ఉద్భవిస్తున్న కొత్త ట్రెండ్‌లను విశ్లేషించడం,భవిష్యత్?లో బలమైన,స్థిరమైన రొయ్య సాగు వ్యవస్థను ఊహించడం,అలాగే సముదాయ నేతృత్వంలో,అమలు చేయగల ప్రాయోగిక పరిష్కారాలను సహ-సృష్టించడం ఈ వర్క్‌షాప్ ముఖ్య లక్ష్యంగా ఉంది. ఈతరహా కార్యక్రమాలు రైతులకు అవగాహన పెంపొం దించడమే కాకుండా, రొయ్య సాగును పర్యావరణానికి హానికలగకుండా, దీర్ఘకాలికంగా కొనసాగించడానికి దోహ దపడతాయని పాల్గొన్న రైతులు అభిప్రాయపడ్డారు.

## మత్స్యకారులకు అవగాహన.



**ముత్తుకూరు, జనవరి 22( ప్రజా జ్యోతి) :** ఇండియన్ కోస్ట్ గార్డ్ కృష్ణపట్నం ఆధ్వర్యంలో గురువారం కృష్ణపట్నం మత్స్యకారులకు సముద్ర తీర ప్రాంత భద్రత చర్యలు పట్ల అవగాహన కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. ఈ నేపథ్యంలో దుగరాజుపట్నం మెరైన్ సీఐ వెంకటేశ్వర్లు రెడ్డి మాట్లాడారు. సముద్ర తీర ప్రాంత భద్రతలో మత్స్యకారులు సహకారం అందించాలని తెలియజేశారు. విశాఖపట్నం కేంద్రంగా బయలుదేరిన ఇండియన్ కోస్ట్ గార్డ్ బైక్ ర్యాలీ కృష్ణపట్నం చేరుకుని చెన్నైకి బయలుదేరింది. కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలి

\- ప్రొద్దుటూరు ఎమ్మెల్యే



**జనవరి 22 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని కామనూరు గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నూతన భవనాన్ని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి, మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి, గ్రామ సర్పంచ్ షేక్ షమీం ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉన్నారని వారు విద్యార్థుల కు నాణ్యమైన విద్యను అందించి, వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా సమగ్ర శిక్ష ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి.గురువి రెడ్డి, కడప జిల్లా ఏపీసి సమగ్ర శిక్ష యస్.ప్రేమంత్ కుమార్, ఎంఈఓ లు సావిత్రమ్మ, శోభారాణి, తాసిల్దార్ గంగయ్య, నాయకులు నంద్యాల ఆనంద్ భార్గవ్ రెడ్డి, నంద్యాల హరినాథ్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లక్ష్మణ్, ఎంపిటీసీలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## నేడు సాంఘిక శాస్త్ర ప్రతిభా పరీక్ష

**జనవరి 22 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** నేతాజీ సోషల్ క్లబ్ కడప జిల్లా వారు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129వ జన్మదినాన్ని పురస్కరించుకుని నేడు కడప జిల్లాస్థాయిలో పదో తరగతి విద్యార్థిని విద్యార్థులకు సాంఘిక శాస్త్ర ప్రతిభా పరీక్ష కార్యక్రమాన్ని స్థానిక కృష్ణ దేవాలయం ఫంక్షన్ హాల్ నందు నిర్వహిస్తున్నట్లు నేతాజీ సోషల్ క్లబ్ జిల్లా కన్వీనర్ భాస్కరరావు తెలియచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రతిభా పరీక్షలో ప్రథమ బహుమతిగా 5వేల రూపాయలు, రెండవ బహుమతిగా 4వేల రూపాయలు, మూడో బహుమతిగా 3వేల రూపాయలు, 15 కన్సోలేషన్ బహుమతులు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేతాజీ సోషల్ క్లబ్ అధ్యక్షులు గురుకుమార్ మాట్లాడుతూ ఈ ప్రతిభా పరీక్ష లో జిల్లావ్యాప్తంగా ఇప్పటికే దాదాపు 150 మంది పాఠశాలల విద్యార్థులు తమ పేర్లను నమోదు చేసుకున్నట్లు తెలియజేశారు. సోషల్ క్లబ్ వ్యవస్థాపకులలో ఒకరైన మైలవరం ఎంఈఓ చిట్టిబాబు మాట్లాడుతూ పరీక్ష నిర్వహణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని పాల్గొన్న ప్రతి విద్యార్థికి ప్రోత్సాహకంగా ఒక రైటింగ్ ప్యాడ్ మరియు పెన్ అందిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి షాబుద్దీన్, జింకా సుబ్రహ్మణ్యం, నాగరాజు, కృష్ణ మోహన్ రావు, ఫయాజుద్దీన్, వన్నప్ప, సుబ్బయ్య, జమాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల ప్రజా దర్బార్

\-ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి



**జనవరి 22 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** ప్రజల సమస్యల పరిష్కారం కోసమే ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి తెలిపారు. గురువారం స్థానిక నెహ్రూ రోడ్డులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొద్దుటూరు నియోజకవర్గ ప్రజల నుంచి నేరుగా అర్జీలు స్వీకరిస్తూ సమస్యలను తెలుసుకుంటూ త్వరితగతిన సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## కుటుంబానికి ఆర్థిక భరోసా,చిన్నారుల చదువుకు అండగా ఉంటా...

ఎమ్మెల్యే అమిలినేని.

ఎన్నికల ముందు గ్రామంలోకి రాకుండా ట్రాక్టర్ అడ్డుపెట్టి అడ్డుకున్న వైసీపీ కుటుంబం.

నేడు ఆ కుటుంబాన్ని ఆదుకున్న ఎమ్మెల్యే అమిలినేని.





**కళ్యాణదుర్గం : జనవరి 22,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్.:** కంబదూరు మండలం గుద్దిళ్ల గ్రామంలోకి ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలుగుదేశం పార్టీ అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు, టీడీపీ నాయకులు వెళ్లగా గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు వడ్డే రాము కుటుంబ సభ్యులు ఏకంగా గ్రామంలోకి రాకుండా ట్రాక్టర్ అడ్డుపెట్టి అడ్డుకున్నారు.కానీ నేడు వడ్డే రాము భార్య అనారోగ్యంతో మృతి చెందింది విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు టీడీపీ సీనియర్ నాయకులతో కలసి వారి కుటుంబాన్ని పరమార్శించారు.గతంలో చేసినవి పట్టించుకోకుండా ఏకంగా ఎమ్మెల్యే గారు వడ్డే రాము కుటుంబాన్ని పరమార్శించి 50 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేయడమే కాకుండా కుమారుడు,కుమార్తె చదువు బాధ్యత తాము తీసుకుని ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా చదివిస్తామని భరోసా ఇచ్చారు దీంతో గ్రామస్థులతో పాటు స్థానిక నాయకులు సైతం ఎమ్మెల్యే గారు చేస్తున్న సాయానికి కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు మోరేపల్లి చౌలం మల్లికార్జున,డాక్టర్ లింగారెడ్డి,టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం రామ్మోహన్ చౌదరి,జ్ఞానభారతి విద్యా సంస్థల అధినేత రమేష్ బాబు,మాజీ కన్వీనర్ దండా వెంకటేశులు,ఆవుల తిప్పేస్వామి,మాజీ సర్పంచులు గాజుల శ్రీరాములు,ములకనూరు వెంకటేష్,క్లస్టర్ తిమ్మరాయుడు,చందు,నాగభూషణ,తదితరులు పాల్గొన్నారు.

# ఆమదాలవలస నియోజకవర్గంలో వైసీపీకి ఎదురవుతున్న అసమ్మతి

- వైసీపీకి గుడ్ బై పలికిన బూర్జ మండల ఉపాధ్యక్షుడు, వైస్ ఎంపీపీ
- పార్టీ సభ్యత్వానికి రాజీనామా ప్రకటించిన బుడుమూరు సూర్యారావు
- మొన్న పొందూరు మండల పార్టీ మాజీ అధ్యక్షులు రమేష్ కుమార్ ,నేడు సూర్యారావు రాజీనామాలు
- రమేష్ కుమార్ బాటలో కొనసాగుతున్న నాయకులు
- భవిష్యత్ లో నియోజకవర్గంలో వైసీపీకి తీవ్ర నష్టం వాటిల్లెలా నెలకొన్న పరిస్థితులు



**బూర్జ ,ప్రజాజ్యోతి న్యూస్ :**ఆమదాలవలస నియోజకవర్గంలో వైఎస్సార్సీపీ పార్టీకి వరుసగా ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. వైసీపీ పార్టీకి మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఇటీవల పొందూరు మండల పార్టీ మాజీ అద్యక్షులు పప్పల రమేష్ కుమార్ రాజీనామా ప్రకటించగా నేడు గురువారం నాడు బూర్జ మండల వైసీపీ ఉపాధ్యక్షులు ,వైఎస్ ఎంపీపీ బుడుమూరు సూర్యారావు తన పదవికి , వైఎస్సార్సీపీ పార్టీ సభ్యత్వానికి రాజీనామా ప్రకటించారు. రెండు రోజుల్లోనే ఇద్దరు కీలక నేతలు పార్టీ నుండి తప్పుకోవడం పార్టీ శ్రేణుల్లో ,ప్రతిపక్ష నేతల్లో చర్చనీయాంశంగా మారింది.నియోజకవర్గ ఇంచార్జి నియామకంలో పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఎవరికి ఎటువంటి సమాచారం అందించకుండా , ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడం ,పార్టీ నాయకుల మధ్య పూర్తిగా సమన్వయం దెబ్బతినడమే రాజీనామాకు ప్రధాన కారణాలను సూర్యారావు తెలిపారు. సమన్వయం లేకపోవడంతో నియోజకవర్గంలో పార్టీ పరిస్థితి అధ్వానంగా మారిందని దీనివల్ల ప్రతీ ఒక్కరూ పూర్తిగా నిరాశ చెందుతున్నారన్నారు. ఈ పరిణామాలు ఆమదాలవలస లో వైసీపీ భవిష్యత్ కు మరిన్ని సమస్యలకు దారితీయవచ్చునని ,అంతర్గత సమస్యలు ఇదేవిధంగా కొనసాగితే పార్టీ కొనసాగడం సాధ్యకాదమని , ఆమదాలవలస నియోజకవర్గం పై పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. ఇదే రీతిలో మరికొందరు నేతలు కూడా రాజీనామా బాట పట్టే అవకాశం ఉందని ,నియోజకవర్గంలో పార్టీ పరిస్థితి సంక్లిష్టంగా మారుతుందని తెలిపారు. తన రాజీనామా పూర్తిగా వ్యక్తిగత నిర్ణయమని , ప్రస్తుతం ఇతర ఏ పార్టీలో చేరే ఆలోచన లేదని ఆయన స్పష్టం చేశారు.

# అన్నా క్యాంటీన్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలి..!

## జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



**జనవరి 22 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** జిల్లాలోని అన్నా క్యాంటీన్ల నిర్వహణపై వినియోగదారుల నుండి సంతృప్తికరమైన స్పందనలు అందేలా ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం రాష్ట్ర సచివాలయం నుండి వివిధ అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తోపాటు జేసీ డా. నిధి మీనా, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పేదలకు తక్కువ ధరలో నాణ్యమైన ఆహారం అందించే అన్నా క్యాంటీన్ల నిర్వహణలో ఆహార నాణ్యత, శుభ్రత, పారిశుధ్య నిర్వహణపై ప్రజల నుండి అందుతున్న స్పందన ఈ స్థాయిలో ఉంది అనే అంశంపై రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్షించారు. అలాగే మహిళల భద్రత కోసం ప్రత్యేక చట్టాలు, హెల్ప్?లైన్?లు (1091, 181) అమలు, యువతను మాదకద్రవ్యాల నుండి కాపాడేందుకు అవగాహన కార్యక్రమాలు, పోలీసు చర్యలు అలాగే నగరాల్లో పారిశుద్ధ్యం మెరుగుపరచేందుకు స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న పురపాలక పారిశుధ్య సేవలు, సాంఘిక సంక్షేమ, బీసీ సంక్షేమ, గిరిజన సంక్షేమ, మైనారిటీ సంక్షేమ హాస్టళ్లలో సౌకర్యాలు, సదుపాయాలు తదితర అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి సమీక్షించారు.

సిఎస్ వీసీ ముగిసిన అనంతరం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య కార్యదర్శి సూచనల మేరకు జిల్లాలో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, ప్రత్యేక అమలు కార్యక్రమాలతో పాటు జిల్లాలోని అన్ని అన్నా క్యాంటీన్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించి ఆహార నాణ్యత, రుచి, పారిశుధ్యం తదితర అంశాలపై వినియోగదారులు 100శాతం సంతృప్తి వ్యక్తం చెందేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే జిల్లాలోని అన్ని సంక్షేమ హాస్టళ్లలో భోజన, వసతి సదుపాయాలను, పరిశుద్యంను విధిగా నిర్వహించేలా సంక్షేమ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మున్సిపాలిటీల్లో పరిశుద్యంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అలాగే ప్రజారోగ్యం, పారిశుద్ధ్యం, సీజనల్ వ్యాధులపై దృష్టి, మాధకద్రవ్యాల నిరోధం, గ్రామవార్డు సచివాలయాల్లో సేవల మెరుగు తదితర అంశాలపై క్షేత్రస్థాయిలో అధికారులు పర్యవేక్షించాలన్నారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై క్రమం తప్పకుండా మీటింగ్స్ నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో కేఎంసి కమిషనర్ మనోజ్ రెడ్డి, సీపీవో హజరతయ్య, జెడ్పి సీఈవో ఓబులమ్మ, డిఆర్డీఏ పీడి రాజ్యాలక్ష్మి, సోషల్ వెల్ఫేర్ డిడి సరస్వతి, శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 'రెడ్లకు పథకాలు కట్ చేస్తా ' అనే వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం

## రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ



**జనవరి 22 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** నెల్లూరు జిల్లా మలివపాడు మండలం పొంగారులో జరిగిన బహిరంగ సభలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి "రెడ్ల కు పథకాలు అందకుండా కట్ చేస్తా" అని చేసిన వ్యాఖ్యలు అత్యంత అనుచితమైనవి, ప్రజాస్వామ్యానికి విరుద్ధమైనవి మరియు ఒక సామాజిక వర్గాన్ని లక్ష్యంగా చేసుకుని బెదిరించే ధోరణిగా ఉన్నాయని రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ తీవ్రంగా ఖండిస్తోంది. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు యర్రపు సురేంద్ర రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఏ వ్యక్తి దయతో ఇచ్చేవి కావని, అవి ప్రజల హక్కులు అని స్పష్టం చేశారు. ఓటు ఎవరికీ వేయాలన్నది ప్రతి పౌరుడికి రాజ్యాంగం ఇచ్చిన హక్కు అని, ఓట్లు వేయలేదని "పథకాలు కట్ చేస్తా" అని బహిరంగంగా బెదిరించడం ప్రజలపై అధికార దుర్వినియోగం చేయడమే కాకుండా ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రత్యక్ష దాడి చేసినట్లని తీవ్రంగా మండిపడ్డారు.మంత్రి వ్యాఖ్యలు రాష్ట్రంలో వర్గాల మధ్య అనవసర ఉద్రిక్తతలు పెంచే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తోందని, సంక్షేమ పథకాలు ఏ వర్గానికైనా శిక్షలా నిలిపివేయడం అనేది రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని, ఇటువంటి వ్యాఖ్యలు వెంటనే వెనక్కి తీసుకుని మంత్రి గారు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని ఆర్ సి డి ఎస్ డిమాండ్ చేస్తోందని. ప్రజల మధ్య చిచ్చు పెట్టే ఈ తరహా వ్యాఖ్యలను ప్రభుత్వం కూడా ఖండించాలని, ఏ వర్గానికైనా పథకాలు నిలిపివేసే ప్రయత్నం జరిగితే రెడ్డి సంఘాలు అలాగే ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరిస్తోంది.ఈ కార్యక్రమంలో ఆర్ సి డి ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లెక్కల మణికంఠ రెడ్డి పాల్గొని, మంత్రి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ ప్రజాస్వామ్య హక్కులను కాపాడేందుకు సంఘం తరఫున తగిన కార్యాచరణ చేపడతామని స్పష్టం చేశారు. ప్రజల గౌరవం, సమానత్వం, రాజ్యాంగ హక్కులను కాపాడేందుకు తమ సంస్థ ఎప్పుడూ ముందుంటుందని, ప్రజలను బెదిరించే రాజకీయ ధోరణిని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని సంఘం స్పష్టం చేసింది.

# బద్వేల్ నియోజకవర్గం దద్దరిల్లెలా చెరుకూరి రవి నాయుడు టి.డి.పి యువనాయకులు గారి అద్వర్యం లో నారా లోకేష్ గారి జన్మదిన వేడుకలకు సర్వం సిద్ధం

## భారీ ఏర్పాట్లతో పోరుమామిళ్ళను పసుపుమయం చేసిన చెరుకూరి రవి నాయుడు



**పోరుమామిళ్ళ అర్బన్ జనవరి 22 (ప్రజా జ్యోతి (ప్రతినిధి):** పోరుమామిళ్ల మండలంలోని కమ్మవారి పల్లె చెరుకూరి గ్రాండ్ లాడ్జి దగ్గర 23 శుక్రవారం మంత్రి వర్యులు గౌరవనీయులు నార చంద్ర బాబు నాయుడు గారి కుమారుడు లోకేష్ గారి జన్మదినాన్ని పురస్కరించుకొని చెరుకూరి రవినాయుడు గారి అధ్వర్యములో ఘనంగా జన్మదిన వేడుకలు జరుగుటకు అన్నీ ఎర్పాట్లు సిద్ధమయ్యాయని చెరుకూరి రవి నాయుడు గారు తెలియజేసారు, కేక్ కట్టింగ్ కి జిల్లా నాయకులు, నియోజక వర్గ నాయకులు అలాగే మండల నాయకులు, టిడిపి కార్యకర్తలు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొననున్నారని,మినీ మహానాడు ను గుర్తుచేసుకునేలా లోకేష్ అన్న గారి పుట్టిన రోజు వేడుకలు జరగనున్నాయి, కావున బద్వేలు నియోజక వర్గ టిడిపి కార్యకర్తలు, నాయకులు, ప్రజలు,అందరు పాల్గోని మీ అందరి కోరకు ఏ ర్పాటు చేసినటువంటి ప్రేమ విందును ఆరగించి జన్మదిన వేడుకలను జయప్రదం చేయవలసినదిగా కోరుచున్నాము,అందరు ఆహ్వానితులే అని తెలియజేయుచున్నాము అని అన్నారు.

# ఎస్సై.సతీష్ కుమార్ ఆదేశాలతో వెల్లటూరులో జంగిల్ క్లియరెన్స్ పనులు..!!




**జి.కొండూరు:(జనవరి 22,ప్రజా జ్యోతి రిపోర్టర్ బి.నాగేశ్వరరావు జి.కొండూరు):** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం జి. కొండూరు సబ్ ఇన్స్పెక్టర్ కే.సతీష్ కుమార్ ఆదేశాలు మేరకు.. జి.కొండూరు మండల పరిధిలోని వెల్లటూరు గ్రామంలో ప్రధాన మలుపుల వద్ద దట్టంగా పెరిగిన ముళ్ళ చెట్లు ప్రమాదాలకు నిలయంగా మారడంతో... వచ్చే.. వెళ్లే వాహనదారుల రాకపోకలకు ఇబ్బంది కలగడంతో, గురువారం గ్రామస్తులు, పెద్దలు కలసి గ్రామంలో ఉన్న ప్రధాన మలుపుల వద్ద ఉన్న చెట్లను తొలగించారు.ఈ సందర్భంగా ఆయన పలువురు గ్రామస్తులు, పెద్దలు..ఎన్నో ఏళ్లుగా దీర్ఘకాలికంగా ముడి పడి ఉన్న ఈ జంగిల్ క్లియరెన్స్ సమస్య పరిష్కరించడానికి సహకరించినందుకు ఎస్సై.సతీష్ కుమార్ ను అభినందించారు.

# 10 లక్షల తేడాతో..... పరిహారం చెల్లిస్తారా.

## బాధిత రైతు పంచాక్షరి ప్రసాద్.



**ముత్తుకూరు, జనవరి 22 (ప్రజా జ్యోతి) :** సాగర మాల ప్రాజెక్ట్ రోడ్డు నిర్మాణంలో నారికేల్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలో భూములు కోల్పోతున్న రైతాంగానికి 10 లక్షల తేడాతో నష్ట పరిహారం చెల్లించడం ఏమిటని బాధిత రైతు పంచాక్షరి ప్రసాద్ తీవ్రంగా ప్రశ్నించారు. గురువారం ఆయన మాట్లాడారు. నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా, స్థానిక గ్రామ సచివాలయం అధికారులు రోడ్డు నిర్మాణానికి రైతుల పొలాన్ని మూడుసార్లు సర్వే చేయడం వెనక ఉన్న మతలబు ఏమిటని ప్రశ్నించారు. ప్రథమ సర్వేలో రాళ్లు నాటినట్లు పేర్కొన్నారు. మూడోసారి సర్వే కు వచ్చిన అధికారుల విషయంలో రైతులు న్యాయబద్ధంగా మాట్లాడుతూ సర్వేకు అభ్యంతరం వ్యక్తం చేశారని ఆయన పేర్కొన్నారు. పంటపాలెం రైతుల పొలాలకు ఎకరాకు 32 లక్షల రూపాయలు నష్ట పరిహారం చెల్లించి నారికేల్లపల్లి గ్రామ రైతులకు 22 లక్షల రూపాయలు చెల్లించడం ఏమిటని ఆయన అన్నారు. సాగర మాల రోడ్డు నిర్మాణానికి రైతులు సహకరిస్తున్నట్లు పేర్కొన్నారు. తొలిసారి చేసిన సర్వే ఆధారంగా రోడ్డు నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. మూడోసారి చేసే సర్వే వల్ల రైతుల పొలాలు క్రాసింగ్ లో ఉంటున్నాయని దీనివల్ల మిగులు భూములు వ్యవసాయం చేయలేమని బాధిత రైతు పంచాక్షరి అన్నారు. మూడోసారి సర్వే కు వచ్చిన అధికారులు రాత్రివేళ రైతులకు ఫోన్ చేసి నోటీసులు ఇవ్వకుండానే పొలాల వద్దకు రావడం ఏమిటి అన్నారు.

# మసీదు కోసం అడిగిన అరగంటలో బోరు బండి పంపిన ఎమ్మెల్యే అమిలినేని.

## ఎక్కడా కూడా చూస్తాం..చేస్తాం అనే నాయకులే తప్ప..అడగటమే ఆలస్యం స్పందించే నాయకుడు ఎమ్మెల్యే అమిలినేని.



**కళ్యాణదుర్గం : జనవరి 22,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్.:** కంబదూరు మండలం గుద్దిళ్ల గ్రామంలో మసీదు వద్ద నీటి కొరత ఉందని సాయం చేయమని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారిని అడిగిన అరగంటలోనే బోరు బండి పంపి బోరు వేయిస్తున్నారు.ఎక్కడైనా నాయకులను ఏదైనా అడిగితే చూస్తాం,చేస్తాం అనే వాళ్ళు తప్ప అడిగిన వెంటనే ఆలస్యం అనే మాటే లేకుండా అరగంటలోనే బోరు బండి పంపి బోరు వేయిస్తున్నారు.దీంతో ముస్లిం సోదరులే కాకుండా గ్రామస్థులు సైతం ఎమ్మెల్యే గారి నిబద్ధత,ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేసే తాత్వానికి ఫిదా అవడమే కాకుండా ఆయన సేవలకు ఋణపడి ఉంటామని వారు వివరించారు.

# సహకార సొసైటీ చైర్మన్ ప్రమాణస్వీకార కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్రా వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి కప్పట్రాళ్ళ బొజ్జమ్మ



**దేవనకొండ జనవరి 22 ( ప్రజా జ్యోతి) :** దేవనకొండ మండల సహకార సొసైటీ చైర్మన్ గా పల్లెదొడ్డి రాజశేఖర్ గౌడ్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా విచ్చేసిన రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి కప్పట్రాళ్ళ బొజ్జమ్మ ఆలూరు టీడీపీ ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి , ఆలూరు జనసేన ఇంచార్జ్ తెర్నేకల్ వెంకప్ప ఈ కార్యక్రమంలో వైకుంఠం శివప్రసాద్, మాజీ ఎంపీపీ కప్పట్రాళ్ళ రామచంద్రనాయుడు, మండల కన్వీనర్ విజయవాడ భాస్కర్ గౌడ్, అలారుదిన్నె మల్లయ్య,ఆలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ బిల్లేకల్ వెంకటేష్, ఆలూరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మల్లేపల్లి రంగడు, డైరెక్టర్ బండపల్లి శ్రీరాములు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ హోదాలో ఉన్న కూటమి నాయకులు టీడీపీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# సాధన విద్యా నికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో నేడు అక్షరభ్యాస మహోత్సవానికి ఆహ్వానం

## కరస్పాండెంట్ దండు భాస్కర్ యాదవ్



**తుగ్గలి జనవరి 22 (ప్రజా జ్యోతి) :** సాధన విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, తుగ్గలి వారి తరపున హృదయపూర్వక శుభాభివందనాలు జ్ఞానానికి ప్రతీక అయినా సరస్వతి పూజ శుభ సందర్భాన్ని పురస్కరించుకొని, మా పాఠశాలలో వేద పండితుల మధ్య అక్షరాభ్యాస మహోత్సవం 2026 నిర్వహించబడుతున్నది అని మీకు ఆనందంగా తెలియజేస్తున్నాము. సమయం: ఉదయం 9:00 గంటల నుండి ప్రారంభమగును సాధన విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో ఈ పవిత్ర దినాన్ని చిన్నారులకు విద్యాభ్యాసానికి తోలి అడుగు అయిన అక్షరభ్యాస కార్యక్రమం జయప్రదంగా నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమంలో పాల్గొని, సరస్వతి దేవి ఆశీస్సులు పొందుటకు నీ కుటుంబ సభ్యులతో సహా హాజరై ఈ వేడుకను ఘనంగా నిర్వహించాలని కోరారు మీ అమూల్యమైన హాజరు మా విద్యార్థులు మరియు ఉపాధ్యాయులకు గొప్ప ప్రోత్సాహంగా నిలుస్తుంది అన్నారు.

# నిపుణులచే రూపొందించిన ఎస్ఎస్సీ మోడల్ పేపర్స్ పంపిణి!..



**వి.ఆర్.పురం,జనవరి 22(ప్రజాజ్యోతి) ఫ** ఆంధ్ర ప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూ.టీ యఫ్) ప్రచురణాల విభాగంఆధ్వర్యంలో నిపుణులచే రూపొందించిన ఎస్.ఎస్సీ మోడల్ పేపర్స్ పంపిణీ హైస్కూల్ ఉపాధ్యాయుల బృందంచే నిర్వహించడం జరిగిందని,యు.టి.ఎఫ్,జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ నాగేశ్వరరావు, చెప్పారు.గురువారం ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యు. టీ. యఫ్ జిల్లా సహాధ్యక్షులు ఎస్. నాగేశ్వరరావు హాజరై,విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ 10.వ తరగతి దశ కీలకమైనదని, పక్కా ప్రణాళిక,క్రమశిక్షణతో కృషి చేస్తే తమలక్ష్యాన్ని చేరుకోవడం కష్టమేమికాదని,సూచించారు. పరీక్ష సమయాల్లో ఎవరుకూడా ఒత్తిడికి గురికావద్దన్నారు.35 సం వత్సరాల నుండి మోడల్ పేపర్స్ రూపొందించి,అతి తక్కువ వెలకే విద్యార్థులకు విక్రయించడం జరుగు తుందన్నారు.ప్రతీ సంవత్సరం 80 % నుండి 90% వరకు యు.టి.ఎఫ్, ప్రిపేర్ చేయించిన మోడల్ పేపర్స్ నుండి ప్రశ్నలురావడంజరుగుతుందన్నారు. ఈరెండు నెలలు విద్యార్థులు ఇష్టంతో చదవగలిగి నట్లైతేఎక్కువ మార్కులు తెచ్చుకోవచ్చని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎస్. అజయ్ కుమార్, ఎం. వెంకట లక్ష్మి,రాజేష్,అన్వర్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గం విస్తృత స్థాయి సమావేశం

:ఎర్రకోట రాజీవ్ రెడ్డి




**ఎమ్మిగనూరు జనవరి 23(ప్రజాజ్యోతి ):** నియోజకవర్గ ఇంచార్జ్ ఎర్రకోట రాజీవ్ రెడ్డి అధ్యక్షతన పార్టీని మరింత బలోపేతం చేయడం, రాబోయే రోజులకు కార్యాచరణను సిద్ధం చేయడం లక్ష్యంగా ఎమ్మిగనూరు నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించబడుతున్నది.ఈ ముఖ్యమైన సమావేశానికిగ్రామ స్థాయి నాయకులు, మండల స్థాయి నాయకులు, నియోజకవర్గ నాయకులు, రాష్ట్రడ జిల్లా స్థాయి నాయకులువివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, మునిసిపల్ చైర్మన్,డ వైస్ చైర్మన్లు, కౌన్సిలర్స్,పట్టణ వార్డ్ ఇంచార్జ్ లుకో-ఆప్షన్ మెంబర్స్, ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు,మండల కన్వీనర్స్,సర్పంచ్?లు డ ఉపసర్పంచ్?లు, మండల డ గ్రామ స్థాయి బూత్ కమిటీలు, బూత్ మెంబర్స్,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు విశాల గార్డెన్స్, హనుమాపురంసమయం : సాయంత్రం 4:00 గంటలకు అందరూ తప్పక హాజరై సమావేశాన్ని విజయవంతం చేయవలసిందిగా వారు కోరారు. ఈ సమావేశం ద్వారా పార్టీ ఐక్యతను మరింత బలోపేతం చేసి,ప్రజల సమస్యలపై గళమెత్తుతూ,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆశయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లే దిశగామీ అందరి భాగస్వామ్యం ఎంతో కీలకం కావున, పార్టీ పట్ల నిబద్ధత కలిగిన ప్రతి ఒక్కరూ ఈ సమావేశానికి హాజరై,సమావేశాన్ని ఘన విజయంగా నిలపాలని తెలిపారు.

# గురుకులంలో ఖాళీ సీట్లకు దరఖాస్తుల ఆహ్వానం



**మడకశిర, (ప్రజా జ్యోతి) జనవరి 22: మడకశిర ఇన్చార్జ్ ..** విద్యకు సమాన అవకాశాలు అందించాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న గురుకుల విద్యా సంస్థలు, మరోసారి అర్హులైన విద్యార్థులకు తలుపులు తెరిచాయి. రొళ్ల మండలంలోని బీ.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 5వ తరగతి నుండి ఇంటర్ వరకు ఖాళీగా ఉన్న బాలుర సీట్లకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ మైలారప్ప ఒక అధికారిక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రస్తుత విద్యా సంవత్సరానికి సంబంధించి కొన్ని తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్లను అర్హులైన విద్యార్థులతో భర్తీ చేయాలన్న ఉద్దేశంతో ఈ ప్రక్రియ చేపట్టాం. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ విద్యాభవిష్యత్తును మెరుగుపరచుకోవాలి" అని సూచించారు.దరఖాస్తు ప్రక్రియ పూర్తిగా ఆన్లైన్ ద్వారా నిర్వహించబడుతుందని, విద్యార్థులు సంబంధిత అధికారిక వెబ్?సైట్?ను సందర్శించి దరఖాస్తు ఫారాన్ని నింపవలసి ఉంటుందని తెలిపారు. దరఖాస్తు చివరి తేదీ, అర్హత ప్రమాణాలు, అవసరమైన పత్రాలు వంటి వివరాలు వెబ్?సైట్?లో పొందుపరిచినట్లు పేర్కొన్నారు. గురుకుల విద్యా సంస్థల్లో విద్యార్థులకు ఉచిత విద్య, వసతి, భోజనం, పుస్తకాలు, యూనిఫాం వంటి సౌకర్యాలు అందుబాటులో ఉంటాయని ప్రిన్సిపాల్ వివరించారు. "ఇది సామాన్య కుటుంబాల విద్యార్థులకు ఒక గొప్ప అవకాశంగా నిలుస్తుంది. ప్రతిభను ప్రోత్సహించే ఈ వేదికను ఉపేక్షించకుండా వెంటనే దరఖాస్తు చేయాలి" అని ఆయన పిలుపునిచ్చారు.ప్రాంతీయంగా విద్యా అవకాశాలు విస్తరించేందుకు, సామాజిక న్యాయం సాధించేందుకు గురుకుల విద్యా సంస్థలు కీలకంగా మారుతున్నాయని, ఈ ప్రక్రియలో ప్రతి అర్హ విద్యార్థి భాగస్వామిగా మారాలని పాఠశాల యాజమాన్యం ఆకాంక్షిస్తోంది .

---

**ప్రజాజ్యోతిన్యూస్,** సాలూరు సాలూరు మండల వైసీపీ ముఖ్యనాయకులతో సమావేశమైన మాజీ డిప్యూటీ సీఎం రాజన్నదొర గారు.లి ఈరోజు సాలూరు పట్టణం, అఫీషియల్ కాలనీలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ డిప్యూటీ సీ ఎండ గిరిజన సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఆయన నివాసంలో సాలూరు మండల వైసిపి ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ ఇది సీఎం రాజన్నదొర గారు మాట్లాడుతూ గ్రామ స్థాయిలో కమిటీలు త్వరితగతిన పూర్తి చేయాలని,పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని,ప్రతీ వైసిపి కార్యకర్తకు మంచి రోజులు వస్తాయని ఎవరు సందేహపడాల్సిన అవసరం లేదు దిశానిర్దేశం చేశారు.

# ఒంగోలు జాతి వృషభ రాజములు బలప్రదర్శన పోటీల కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వసంత...!!







**జి.కొండూరు:(జనవరి 22,ప్రజా జ్యోతి రిపోర్టర్ బి.నాగేశ్వరరావు జి.కొండూరు):** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ గురువారం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు 30వ వర్ధంతిని. పురస్కరించుకుని చిలకలూరిపేట శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆధ్వర్యంలో ఒంగోలు జాతి వృషభ రాజములు బలప్రదర్శన పోటీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత మాట్లాడుతూ.....ఆంధ్రప్రదేశ్?కు అంతర్జాతీయ ఖ్యాతిని తెచ్చిన ఒంగోలు జాతి వృషభ రాజములు రాష్ట్రానికి గర్వకారణమన్నారు. ఇటువంటి పోటీలు సంప్రదాయ సంస్కృతిని పరిరక్షించడమే కాకుండా, పశుపోషణ రంగానికి మరింత ప్రోత్సాహం అందిస్తాయన్నారు. అనంతరం ఎడ్లపందాల్లో విజయం సాధించిన యజమానులకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.ఏపీ గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ,పాల్గొని పోటీలను తిలకించారు.ఈ కార్యక్రమంలో గుంటూరు మిర్చి మార్కెట్ యార్డు చైర్మన్ మన్నవ సుబ్బారావు, మాజీ ఎమ్మెల్సీ ఏ.ఎస్.రామకృష్ణ , స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రెండు బైకులు ఢీకొని ఐదుగురికి తీవ్ర గాయాలు



**ఎటపాక,జనవరి 22,ప్రజాజ్యోతి:**ఎటపాక మండలం పరిధిలోని విజయవాడ ,జగదల్ పూర్ జాతీయ రహదారి (ఎన్.హెచ్-30)పై గురువారం మధ్యాహ్నం సంభవించిన రోడ్డు ప్రమాదంలో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు .వెంకటరెడ్డిపేట,చోడవరం గ్రామాల మధ్య రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా బలంగా ఢీకొనడంతో ఈ ఘటన చోటుచేసు కుంది.ఒడిశా రాష్ట్రం బలిమెలకు చెందిన ఒక కుటుంబం ద్విచక్ర వాహనంపై తెలంగాణలోని పాల్వంచకు వెళ్తుండగా,అదే సమయంలో భద్రాచలం నుండి ఎటపాక మండలం గౌరీదేవిపేట పంచాయతీ బాడిసవారి గుంపుకు చెందిన పోడియం కన్నయ్య తన బైక్?పై ఎదురుగా వస్తున్నాడు.ఈ క్రమంలో రెండు వాహనాలు అదుపుతప్పి ఒకదానికొకటి అతివేగంతో ఢీకొన్నాయి.ప్రమాద ధాటికి రెండు ద్విచక్ర వాహనాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి.ప్రమాద తీవ్రత ఎంతలా ఉందంటే, ఒక బైక్ ముందు చక్రం పూర్తిగా ఊడిపోయి రిమ్ ముక్కలైపోయింది.వాహన భాగాలు రహదారిపై చెల్లాచెదురుగా పడిపోవడంతో అక్కడ కొద్దిసేపు ట్రాఫిక్ నిలిచిపోయింది.గాయపడిన ఐదుగురిలో ఒకరిద్దరికి కాళ్లు,చేతులు విరిగినట్లు తెలుస్తోంది.ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు స్పందించి 108 అంబులెన్స్?కు సమాచారం అందించారు.తీవ్రంగా గాయపడిన క్షతగాత్రులను వెంటనే భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు.పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదానికి గల కారణాలను పరిశీలించారు."అతివేగమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణంగా కనిపిస్తోంది.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాం."అని ఎటపాక ఎస్సై జి.అప్పలరాజు తెలిపారు.ఈ ఘటనతో జాతీయ రహదారిపై ప్రయాణికులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు.

# ఏజెన్సీలో ఆగని పులి అలజడి






**బుట్టాయగూడెం జనవరి22(ప్రజాజ్యోతి):-**బుట్టాయగూడెం ఏజెన్సీ ప్రాంతంలోని పులి తిరుగుతుందన్న వార్త పాఠకులకు విధితమే!పులి బుధవారం పందిరిమామిడిగూడెం పరిసర ప్రాంతాల్లో సంచరించినట్లు స్థానికులు తెలిపారు.అయితే గురువారం మాత్రం మండలంలోని అంతర్వేది గూడెం, నాగులగూడెం పరిసర ప్రాంతాలలో సంచరించినట్లు గుర్తించారు.అంతర్వేదిగూడెం,నాగులగూడెం గ్రామాల లోని కొవ్వాసి దూలయ్య,మల్లం కాంతమ్మ లకు చెందిన మూడు ఆవులపై దాడి చేసినట్లు,అందులో ఒకటి సుడి ఆవు కూడా ఉన్నట్లు బాధితులు తెలిపారు.ఆవులపై పులి దాడిచేసి చంపినట్లు తెలుసుకున్న బాధితులు అటవీశాఖ అధికారులు సమాచారం అందించారు.దీనిపై స్పందించిన అటవీశాఖ అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని పులి దాడికి గురైన మరణించిన ఆవులను పరిశీలించారు.పులి కదలికలను కనిపెట్టడం కోసం పది ట్రాప్ కెమెరాలను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా అటవీశాఖ అధికారులు మాట్లాడుతూ చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.నాగులగూడెం గ్రామస్తులు తెలిన వివరాల ప్రకారం పులి మళ్ళీ గురువారం సాయంత్రం కూడా పశువులపై దాడి చేసిందని తెలిపారు.అటవీశాఖ అధికారులు పులిని బంధించడానికి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.ఈ సంఘటనతో ఏజెన్సీలో ప్రస్తుతం ముమ్మరంగా సాగుతున్న మొక్కజొన్న, వర్జీనియా పొగాకు పంటల పొలాలకు వెళ్ళాలంటే రైతులు, కూలీలు కూడా భయపడుతున్నారు.ఎప్పుడూ ప్రశాంతంగా ఉండే బుట్టాయగూడెం ఏజెన్సీ ప్రాంతంలో పులి అలజడి మాత్రం ఒక్కసారిగా ప్రజలను భయబ్రాంతులకు గురి చేస్తుంది.

# సీఎం సహాయ నిధితో నిరుపేదలకు ఆర్ధిక భరోసా

## - ఎమ్మెల్యే ,ప్రభుత్వ విప్ బోండా ఉమామహేశ్వర రావు





**విజయవాడ , ప్రజాజ్యోతి న్యూస్:**ముఖ్యమంత్రి సహాయ నిధితో నిరుపేదలకు ఆర్ధిక భరోసా లభిస్తుందని విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం ఎమ్మెల్యే , ప్రభుత్వ విప్ బోండా ఉమామహేశ్వర రావు అన్నారు. అనారోగ్యం ,ప్రమాదాల బారిన పడి ఇబ్బందులు ఎదుర్కొంటున్న నాలుగు కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించేందుకు ఏర్పాటు చేసిన సీఎం సహాయ నిధి వర్తింపజేయాలని ఆంధ్ర రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ ఎరుబోతు రమణారావు బోండా ఉమా దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో ఆయన సానుకూలంగా స్పందించి సీఎం సహాయ నిధి మంజూరు అయ్యేలా చర్యలు చేపట్టారు. ఈ మేరకు గురువారం నాడు నలుగురు లబ్ధిదారులకు సుమారు రూ. 4 లక్షల ముఖ్యమంత్రి సహాయ నిధిని అందజేశారు. ఈ సందర్భంగా బోండా ఉమా మాట్లాడుతూ వైద్య పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివిధ రకాల రోగాల బారిన పడిన చికిత్స చేయించుకోలేక ఇబ్బందులు ఎదుర్కొనేవారికి సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందజేసి కూటమి ప్రభుత్వం బాధితులకు అండగా నిలుస్తుందన్నారు. పార్టీలకు అతీతంగా ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఆపదలో ఉన్నవారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నిధులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు , కార్యకర్తలు ,లబ్ధిదారులు పాల్గొన్నారు.

# నేడు ఎమ్మెల్యే వసంత పర్యటన వివరాలు...!!!



**జి.కొండూరు:(జనవరి 22,ప్రజా జ్యోతి రిపోర్టర్ బి.నాగేశ్వరరావు జి.కొండూరు):** మైలవరం నియోజకవర్గ శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ శుక్రవారం నియోజవర్గంలో పర్యటన వివరాలు..!ఉదయం 9 గంటలకు మైలవరం పట్టణంలో రక్తదాన శిబిరాన్ని ప్రారంభించనున్నారు....!ఉదయం 10 గంటలకు ఇబ్రహీంపట్నం రింగ్ సెంటరులో....!
!!ఉదయం 10:30 గంటలకు విజయవాడ రూరల్ మండలం, గొల్లపూడిలోని శాసనసభ్యుని వారి కార్యాలయంలో....!ఉదయం 11:30 గంటలకు ఇబ్రహీంపట్నం మండలంలోని కొటికలపూడి గ్రామంలో....!గౌరవ మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ జన్మదినోత్సవ వేడుకలలో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు పాల్గొననున్నారు...!!

# ఇస్తమా కు వెళ్లే ముస్లిం లకు టీ మరియు కాఫీల ఏర్పాటు



**ఆళ్లగడ్డ జనవరి 22 ప్రజా జ్యోతి న్యూస్ ...** కడప దీని ఇస్తామా 23వ తేదీ నుండి ప్రారంభమవుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని ఇస్తమాకు వెళ్లే ప్రయాణికులకు నమాజు టీ కాఫీ అవసరాల నిమిత్తం ఆళ్లగడ్డ బైపాస్ రోడ్ లో ఉన్న లింగం దిన్నె క్రాస్ రోడ్డు వద్ద ఆళ్లగడ్డ ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడమైనది. గురువారం సాయంత్రం నుండి శుక్రవారం ఉదయం 8 గంటల వరకు ప్రయాణికుల నిమిత్తం సేవా కార్యక్రమం నిమిత్తం ఏర్పాటు చేయడమైనది. ఈ సందర్భంగా ఆళ్లగడ్డ మండలం ప్రభుత్వ ఖాజీ మహమ్మద్ జాఫర్ సాదిక్ కౌన్సిలర్ హుస్సేన్ భాష ఆళ్లగడ్డ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి టి అమీర్ భాష మరియు ఆజాద్ ముబారక్ చికెన్ సెంటర్ షరీఫ్ హకీమ్ మహబూబ్ బాషా అక్బర్ జమాల్ వలి మస్తాన్ ఖలీల్ మహమ్మద్ గౌస్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పౌర హక్కుల సంఘం రాష్ట్ర నాయకులు పై అక్రమంగా బనాయించిన రాజ ద్రోహం కేసులను ఎత్తివేసి విడుదల చేయాలి

**గుంతకల్లు జనవరి 22 (ప్రజా జ్యోతి):** పౌర హక్కుల సంఘం రాష్ట్ర నాయకులు అడ్వకేట్ క్రాంతి చైతన్య ఇతర నాయకు ల మీద రాజ ద్రోహం నేరం కేసులను అక్రమంగా బనయిం చడాన్ని వ్యతిరేకిస్తూ, క్రాంతి చైతన్యను బేసరత్తుగా విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భారత కార్మిక సంఘాల సమస్య (ఐఎఫ్టియు) నాయకులు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పౌర హక్కుల సంఘం రాష్ట్ర నాయకులు అడ్వకేట్ క్రాంతి చైతన్య, అడ్వకేట్ శ్రీమన్నారాయణ, అడ్వకేట్ చిలక చంద్ర శేఖర్, చిట్టిబాబు, వెంకటేశ్వర్లు, రాజశేఖర్ ప్లెక్సీ ప్రింటర్స్ యజమాని మోహన్ కృష్ణ మరికొంతమంది మీద రాజ ద్రోహం నేరం కేసులను 9/1/ 2026 తేదీన కుట్ర పూరితంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం బనాయించి అడ్వకేట్ క్రాంతి చైతన్యను, మోహన్ కృష్ణ ను అరెస్టు చేసి రిమాండ్ కు పంపించడం జరిగినది. కూట మి ప్రభుత్వం యొక్క దుర్మార్గా న్ని వ్యతిరేకిస్తూ న్యూ డెమోక్ర సీ పార్టీ కార్యాలయం లో రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రజా సంఘాల నాయకులు ప్రభుత్వ చర్యలను వ్యతిరేకి, పౌరహ క్కుల సంఘం నాయ కుల మీద కుట్రపూరితంగా మోపిన రాజ ద్రోహం కేసులను బేసరత్తుగా ఉపసంహరించు కుంటూ అడ్వకేట్ క్రాంతి చైతన్య మోహన్ కృష్ణను రైతు సంఘం నాయకులను పీడీ యాక్ట్ కింద అరెస్టు చేసిన అప్పలనాయుడు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భారత కార్మిక సంఘాల సమా ఖ్య (ఐఎఫ్టియు ) జిల్లా ప్రధాన కార్యదర్శి బి సురేష్ , ఆంధ్ర ప్రదేశ్ పౌర హక్కుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆది నారాయణ, ఓపిడిఆర్ జిల్లా ఉపాధ్యక్షులు అడ్వకేట్ నాగరాజు, సిటిజన్ ప్రోగ్రెస్ ఫోరం సిపిఎఫ్ కార్యదర్శి తారకేష్, రాష్ట్ర సంచార జాతు ల సంఘం రాష్ట్ర కార్యదర్శి,




అడ్వకేట్ శ్రీనివాసులు, టిప్పు సుల్తాన్ కమిటీ రాష్ట్ర నాయకు లు అడ్వకేట్ ఖలీల్, రాయల సీమ విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహేంద్ర, ఆలం నవాజ్, వైఎస్ ఆర్సిపి యువజన సంఘం నాయకులు భాషిత్, సిఐటి యు పట్టణ కార్యదర్శి సాకే నాగరాజు,పిడిఎస్యు నియోజ కవర్గం కార్యదర్శి వినోద్ కుమా ర్, పట్టణ కార్యదర్శి భరత్, ప్రగతి శీల మహిళా సంఘం పిఓడబ్ల్యూ పట్టణ కార్యదర్శి మాబూని ఐఎఫ్టియు జిల్లా కమిటీ సభ్యులు రఘునాథ రెడ్డి పట్టణ పేదల సంఘం కార్యదర్శి జిలాన్, డివైఎఫ్ నాయకులు సురేంద్ర, ఐఎఫ్టి యు నాయకులు సత్తార్ భాష నారాయణ వశికేరి పిడిఎస్యు సభ్యులు రోహిత్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్రాంతి ఉద్యోగుల కార్యాలయంలో ఉచిత వైద్య శిబిరం.

### సుమారు 97 మంది విశ్రాంత ఉద్యోగులకు పరీక్షలు.





**కళ్యాణదుర్గం : జనవరి 22,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్. ...**కళ్యాణదుర్గం పట్టణంలో గురువారం రోజున స్థానిక విశ్రాంత ఉద్యోగుల భవనంలో అనంతపురం కిమ్స్ సమీరా హాస్పిటల్ మరియు విశ్రాంత ఉద్యోగుల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత గుండె మరియు కంటి వైద్య శిబిరం అత్యంత విజయవంతంగా నిర్వహి ంచబడిం ది.ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు జరిగిన ఈ శిబిరంలో పెన్షనర్లు ఉత్సాహంగా పాల్గొని,తమ ఆరోగ్య పరీక్షలు చేయించుకు న్నారు.అ ందుబాటులో అత్యాధునిక పరీక్షలు,ఈ శిబిరం ప్రత్యేకత ఏమిటంటే సుమారు 2,000 రూపాయల విలువైన వివిధ రకాల వైద్య పరీక్షలను ఉచితంగా అందించారు .ఇం దులో ప్రధానంగా షుగర్ మరియు బీపీ పరీక్షలు,ఈసీజీ,టుడి ఎకో వంటి గుండె సంబ ంధిత పరీక్షలు నిర్వహించారు.మొత్తం 97 మంది విశ్రాంత ఉద్యోగులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని వైద్య సలహాలు పొందారు.కిమ్స్ సమీరా హాస్పిటల్ వైద్యులు శ్రీ ఆది శేషు గారు,నూర్ మహమ్మద్,రాము మరియు ఇతర వైద్య సిబ్బంది రోగులను క్షుణ్ణంగా పరీక్షించి తగు జాగ్రత్తలు సూచించారు.శిబిరం విజయవంతం కావడానికి సహకరిం చారు.వయసు పైబడిన తరుణంలో ఇలాంటి వైద్య శిబిరాలు నిర్వహించడం పట్ల పెన్ష నర్లు హర్షం వ్యక్తం చేశారు.కిమ్స్ సమీరా హాస్పిటల్ వారి సామాజిక బాధ్యతను కొని యా డారు.ఈ సేవా కార్యక్రమంలో భాగంగా విశ్రాంత ఉద్యోగుల సంఘం ప్రతినిధులు మరి యు సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.సంఘ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మల్లికా ర్జున,తిప్పేస్వామి,పూర్వాధ్యక్షులు శివప్రసాద్,కృష్ణయ్య చౌదరితో పాటు అంజనప్ప,ఇస్మాయిల్,భగవాన్దాస్,వన్నూరు స్వామి,పాండురంగ,గంగప్ప పాల్గొన్నారు.

# ప్రియమైన మాస్టారికి ఆత్మీయ వీడ్కోలు.







### పాఠాలు నేర్పిన గురువుకు

### గ్రామస్తులు,విద్యార్థుల ఘన సన్మానం

**ఎటపాక,జనవరి 22,ప్రజాజ్యోతి:**ఉపాధ్యాయ వృత్తి అన్నింటికన్నా గొప్పదని, భావి భారత పౌరులను తీర్చిదిద్దే మహోన్నత వ్యక్తులు ఉపాధ్యాయులేనని పీఎంసీ చైర్మన్ సారంగి సాయి సుధాకర్ కొనియాడారు. ఎటపాక మండలం గన్నేరుకొయ్యపాడు ఎంపీపీ పాఠశాలలో గత ఐదేళ్లుగా విశేష సేవలు అందించి, ఇటీవల బదిలీ అయిన ఉపాధ్యాయుడు నవీన్ కి గురువారం పాఠశాల యాజమాన్య కమిటీ, విద్యార్థులు మరియు గ్రామస్తుల ఆధ్వర్యంలో ఆత్మీయ వీడ్కోలు సన్మాన సభ నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సభలో నవీన్ మాస్టారిని పుష్పగుచ్ఛాలతో, శాలువాతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా సాయి సుధాకర్ మాట్లాడుతూ.. సమాజంలో చదువుకు ఎంతో ప్రాధాన్యత ఉందని, విద్యార్థులను సన్మార్గంలో నడుపుతూ వారి భవిష్యత్తుకు బాటలు వేసేది ఉపాధ్యాయులేనని అన్నారు. "ఐఏఎస్, ఐపీఎస్, ఇంజనీరు, డాక్టర్.. ఎవరైనా ఓ ఉపాధ్యాయుడి ద్వారా జ్ఞానాన్ని పొందిన వాళ్లే. విద్యార్థికి గురువే నిఘంటువు" అని ఆయన గుర్తు చేశారు. విద్యార్థులను మంచి పౌరులుగా చెక్కే శిల్పులని, సమసమాజ స్థాపనలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. తమకు ఇష్టమైన మాస్టారు బదిలీ అవుతుండటంతో విద్యార్థులు, స్థానికులు తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. ఆయన అందించిన విద్యాబోధనను,చూపిన ప్రేమాభిమానా లను గ్రామస్తులు కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని సుమ శ్రీ, అశోక్, స్పందన, సౌజన్య, అంగన్వా డీ కార్యకర్త అచ్చమాంబ, సహాయకులు సుస్మిత,సుభాషిణి, రమేష్, పద్మ, పుష్ప, లక్ష్మీ, రమ్య, దుర్గ మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇస్తేమాకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

### – కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్





**జనవరి 22 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ ...** ఈ నెల 23, 24, 25 తేదీల్లో 'ఇస్తేమా' జరగనున్న నేపథ్యంలో గురువారం జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ చింతకొమ్మదిన్నె పరిధిలోని కొప్పర్తిలో వేదిక పరిసరాల్లో భద్రత మరియు బందోబస్త్ ఏర్పాట్లను పర్యవేక్షించి చేపట్టాల్సిన భద్రతా చర్యలపై పోలీస్ అధికారులకు దిశానిర్దేశం చేసారు. 'ఇస్తేమా' జరిగే చుట్టూ పరిసరాలలో నిరంతరం డ్రోన్ కెమెరాల ద్వారా పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రవేశ మార్గాలు, పార్కింగ్? స్థలాలు, భద్రతా మరియు బందోబస్తు ఏర్పాట్లను సమీక్షించారు. ముస్లిం సోదరులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ఠమైన బందోబస్తు ఏర్పాట్లు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని, వివిధ ప్రాంతాల నుంచి ఇస్తేమాకు ముస్లింలు భారీగా తరలి రానున్న నేపథ్యంలో ముందుగానే పార్కింగ్? ప్రదేశాలను గుర్తించి ఆయా రూట్ల వెంట వచ్చే వాహనాలను ఎక్కడికక్కడే పార్కింగ్? చేసుకునే విధంగా మరియు సూచిక బోర్డులు, లైటింగ్, బ్యారికేడ్లు ఏర్పాటు చేసుకోవాలని, వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చర్యలు చేపట్టాలని అధికారులను ఎస్పీ ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఇస్తేమా కార్యక్రమానికి పెద్ద ఎత్తున ముస్లిం సోదరులు హాజరు కావడం జరుగుతుందని, పోలీస్ సిబ్బంది పూర్తిస్థాయి బందోబస్తుతో అప్రమత్తంగా ఉంటూ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా చర్యలు తీసుకోవటం మరియు కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి నిరంతరం పర్యవేక్షణ చేయడం జరుగుతుందన్నారు. ఇతర శాఖల అధికారులు, సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ విధులు నిర్వర్తించాలని జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ సూచించారు. సమావేశంలో జిల్లా అదనపు ఎస్.పి (అడ్మిన్) కె.ప్రకాష్ బాబు, ఏ.ఆర్ అదనపు ఎస్.పి బి.రమణయ్య, ప్రొద్దుటూరు ఎ.ఎస్.పి విబు కృష్ణ ఐ.పి.ఎస్, స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి ఎన్.సుధాకర్, కడప డి.ఎస్.పి ఎ.వెంకటేశ్వర్లు, జమ్మలమడుగు డి.ఎస్.పి కె.వెంకటేశ్వర రావు, మైదుకూరు డి.ఎస్.పి జి.రాజేంద్ర ప్రసాద్, జిల్లాలోని, ఇతర జిల్లాల నుండి బందోబస్తు విధులకు విచ్చేసిన పోలీసు అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# బద్వేల్ లో సఖి సురక్ష కార్యక్రమాలు విజయవంతం



**బద్వేల్ జనవరి 22 (ప్రజా జ్యోతి న్యూస్)...**నేషనల్ అర్బన్ హెల్త్ మిషన్ సహకారంతో బద్వేల్ పురపాలక సంఘంలో గల కోటవీధి సురేంద్రనగర్ గాంధీనగర్ అర్బన్ హెల్త్ సెంటర్ లలో సఖి సురక్ష కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రెవిన్యూ డివిజన్ అధికారి చంద్రమోహన్ మున్సిపల్ కమీషనర్ నరసింహ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించు ఈ కార్యక్రమంలో మహిళలకు ఉచితముగా 3 రకముల ఆరోగ్య స్క్రీనింగ్ పరీక్షలు మరియు 16 రకముల ఆరోగ్య పరీక్షలు నిర్వహించబడ్డాయి.అంతే గాకుండా ఈ సఖి సురక్ష పథకం ద్వారా 25 సం. పై బడిన మహిళలకు వైద్య పరీక్షలు, ఆధునిక యంత్ర సామగ్రితో, ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సిఫార్సులు మరియు సేవలు, ప్రభుత్వ-ప్రైవేటు ఆసుపత్రులతో అనుసందానం చేస్తారని, దీర్ఘకాలిక వ్యాధులు రక్త పోటు, మధుమేహం, థైరాడ్, కొలెస్ట్రాల్, గుండె జబ్బుల పరీక్షలు చేస్తారని పోషకాహార లోపాలు (రక్త హీనత, విటమిన్ లోపం, ప్రోటీన్ లోపం, మహిళల ప్రత్యేక క్యాన్సర్లు (రొమ్ము, గర్భాశయం, నోటి క్యాన్సర్ ముందస్తు గుర్తింపు) మానసిక ఆరోగ్యం (డిప్రెషన్, ఆందోళన, ఒత్తిడి, కౌన్సిలింగ్ అవసరాలు) ల గురించి తెలియజేయడం జరుగుతుందన్నారు. అలాగే ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ కింద ప్రత్యేక ఆరోగ్య కార్డు,5 లక్షల వరకు ఆరోగ్య భీమ కవరేజ్, రిఫరల్ సౌకర్యం అవసరమైనప్పుడు ఆసుపత్రులకు సిఫార్సులు, టెలీ కన్సల్టేషన్ సేవలు కనీసం 4 సార్లు సదుపాయం కల్పిస్తారని తెలియజేశారు.ఈరోజు జరిగిన ఈ కార్యక్రమానికి మూడు అర్బన్ హెల్త్ సెంటర్లలో కలిపి 1229 మంది రిజిస్టర్ చేసుకోగా 1191 మందికి రక్త నమూనాలు తీసుకొని పరీక్షలు పూర్తి చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులతో పాటు మెడికల్ ఆఫీసర్లు, డాక్టర్లు, మెడికల్ సిబ్బంది మరియు మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# ఈ నెల 23 న జాతీయ ఓటర్ల దినోత్సవం

### జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు


**జనవరి 22 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ ...**కేంద్ర ఎన్నికల సంఘం మరియు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ఆదేశాల మేరకు జనవరి 25 ఆదివారం ప్రభుత్వ సెలవు కావడం వలన జిల్లా లోని అన్నీ ప్రభుత్వ కార్యాలయాల్లో మరియు సంస్థలలో జాతీయ ఓటర్ల దినోత్సవం ను 23 జనవరి 2026 (శుక్రవారం ) జరపవలసినదిగా ఆదేశాలు అందాయని జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు గురువారం రాత్రి ఒక ప్రకటనలో తెలిపారు.

# పెద్ద జొన్నవరంలో పశు ఆరోగ్య శిబిరం



**దువ్వూరు,జనవరి 22 ( ప్రజా జ్యోతి )** దువ్వూరు మండల పరిధిలని పెద్ద జొన్నవరం గ్రామ పంచాయతీలో పశు ఆరోగ్య శిబిరాలు కానగూడూరు పశు వైద్యాధికారి డాక్టర్ రవీంద్ర రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేశారు.ఈ శిబిరం లో ముఖ్య అతిథులుగా దువ్వూరు ఎంపీపీ కానాల జయ చంద్ర రెడ్డి, నల్లదిమ్ము వెంకటేశ్వర రెడ్డి,ముక్కర నరసింహ రెడ్డి మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.ఈ శిబిరం లో 07 పశువులకు గర్భకోశవ్యాధులకు చికిత్స, 256దూడలకు నట్టల నివారణ మందులు, 86సాదారణ చికిత్స,428గొర్రెలుడమేకలకు నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. అలాగే పశు భీమా, లింగ నిర్ధారణ వీర్యం గురించి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో విఎల్ ఓ భగీరది,విఎ లక్ష్మి కాంత్ , ఎహెచ? లు ఆరిఫ్,మహిత,సుప్రజ, జీవ మిత్ర హరి మరియు పాడి రైతులు,జీవాల సంరక్షకులు పాల్గొన్నారు.

## నేతాజీ సుభాష్ చంద్రబోస్ గారి జయంతి వేడుకలకు విద్యార్థి మరియు ప్రజా, కార్మిక సంఘాలకు పిలుపు




**గుత్తి జనవరి 22 ప్రజా జ్యోతి న్యూస్ ...** గుత్తి పట్టణం మరియు మండలం ప్రజలకు , కార్మిక సంఘాలకు, రాజకీయ పార్టీలకు, విద్యార్థి సంఘాలకు , ప్రతి ఒక్కరికి తెలియజేయడమేమనగా రేపు నేతాజీ సుభాష్ చంద్రబోస్ గారి జయంతి సందర్భంగా... భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో ముఖ్య నాయకుడు నేతాజీ'గా ప్రసిద్ధులు ఆయన బ్రిటిష్ అధికారానికి వ్యతిరేకంగా పోరాడి ఇండియన్ నేషనల్ ఆర్మీ (ని స్థాపించి, ' నాకు రక్తం ఇవ్వండి, నేను మీకు స్వాతంత్ర్యం ఇస్తాను' అనే నినాదంతో లక్షలాది మందిని ఉత్తేజపరిచారు, 1945లో విమాన ప్రమాదంలో మరణించారని భావిస్తారు ఆయన జీవితం మరియు పోరాటం నేటికీ ప్రేరణగా నిలుస్తున్నాయి. దేశానికి స్వతంత్రం తెచ్చినటువంటి ముఖ్య నాయకులలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ గారి జయంతి వేడుకలు గుత్తి పట్టణంలోని లచ్చున్ పల్లి రోడ్డులోని మునిసిపల్ ఆఫీస్ సమీపంలో ఉన్నటువంటి నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహం దగ్గర రేపు ఉదయం 8:15 నిమిషాలకు నిర్వహించడం జరుగుచున్నది. కావున ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనవలసినదిగా కోరడమైనది. ఇట్లు :-భగత్ సింగ్ బోస్ ఫెడరేషన్ గుత్తి .జగన్ మోహన్ రెడ్డి : 99634 96340 నాగేంద్ర: 94929 24414 నిజాముద్దీన్: 9849535768

## దేవాలయాల భద్రతపై ఎస్పీ సమీక్ష

### ప్రతి ఆలయంలో సీసీ కెమెరాలు తప్పనిసరి

### విలువైన ఆభరణాలు లాకర్లలో భద్రపరచాలి : జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్



**బాపట్ల, జనవరి 22 :**జిల్లాలోని దేవాలయాల భద్రతను మరింత పటిష్టం చేయాలని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్ ఆదేశించారు. దేవాదాయ శాఖ పరిధిలో ఉన్న దేవాలయాలతో పాటు ప్రైవేట్ ఆలయాల్లోనూ తక్షణమే భద్రతా చర్యలు అమలు చేయాలని సూచించారు. ఈ మేరకు గురువారం బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో దేవాదాయ శాఖ అధికారులు, ఆలయ కార్యవర్గ సభ్యులు మరియు పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, జిల్లాలో దేవాదాయ శాఖ పరిధిలో 1,039 దేవాలయాలు ఉన్నాయని, వీటన్నింటిలో భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఆలయంలో ప్రవేశ ద్వారాలు, ప్రాంగణం, హుండీల వద్ద సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని, రాత్రి వేళల్లోనూ స్పష్టంగా పనిచేసే విధంగా మోషన్ సెన్సార్ సౌకర్యం కలిగి ఉండాలని సూచించారు. సీసీ కెమెరాలకు కనీసం 90 రోజుల బ్యాకప్ ఉండేలా చూసుకోవాలని, ఈవోలు మరియు కార్యవర్గ సభ్యులు మొబైల్ ద్వారా పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు.దేవతామూర్తులకు అలంకరణ కోసం ఉపయోగించే బంగారు ఆభరణాలు, విలువైన వస్తువులను కార్యక్రమాల అనంతరం సురక్షితమైన లాకర్లలో భద్రపరచాలని ఎస్పీ ఆదేశించారు. హుండీలను కాంక్రీట్?తో బలంగా ఏర్పాటు చేయాలని, హుండీ ఆదాయాన్ని క్రమం తప్పకుండా లెక్కించి బ్యాంకులో జమ చేయాలని సూచించారు. ప్రతి దేవాలయానికి ప్రత్యేక బ్యాంకు ఖాతా నిర్వహించడం ద్వారా దొంగతనాలను నివారించవచ్చని తెలిపారు.అలాగే ఆలయ ప్రాంగణాల్లో గ్రిల్స్ ఏర్పాటు చేయాలని, పెద్ద దేవాలయాల్లో కాపలాదారులను నియమించాలని సూచించారు. దేవాదాయ శాఖ అధికారులు, ఆలయ కార్యవర్గాలు మరియు స్థానిక పోలీస్ సిబ్బంది సమన్వయంతో పనిచేస్తే దేవాలయాల్లో భద్రత మరింత మెరుగవుతుందని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఎస్పీ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారితో పాటు జిల్లా దేవాదాయ శాఖ అధికారి జె.సూర్యప్రకాష్ రావు, బాపట్ల, చీరాల, రేపల్లె, సీసీఎస్ డీఎస్పీలు జి.రామాంజనేయులు, ఎండి.మోయిన్, ఏ. శ్రీనివాసరావు, పి.జగదీష్ నాయక్, ఎస్బి ఇన్స్పెక్టర్ జి.నారాయణ, ఇతర పోలీస్ అధికారులు, జిల్లాలోని దేవాదాయ శాఖ అధికారులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు

## వైద్య ఆరోగ్య శాఖ కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్‌కు ఎమ్మెల్యేను కోరిన ఆదివాసి సంఘం

### అసెంబ్లీలో మాట్లాడతానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే శిరీష దేవి



**కూనవరం, జనవరి 22 (ప్రజాజ్యోతి):**వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని కోరుతూ ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉద్యోగులు రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవిని కలిశారు.ఈ సందర్భంగా తమ సమస్యలను వివరిస్తూ వినతిపత్రాన్ని ఎమ్మెల్యేకి అందజేశారు.ఉద్యోగులు మాట్లాడుతూ డీఎస్సీ ద్వారా మెరిట్, రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించి తమను ఎంపిక చేసి, రెగ్యులర్ పోస్టుల స్థానంలో కాంట్రాక్ట్ ఉద్యోగులుగా నియమించారని తెలిపారు. అప్పటి నుంచి సుమారు 10 సంవత్సరాలు గడిచినా ఇప్పటివరకు రెగ్యులర్ చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్కువ జీతాలతో కుటుంబాలను పోషించాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఆర్థికంగా తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వివరించారు.వయస్సు పరంగా చాలామంది 45 సంవత్సరాలు దాటుతున్నారని, ఇంకా రెగ్యులరైజేషన్ జరగకపోతే తమ భవిష్యత్తు ఏంటని ప్రశ్నించారు. అత్యవసర విభాగాల్లో కీలక సేవలు అందిస్తున్నప్పటికీ తమ సమస్యలను పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వైద్య ఆరోగ్య శాఖ కాంట్రాక్ట్ ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయించేలా అసెంబ్లీలో ఈ అంశాన్ని ప్రస్తావించి, ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని ఎమ్మెల్యేను కోరారు.వారి సమస్యలను శ్రద్ధగా విన్న ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి సానుకూలంగా స్పందించారు.తన తరఫున అసెంబ్లీలో ఈ విషయాన్ని లేవనెత్తి, సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అలాగే వివిధ ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న శానిటేషన్ సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను కూడా ఉద్యోగులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వాటి పరిష్కారానికి కూడా తగిన ప్రయత్నాలు చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు తుష్టి జోగారావు, పి. దేవి లక్ష్మీ ప్రసన్న కుమారి, కె. రాజేశ్వరి, వై. అనసూర్య, పి. రాజమణి, కె. జోగారావు, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కూనవరం మండలంలో ఎమ్మెల్యే శిరీషదేవి విస్తృత పర్యటన





### పోలవరం ప్యాకేజీపై కీలక హామీ

**కూనవరం,జనవరి 22, ప్రజాజ్యోతి:** రంపచోడవరం ఎమ్మెల్యే,రాష్ట్ర ఎస్టీ సంక్షేమ చైర్?పర్సన్ మిరియాల శిరీషదేవి గురువారం కూనవరం మండలంలో విస్తృతంగా పర్యటించారు.ఈ సందర్భంగా పలు గ్రామాల్లో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనాలను ప్రారంభించడంతో పాటు, ప్రమాదాల్లో మృతి చెందిన వారి కుటుంబాలను పరామర్శించారు.ఎమ్మెల్యే శిరీషదేవి తొలుత కూనవరం మండలంలోని కూటూరు గ్రామపంచాయతీలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని ప్రారంభించారు.అనంతరం చినార్కూరు,కొండ్రాజుపేట, కూనవరం, కూనవరం మేజర్ పంచాయతీలలో గ్రామ సచివాలయ భవనాలను ప్రారంభించారు.ఈ పర్యటనలో భాగంగా ముల్లూరు గ్రామంలో ప్రమాదవశాత్తూ మృతి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అచ్చే సత్యనారాయణ కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించి ధైర్యం చెప్పారు.అలాగే ఆర్కుర్ గ్రామంలో ప్రమాదానికి గురైన బూత్ ఇన్?చార్జి రామును పరామర్శించారు.జగ్గవరం పంచాయతీలో మృతి చెందిన కుంజ వీరబాబు కుటుంబ సభ్యులను కూడా పరామర్శించి తన సానుభూతిని తెలిపారు.తదుపరి కూనవరం పంచాయతీ పరిధిలోని టేకుల బోరు గ్రామంలో సినిమా హాల్ సమీపంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ఎమ్మెల్యే పాల్గొని ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.సభలో పోలవరం ప్రాజెక్టు సమస్యలపై ప్రజలు, నాయకులు ప్రశ్నించగా,ఎమ్మెల్యే శిరీషదేవి స్పందిస్తూ"పోలవరం ప్రాజెక్టు వల్ల మునిగే అన్ని గ్రామాల్లో 18 సంవత్సరాలు నిండిన యువతీ,యువకులందరికీ ప్యాకేజీ వచ్చేలా సీఎం చంద్రబాబు నాయుడుతో మాట్లాడి న్యాయం చేస్తాను. కూటమి ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది. ఎవరూ ఆందోళన చెందవద్దు" అని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా మర్రిగూడెం పంచాయతీలో శ్రీమంతుల సతీష్ ఆధ్వర్యంలో, అలాగే కొండ్రాజుపేట పంచాయతీ ,శబరి కొత్తగూడెం గ్రామం నుంచి వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు కూటమి ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై తెలుగుదేశం పార్టీలో చేరారు. ఎమ్మెల్యే శిరీషదేవి వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అబ్జర్వర్ కొల్లుబోయిన శ్రీనివాస్ యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు ఎడవల్లి భాస్కర్ రావు, ప్రధాన కార్యదర్శి పోడియం అప్పారావు, మాజీ ఎంపీ సోడే రామయ్య, మహిళా అధ్యక్షురాలు సోడే ధనలక్ష్మి, తెలుగు రైతు అధ్యక్షులు ఇంటి భాస్కరరావు, బీసీ సెల్ అధ్యక్షులు ముప్పెన బోయిన నాగరాజు, ఎస్టీ సెల్ అధ్యక్షులు బర్ల నాగరాజుతో పాటు పలువురు సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ పర్యటనలో సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# విద్యార్థుల భద్రత, సంక్షేమంపై కలెక్టర్ ఫోకస్

**బాపట్ల జనవరి 22 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)...** విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వ ప్రథమ లక్ష్యమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ తెలిపారు. బాపట్ల పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం పక్కన ఉన్న ప్రభుత్వ ఎస్సీ సంక్షేమ బాలికల వసతి గృహం, సమీకృత ఎస్టీ బాలికల వసతి గృహాలను ఆయన గురువారం మధ్యాహ్నం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ముందుగా ఎస్సీ సంక్షేమ బాలికల వసతి గృహాన్ని పరిశీలించిన కలెక్టర్, వసతి సౌకర్యాలు, వంటగది, భోజనశాల, మరుగుదొడ్లు, ఆర్వో ప్లాంట్, నీటి పైపులైన్ల నిర్వహణను పరిశీలించారు. 100 మంది విద్యార్థినీల సామర్థ్యం ఉన్న వసతి గృహంలో ప్రస్తుతం 78 మంది మాత్రమే ఉండడంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినీలకు ప్రభుత్వం కేటాయించిన క్రీడా కిట్లు, ఆట వస్తువులు, ఏకరూప దుస్తులు, దుప్పట్లు, బెడ్ షీట్ల పంపిణీపై వసతి గృహ సంక్షేమ అధికారి డి. రాహేలును ప్రశ్నించారు. భోజనం తయారీకి ఉపయోగిస్తున్న బియ్యం, కూరగాయలు, నిత్యవసర వస్తువుల నాణ్యతను కూడా పరిశీలించారు. అనంతరం సమీకృత ఎస్టీ బాలికల సంక్షేమ వసతి గృహాన్ని తనిఖీ చేసిన కలెక్టర్, అపరిశుభ్ర పరిస్థితులపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. 108 మంది సామర్థ్యం ఉన్న వసతి గృహంలో కేవలం 60 మంది విద్యార్థినీలు మాత్రమే ఉండడంపై ఆరా తీశారు. చిన్నారులు నివసించే వసతి గృహాన్ని ఇలా నిర్లక్ష్యంగా ఉంచడంపై సిబ్బందిని నిలదీశారు. భోజనశాల కిటికీలకు తుప్పు పట్టడం, వాడని బంకర్ కాట్లు నిర్లక్ష్యంగా ఉండడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా, విద్యార్థులకు రుచికరమైన



ఆహారం అందుతోందా అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినీలకు మంజూరైన కాస్మోటిక్స్, నిత్యవసర సరుకులను పరిశీలించారు. వసతి గృహానికి ప్రహరీ గోడ అవసరమని, ట్యూటర్ నియామకం, దోమల నివారణకు మెష్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వసతి గృహ సంక్షేమ అధికారులు విధుల పట్ల నిర్లిప్తంగా ఉండరాదని హెచ్చరించారు.కలెక్టర్ ఆకస్మిక తనిఖీ సమాచారం అందుకున్న ఆర్డిఓ పి. గ్లోరియా, ఎస్సీ సంక్షేమ సాధికారత జిల్లా ఇన్?చార్జి అధికారి కె. సత్యనారాయణ, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి అబ్బులు, మున్సిపల్ కమిషనర్ రఘునాథ రెడ్డి, తహసిల్దార్ సలీమా అక్కడికి చేరుకున్నారు.

# వైభవంగా శ్రీ దుర్గా సమేత మల్లేశ్వర స్వామి దేవస్థానం 21,వ వార్షికోత్సవం వేడుకలు

### 2, రోజులపాటు కనకదుర్గమ్మ ఆలయ వార్షికోత్సవ వేడుకలు

**బద్వేల్ జనవరి 22 (ప్రజా జ్యోతి న్యూస్)....** బద్వేల్ పట్టణంలోని పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో వెలిసిన శ్రీ దుర్గా సమేత మల్లేశ్వర స్వామి దేవస్థానం 21,వ వార్షికోత్సవ వేడుకలను ఈనెల 23,తేది శుక్రవారం నుండి శనివారం వరకు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని సబ్ జైల్ సూపర్డెంట్ శ్రీహరి, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, పద్మావతి మెడికల్ స్టోర్ దర్శి సుబ్బరాజా,పూరిబిశీడి మనోహర్ రెడ్డి, అశోక్ రెడ్డి, బిరం రవి శంకర్ రెడ్డి, వడ్లపూడి నాగభూషణం తోపాటు పలువురు కమిటీ సభ్యులు తెలిపారు,ఈ సందర్భంగా గురువారం సాయంత్రం వార్త విలేకరితో పలువురు కమిటీ సభ్యులు మాట్లాడుతూ బద్వేల్ పట్టణం పోలీస్ స్టేషన్ సబ్ జైల్ ఆవరణంలో వెలిసిన శ్రీ శ్రీ కనకదుర్గమ్మ దేవి ఆలయం 21,వ వార్షికకోత్సవ వేడుకలను శ్రీ విశ్వాస నామ సంవత్సర మాఘ శుక్ల పంచమి శుక్రవారం నుండి శనివారం వరకు రెండు రోజులు పాటు వైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు, మొదటిరోజు శుక్రవారం సాయంత్రం 4:30 నుండి బద్వేల్ టౌన్ నెల్లూరు రోడ్ అయ్యప్ప దేవస్థానం నుండి 108 కలిశాలతో శోభాయాత్రను నిర్వహించడం జరుగుతుందన్నారు, అలాగే శనివారం తెల్లవారుజామున నాలుగు గంటలకు సుప్రభాత సేవ తదుపరి శ్రీ దుర్గా మాతకు 108 కలశాలతో 9 నదుల జ్వాలాలతో పంచామృతాలతో బంగారు, వెండి పుష్పాలతో ప్రత్యేక అభిషేకం ఉదయం 6, గంటలకు మహాన్యాస



పూర్వక ఏకాదశి రుద్రాభిషేకం 9 గంటల నుండి చండీ హోమం, మహా మంగళహారతి ఆశీర్వచనం కలదు అన్నారు, అనంతరం సాయంత్రం 6 గంటలకు అమ్మవారికి ప్రీతికరమైన 21 రకాల పుష్పాలతో అత్యంత వైభవంగా వివిధ రకాల ప్రత్యేక పుష్పాలతో పుష్పయాగం కార్యక్రమాన్ని కనుల పండగగా నిర్వహించడం జరుగుతుందన్నారు, మధ్యాహ్నం 12 గంటలకు భక్తులకు అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు, కావున పట్టణ పరిసర ప్రాంత భక్తాదులందరూ విరివిరిగా అమ్మవారి వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ సభ్యులు పలువురికి ఆహ్వానం పలికారు. ఉత్సవాలుకు సహకరించిన దాతలకు ఆలయ కమిటీ సభ్యులు పలువురికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.


# బిజినెస్

## భారత్‌తో త్వరలోనే భారీ వాణిజ్య ఒప్పందం



స్విట్జర్లాండ్‌లోని దావోస్ వేదికగా జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్‌- 2026 సదస్సు లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పాల్గొన్నారు. ఈ నేపథ్యంలోనే ఆయన భారత్‌-అమెరికా మధ్య జరగబోయే వాణిజ్య ఒప్పందం, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వాన్ని ప్రశంసిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. మోదీపై తనకు అపారమైన గౌరవం ఉందన్నారు. ఆయన తనకు మంచి స్నేహితుడు మాత్రమే కాదు, ఒక అద్భుతమైన నాయకుడని కితాబిచ్చారు. ఇరు దేశాల మధ్య ఉన్న సంబంధాలు మోదీ నాయకత్వంలో మరింత బలోపేతం అయ్యాయని ఆయన పేర్కొన్నారు. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న భారత్‌-అమెరికా వాణిజ్య ఒప్పందం (౧తీజీటవ ఆవజీశ్రీ) గురించి ట్రంప్ ఆశాభావం వ్యక్తం చేశారు. తాము భారత్‌తో ఒక అద్భుతమైన ఒప్పందాన్ని కుదుర్చుకోబోతున్నాం. దీనిపై చర్చలు తుది దశకు చేరుకున్నాయని అన్నారు. ఈ ఒప్పందం ఇరు దేశాల ఆర్థిక వ్యవస్థలకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తుందని కామెంట్ చేశారు. ప్రపంచ దేశాలతో వాణిజ్యపరమైన సవాళ్లు ఉన్నప్పటికీ, భారత్‌ను అమెరికా ఒక నమ్మకమైన మరియు వ్యూహాత్మక భాగస్వామిగా చూస్తోందని ట్రంప్ స్పష్టం చేశారు. 2030 నాటికి ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 500 బిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యంగా ఈ కొత్త ఒప్పందం ఉండబోతోందని సమాచారం. కాగా, గతంలో కొన్ని సుంకాల (౧జీతీతిటటబ) విషయంలో విభేదాలు వచ్చినప్పటికీ, ట్రంప్ తాజా వ్యాఖ్యలతో ఆ అడ్డంకులు తొలగిపోయి, త్వరలోనే చారిత్రాత్మక వాణిజ్య ఒప్పందం కుదిరే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## డాక్టర్ రెడ్డీస్ లాభం రూ.1,210 కోట్లు




డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీస్ ఏకీకృత ఖాతాల ప్రకారం ఈ ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో రూ.8,726.8 కోట్ల ఆదాయం, రూ.1,210 కోట్ల నికర లాభం ఆర్జించింది. ఈపీఎస్ రూ.14.53గా నమోదైంది. 2024-25 ఇదే కాలంలో ఆదాయం రూ.8,358.6 కోట్లు, నికర లాభం రూ.1,413 కోట్లుగా ఉన్నాయి. దీంతో పోలిస్తే ఈసారి ఆదాయం 4.4 శాతం పెరిగింది. నికర లాభం 14 శాతం క్షీణించింది. బ్రాండెడ్ ఔషధాల మార్కెట్లో బలమైన వృద్ధి నమోదైనప్పటికీ, అమెరికాలో లెనాలిడోమైడ్ విక్రయాలు తగ్గడం, కొత్త లేబర్ కోడ్ నిబంధనల వల్ల ఏర్పడిన అదనపు ఖర్చుల కారణంగా నికర లాభంలో క్షీణత నమోదైనట్లు కంపెనీ పేర్కొంది. '2025-26 మూడో త్రైమాసికంలో మా వృద్ధికి బ్రాండెడ్ వ్యాపారాల్లో కొనసాగుతున్న జోరు అనుకూలంగా నిలిచింది. విదేశీ మారక ద్రవ్య విలువలు మద్దతుగా నిలిచాయి. ఇది లెనాలిడోమైడ్ విక్రయాల తగ్గుదల ప్రభావాన్ని భర్తీ చేసింది. మా వాటాదారులకు దీర్ఘకాలిక విలువను సృష్టించేందుకు మా భవిష్యత్తు వ్యూహాలను అమలు చేయడం, కార్యాచరణ సామర్థ్యాన్ని పెంచుకోవడంపై దృష్టి సారించాం' అని ఫలితాల సందర్భంగా డాక్టర్ రెడ్డీస్ సహ ఛైర్మన్, ఎండీ జీవీ ప్రసాద్ అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం ఏప్రిల్‌-డిసెంబరు మధ్య కాలంలో డాక్టర్ రెడ్డీస్ రూ.26,077 కోట్ల ఆదాయంపై రూ.4,065 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. 2024-25 ఇదే 9 నెలల కాలంలో ఆదాయం రూ.24,047 కోట్లు, నికర లాభం రూ.4,060 కోట్లుగా ఉంది.

# సామాన్యుల కోసం ఎస్బీఐలో బెస్ట్ పొదుపు స్కీమ్




రోజు వారీ కూలీలు, నిర్మాణ రంగంలోని కార్మికులు రోజంతా కష్టపడి వచ్చిన కొద్ది డబ్బుతో తమ కుటుంబాన్ని పోషించుకుంటారు. వారు పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెట్టడం అసాధ్యమనే చెప్పాలి.దీంతో కూలీ డబ్బుల్లోంచి కొంత తీసి ఇంట్లో దాచుకుంటుంటారు. అయితే ఇంట్లో దాయడం వల్ల దొంగతనం జరగడం, ఎలుకల బెడత వంటివి ఉంటాయి. అలాంటి సామాన్య ప్రజలు చిన్న మొత్తాల్లో పొదుపు చేసుకునేందుకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) అద్భుతమైన పొదుపు పథకం అందిస్తోంది. పొదుపు ఖాతాను మించిన వడ్డీ రేటు ఆఫర్ చేస్తోంది. అదే ఎస్‌బీఐ రికరింగ్ డిపాజిట్ స్కీమ్. నిర్ణీత కాలానికి చిన్న మొత్తాల్లో పొదుపు చేసుకునేందుకు ఈ రికరింగ్ డిపాజిట్ స్కీమ్ అవకాశం కల్పిస్తుంది. తమ ఆర్థిక లక్ష్యాన్ని చేరుకునేందుకు చేయూతనిస్తుంది. ఈస్కీమ్ కనీస మెచ్యూరిటీ కాలం 12 నెలలు. గరిష్ఠంగా 120 నెలలు (5 సంవత్సరాలు) పొదుపు చేసేందుకు అవకాశం ఉంటుంది. దేశంలోని అన్ని ఎస్‌బీఐ బ్యాంకు బ్రాంచీల్లో ఈ రికరింగ్ డిపాజిట్ స్కీమ్ అందుబాటులో ఉంటుంది.నెలవారీ కనీస డిపాజిట్ రూ.100 మాత్రమే. ఆ తర్వాత ఎంత మొత్తమైనా పొదుపు చేసుకోవచ్చు. అయితే, ప్రతి నెలా టైమ్‌కి డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. గడువులోగా డబ్బులు కట్టకపోతే పెనాల్టీ ఉంటుంది. వరుసగా ఆరు నెలలు డిపాజిట్ చేయకపోతే అకౌంట్ మూసేస్తారు. ఖాతాదారుకు అందులోని డబ్బులను తిరిగి ఇచ్చేస్తారు.
ఎస్‌బీఐ రికరింగ్ డిపాజిట్ స్కీమ్‌లో నెలకు రూ.100 లేదా రూ.500 చొప్పున పొదుపు చేయాలని మీరు అనుకుంటే ఆర్‌డీ ఖాతా తెరవాల్సి ఉంటుంది.మీరు 5 సంవత్సరాల మెచ్యూరిటీ వ్యవధి ఎంచుకుంటే అప్పుడు వడ్డీ రేటు 6.50 శాతం ఉంటుంది. 60 ఏళ్ల వయసు దాటిన సీనియర్ సిటిజన్లు అయితే వడ్డీ రేటు 7 శాతంగా ఉంటుంది. 5 సంవత్సరాల తర్వాత ఎంత వస్తుందో ఆన్‌లైన్ కాలిక్యులేటర్ ద్వారా ముందే లెక్కగట్టవచ్చు. నెలకు రూ.100 చొప్పున పొదుపు చేసిన వారికి 5 ఏళ్ల తర్వాత మీ డిపాజిట్ మొత్తం రూ.6 వేలు అవుతుంది. దానిపై వడ్డీ రూ.1,106 వస్తుంది. అంటే అసలు వడ్డీ కలిపి మొత్తం రూ.7,106 వస్తాయి. ఇక నెలకు రూ.500 చొప్పున పొదుపు చేశారు అనుకుందాం. 5 సంవత్సరాల తర్వాత మీ డిపాజిట్ మొత్తం రూ.30 వేలు అవుతుంది. వడ్డీ రూ.5,528 వస్తుంది. మొత్తంగా అసలు, వడ్డీ కలిపి రూ. 35,528 వస్తాయి. అదే నెలకు రూ.1000 జమ చేస్తే చేతికి అసలు, వడ్డీ కలిపి రూ.71,057 వరకు లభిస్తాయి. సీనియర్ సిటిజన్లు అయితే 7 శాతం వడ్డీ లభిస్తుంది.

## వరుస షాకులిచ్చి.. భారీగా పడిపోయిన బంగారం ధరలు!




బ్రేకుల్లేకుండా దూసుకెళ్లిన బంగారం ధరలు నేడు శాంతించాయి. గత మూడ్రోజులుగా వరుస షాకులు తిన్న మహిళలకు నేడు కాస్త ఊరట లభించింది. ఇక ఇంట్లో ఏ శుభకార్యం జరిగినా మహిళలు బంగారు అభరణాలు ధరిస్తారు. ముఖ్యంగా మన తెలుగు రాష్ట్రాల్లోని మహిళలందరూ బంగారానికి ఎక్కువగా ప్రాధాన్యత ఇస్తారు. అనేక రకాల డిజైన్లతో లక్షల్లో విలువ చేసే కమ్మలు, నెక్లెస్లు, బ్యాంగిల్స్ వంటివి కొనుగోలు చేస్తుంటారు. ఆడవాళ్లకు ప్రతిరోజూ షాపింగ్ చేసిన బోర్ కొట్టదనడంలో ఎటువంటి సందేహం లేదని చెప్పవచ్చు. కాగా గోల్డ్ రేట్లు ఎప్పుడెప్పుడు తగ్గుతాయా? అంటూ మహిళలు వేయి కళ్లతో ఎదురుచూస్తుంటారు. కాస్త పసిడి ధరలు తగ్గుముఖం పట్టగానే బంగారం షాపుల్లో ఎగబడుతారు. అయితే ఇటీవల బంగారం ధరల్లో హెచ్చుతగ్గులు జరుగుతోన్న విషయం తెలిసిందే. ఈ రేట్లతో మహిళల్లో ఓసారి ఉత్సాహం నెలకొనగా... మరోసారి నిరాశకు గురవుతుంటారు. ముఖ్యంగా ఈ మధ్య కాలంలో బంగారం రేట్లు భారీగా పెరుగుతున్నాయి. కొంచెం తగ్గగానే డబుల్, త్రిబుల్ ధర పెరుగుతుంది. ఇవాళ గోల్డ్ ప్రియులకు కాస్త ఊరట లభించింది. నిన్న 22 క్యారెట్లు.. 10 గ్రాముల బంగారం రూ.1,43,550 ఉండగా.. నేడు రూ. 2,100 తగ్గి రూ. 1, 41, 450గా ఉంది. ఇక నిన్న 24 క్యారెట్లు 10 గ్రాముల బంగారం ధర రూ.1,56,600 గా ఉంది. నేడు రూ.2,290 తగ్గి రూ.1,54, 310 గా ఉంది. కాగా ఈ నేపథ్యంలో నిన్నటి ధరతో పోలిస్తే ఇవాళ పసిడి ధరల్లో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి.

# మా తుది నిర్ణయం ఇదే బంగ్లాదేశ్ సంచలన ప్రకటన




బంగ్లాదేశ్ పంతం వీడలేదు. భారత్‌లో టీ20 ప్రపంచకప్‌-2026 ఆడే విషయమై తమ వైఖరిలో ఎలాంటి మార్పు లేదని మరోసారి పునరుద్ఘాటించింది. అయితే, అంతర్జాతీయ క్రికెట్ మండలి తమ విషయంలో న్యాయంగా వ్యవహరిస్తుందనే నమ్మకం ఉందని తెలిపింది.
శ్రీలంకకు మార్చాలని కాగా భారత్‌- బంగ్లాదేశ్ మధ్య రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో భద్రతా కారణాలు సాకుగా చూపుతూ.. బంగ్లాదేశ్ తమ ప్లేయర్లను భారత్‌కు పంపడానికి నిరాకరిస్తోంది. భారత్‌కు బదులు తమ మ్యాచ్‌ల వేదికలను శ్రీలంకకు మార్చాలని ఐసీసీకి విజ్ఞప్తి చేసింది. అయితే, బంగ్లాదేశ్ చెప్పినట్లు భారత్‌లో బంగ్లాదేశ్ ఆటగాళ్లు, ఇతర సిబ్బందికి వచ్చిన ముప్పేమీ లేదని ఐసీసీ బుధవారం స్పష్టం చేసింది.
కుండబద్దలు బద్దలు కొట్టిన ఐసీసీ
మరో 24 గంటల సమయం ఇస్తున్నామని.. ఒకవేళ వరల్డ్‌కప్ నుంచి బంగ్లాదేశ్ వైదొలగానుకుంటే.. ఆ జట్టు స్థానంలో స్కాట్లాండ్‌ను ఆడిస్తామని ఐసీసీ కుండబద్దలు కొట్టింది. ఈ నేపథ్యంలో గురువారం బంగ్లా క్రికెట్ బోర్డు అధ్యక్షుడు అమినుల్ ఇస్లాం స్పందిస్తూ.. తమ ప్రభుత్వంతో చర్చించిన తర్వాతే తుది నిర్ణయం వెలువడుతుందని పేర్కొన్నాడు.
తాజా సమాచారం ప్రకారం.. భారత్‌లో టీ20 ప్రపంచకప్‌-2026 మ్యాచ్‌లు ఆడవద్దని బంగ్లాదేశ్ నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. బంగ్లా జాతీయ జట్టు ఆటగాళ్లు, దేశ క్రీడా, యువజన శాఖ మంత్రి ఆసిఫ్ నజ్రుల్‌తో సమావేశం అనంతరం బోర్డు తమ వైఖరిని వెల్లడించింది.


### నమ్మకాన్ని కోల్పోవడం లేదు

ఈ మేరకు మీడియా సమావేశంలో నజ్రుల్ మాట్లాడుతూ.. "ప్రపంచకప్ టోర్నీకి అర్హత సాధించేందుకు మా క్రికెటర్లు ఎంతగానో కష్టపడ్డారు. అయితే, ఇండియాలో మా భద్రతపై అనుమానాలు అలాగే ఉన్నాయి. ఏవో కొన్ని పరిశీలన (ఐసీసీ)లు చేసి ముప్పు లేదనే నిర్ణయానికి రాకూడదు. ఇప్పటికీ మేము నమ్మకాన్ని కోల్పోవడం లేదు. టోర్నీకి మా జట్టు సిద్ధంగా ఉంది. ఐసీసీ మా అభ్యర్థనను మన్నించి.. న్యాయమైన నిర్ణయం తీసుకుంటుందని ఆశిస్తున్నాం. మమ్మల్ని శ్రీలంకలో ఆడేందుకు అనుమతిస్తారని ఆశాభావంతో ఉన్నాము" అని పేర్కొన్నాడు.

### కచ్చితంగా ఐసీసీ వైఫల్యమే

ఇక బీసీబీ అధ్యక్షుడు అమినుల్ ఇస్లాం మాట్లాడుతూ.. "మేము ఐసీసీతో మరోసారి చర్చలు జరుపుతాము. వరల్డ్‌కప్‌లో ఆడాలని మాకు ఉంది. కానీ భారత్‌లో మాత్రం ఆడబోము. ఈ విషయంపై పోరాటం చేస్తాం. ఐసీసీ బోర్డు మీటింగ్‌లో కొన్ని షాకింగ్ నిర్ణయాలు తీసుకున్నారు. ఐపీఎల్ నుంచి ముస్తాఫిజుర్ తొలగింపు విషయం చిన్నదేమీ కాదు. మా మ్యాచ్‌ల విషయంలో బీసీసీఐదే తుది నిర్ణయం అన్నట్లుగా వ్యవహారం ఉంది. భారత్‌లో ఆడలేమని అంటే మా అభ్యర్థనను ఐసీసీ తిరస్కరించింది. క్రికెట్‌కు రోజురోజుకీ ఆదరణ పెరుగుతోంది. ఒలింపిక్స్ వరకు ఈ క్రీడ వెళ్లింది. కానీ మేము మాత్రం ఇక్కడే ఉండిపోయాము. ఇది కచ్చితంగా ఐసీసీ వైఫల్యమే" అంటూ సంచలన వ్యాఖ్యలు చేశాడు.

## వివాదాస్పదంగా ప్రోమో వీడియో.. రెచ్చగొడుతున్న పాక్ క్రికెట్ బోర్డు



ముంబై: పాకిస్థాన్ క్రికెట్ బోర్డు పోస్టు చేసిన ఓ ప్రోమో వీడియో వివాదాస్పదంగా మారింది. వరల్డ్‌కప్ ప్రిపరేషన్‌లో భాగంగా ఆస్ట్రేలియా జట్టు పాక్‌లో పర్యటించనున్నది. ఈ నేపథ్యంలో ఆ రెండు జట్ల మధ్య మూడు టీ20 మ్యాచ్‌లు జరగనున్నాయి. అయితే ఆ సిరీస్‌ను ప్రమోట్ చేసేందుకు పాక్ క్రికెట్ బోర్డు ఓ ప్రోమో వీడియోను పోస్టు చేసింది. ఆ వీడియోలో చివరి సీన్లు వివాదాస్పదంగా ఉన్నాయి. ఆసీస్‌తో సిరీస్ సందర్భంగా ఆ దేశ అభిమాని ఒకరు పాక్‌కు వెళ్తారు. ఆ తర్వాత ఓ కారులో అతను మ్యాచ్ చూసేందుకు వెళ్తాడు. కారు దిగిన తర్వాత ఆ ఆస్ట్రేలియా అభిమాని డ్రైవర్‌కు హ్యాండ్‌షేక్ ఇవ్వకుండానే ముందుకు కదిలిపోతాడు. షేక్‌హ్యాండ్ ఇవ్వడం మరిచిపోయావా, బహుశా పొరుగు దేశం వద్దే ఆగిపోయినట్లు ఉన్నావని ఆ టూరిస్టుతో డ్రైవర్ అంటాడు. ఆ వీడియోలో పాక్ ప్లేయర్ ఆఘా గఆతిథ్యం గురించి వివరిస్తాడు. ఇండియాను టార్గెట్ చేస్తూ ఆ ప్రోమో వీడియోను రూపొందించినట్లు ఆరోపణలు వస్తున్నాయి. పెహల్గామ్ దాడి తర్వాత ఇండియా, పాక్ దేశాల మధ్య మ్యాచ్ జరిగిన సమయంలో ఇరు దేశాల కెప్టెన్లు కరాచలనం చేసుకోలేదు. ఆసియాకప్ టోర్నీలో కెప్టెన్ సూర్య పాక్ క్రికెటర్‌కు షేక్‌హ్యాండ్ ఇవ్వలేదు. దాదాపు మూడు సందర్భాల్లో రెండు దేశాల మధ్య ఈ పరిస్థితి ఎదురైంది. షేక్‌హ్యాండ్ ఇవ్వలేదని టోర్నీ నుంచి కూడా నిష్క్రమిస్తామని పాక్ హెచ్చరించిన విషయం తెలిసిందే. అయితే ప్రస్తుతం ఆసీస్‌తో సిరీస్ ఉన్న నేపథ్యంలో రూపొందించిన ప్రోమోలో పాక్ ఆ అంశాన్ని ఎత్తిచూపే ప్రయత్నం చేసింది. పాకిస్థాన్ రెచ్చగొట్టే రీతిలో వ్యవహరిస్తున్నట్లు ఆన్‌లైన్‌లో విమర్శలు వస్తున్నాయి.

# స్పోర్ట్స్

## టీ20 లీగ్ ఫ్రాంచైజీ యజమానిగా గ్లెన్ మాక్స్‌వెల్




టీ20 క్రికెట్‌లో పెద్ద సంఖ్యలో పుట్టుకొస్తున్న దేశవాళీ లీగ్‌లలో మరో కొత్త టోర్నీ చేరింది. 'యూరోపియన్ టీ20 ప్రీమియర్ లీగ్' (ఈటీపీఎల్) పేరుతో ఈ టోర్నమెంట్ జరగనుంది. ఈ టోర్నీ నిర్వహణ కోసం అంతర్జాతీయ క్రికెట్ మండలి (×జజ) అధికారికంగా ఆమోద ముద్ర వేసింది. 'రూల్స్ గ్లోబల్' అనే సంస్థతో కలిసి ఐర్లాండ్ క్రికెట్ బోర్డు ఈ లీగ్‌ను నిర్వహిస్తుంది.


### అభిషేక్ బచ్చన్ సైతం

ప్రముఖ బాలీవుడ్ నటుడు అభిషేక్ బచ్చన్‌తో పాటు పలువురు ఇతర వ్యాపారవేత్తలు 'రూల్స్ గ్లోబల్'లో భాగస్వాములుగా ఉన్నారు. లీగ్‌కు సంబంధించి ఇప్పటికే మూడు జట్ల కొనుగోలు పూర్తయింది. దిగ్గజ క్రికెటర్ స్టీవ్ వా ఆమ్‌స్టర్‌డామ్ ఫ్రాంచైజీకి యజమాని కాగా... మూడు ఒలింపిక్ పతకాలు, రెండుసార్లు ప్రపంచకప్‌లు గెలిచిన జట్లలో సభ్యుడైన ఆస్ట్రేలియా హాకీ దిగ్గజం జేమీ డ్వేయర్ కూడా స్టీవ్‌వాతో పాటు సహ యజమానిగా ఈ జట్టుతో చేతులు కలపడం విశేషం.


### యజమానిగా గ్లెన్ మ్యాక్స్‌వెల్

ఇక ఎడిన్‌బర్గ్ టీమ్‌ను న్యూజిలాండ్ మాజీ క్రికెటర్లు నాథన్ మెకల్లమ్, కైల్ మిల్స్ కలిసి సొంతం చేసుకున్నారు. బెల్‌ఫాస్ట్ టీమ్‌కు ఆస్ట్రేలియా స్టార్ క్రికెటర్ గ్లెన్ మ్యాక్స్‌వెల్ యజమానిగా వ్యవహరిస్తున్నాడు. ఈ ఏడాది ఆగస్టులో లీగ్ జరుగుతుంది. ఇటీవలి కాలంలో యూరోప్‌లో కూడా క్రికెట్ బాగా ప్రజాదరణ పొందుతున్న నేపథ్యంలో ఈటీపీఎల్ విజయవంతం అవుతుందని నిర్వాహకులు ఆశిస్తున్నారు.

# ఉస్తాద్ భగత్ సింగ్‌లో పవన్ కళ్యాణ్ హుక్ స్టెప్ ఫ్యాన్స్‌కు డబుల్ ట్రీట్!



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న అప్‌కమింగ్ మూవీ 'ఉస్తాద్ భగత్ సింగ్' చుట్టూ రోజుకో కొత్త అప్‌డేట్ హల్‌చల్ చేస్తోంది. శ్రీలీల, రాశీ ఖన్నా హీరోయిన్లుగా నటిస్తున్న ఈ సినిమాకు హరీశ్ శంకర్ దర్శకత్వం వహిస్తుండగా, మైత్రీ మూవీ మేకర్స్ భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. తాజా సమాచారం ప్రకారం పవన్ కళ్యాణ్ ఇప్పటికే తనకు సంబంధించిన షూటింగ్ పార్ట్‌ను పూర్తి చేసినట్లు ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు వేగంగా జరుగుతున్నాయట. మేకర్స్ ఈ సినిమాను ఏప్రిల్ 23 లేదా 24 తేదీల్లో థియేటర్లలోకి తీసుకురావాలని ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ రెండు డేట్స్‌లో ఒకటి మాత్రం ఫైనల్ అని అంటున్నారు. రిలీజ్ డేట్‌తో పాటు ఇప్పుడు మరో ఇంట్రెస్టింగ్ టాక్ పవన్ ఫ్యాన్స్‌ను మరింత ఉత్సాహపరుస్తోంది. ఇటీవల 'మన శంకర వర ప్రసాద్ గారు' సినిమాలో మెగాస్టార్ చిరంజీవి వేసిన హుక్ స్టెప్స్ ఎంతటి వైరల్ అయ్యాయో తెలిసిందే. చిన్నపిల్లల నుంచి పెద్దల వరకూ అందరూ ఆ స్టెప్స్‌కు ఫిదా అయిపోయారు. సోషల్ మీడియాలో రీల్స్, షార్ట్స్‌తో ఆ హుక్ స్టెప్ ట్రెండ్‌గా మారిపోయింది. ఇలాంటి హుక్ స్టెప్‌ను ఇప్పుడు పవన్ కళ్యాణ్‌తో కూడా చేయించేందుకు 'ఉస్తాద్ భగత్ సింగ్' టీమ్ ప్లాన్ చేస్తున్నట్లు టాక్. ఇందుకోసం ప్రత్యేకంగా ఓ సాంగ్‌ను రెడీ చేస్తున్నారట. దర్శకుడు హరీశ్ శంకర్, ఆస్కార్ అవార్డు విన్నర్ చంద్రబోస్, సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ కలిసి పవన్ కోసం స్పెషల్ హుక్ స్టెప్ సాంగ్‌ను డిజైన్ చేస్తున్నారని సమాచారం. తాజాగా హరీశ్ శంకర్, చంద్రబోస్ కలిసి ఉన్న ఫోటోలు కూడా బయటకు రావడంతో ఈ టాక్‌కు మరింత బలం చేకూరింది. ఈ వార్త నిజమైతే పవన్ కళ్యాణ్ స్టైల్‌లో హుక్ స్టెప్స్ థియేటర్లలో ఫ్యాన్స్‌ను ఊపేస్తాయనే చెప్పాలి. ఇప్పటికే పవన్ మాస్ ఇమేజ్‌కు తగ్గట్టుగా ఈ సినిమా ఉంటుందని అంచనాలు ఉండగా, ఇప్పుడు ఈ హుక్ స్టెప్ సాంగ్ ఫ్యాన్స్‌కు స్పెషల్ అట్రాక్షన్‌గా మారనుందని భావిస్తున్నారు. పవన్ డాన్స్ స్టెప్స్‌కు థియేటర్లు రచ్చరచ్చే అవుతాయని సోషల్ మీడియాలో అభిమానులు ఇప్పటి నుంచే కామెంట్స్ చేస్తున్నారు. మొత్తానికి 'ఉస్తాద్ భగత్ సింగ్' ఒక్కో అప్‌డేట్‌తో అంచనాలను మరింత పెంచేస్తోంది.






## 'డేవిడ్ రెడ్డి'తో స్ట్రాంగ్ రీఎంట్రీకి సిద్ధమైన మంచు మనోజ్.. రిపబ్లిక్ డేకు ఫస్ట్ లుక్ విడుదల!

మంచు మనోజ్ అభిమానులకు ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్న శుభవార్త అందింది. కొంతకాలంగా సినిమాలకు దూరంగా ఉన్న మనోజ్, ఇప్పుడు తన కొత్త సినిమాతో పవర్‌ఫుల్ రీఎంట్రీ ఇవ్వడానికి సిద్ధమవుతున్నారు. ఆయన నటిస్తున్న తాజా యాక్షన్ ఎంటర్‌టైనర్‌కు 'డేవిడ్ రెడ్డి' అనే ఇంటెన్స్ టైటిల్ ఖరారైంది. ఈ ప్రాజెక్ట్‌పై ఇప్పటికే ఇండస్ట్రీలో మంచి బజ్ ఏర్పడగా, తాజాగా మనోజ్ చేసిన ప్రకటన అభిమానుల్లో ఉత్సాహాన్ని మరింత పెంచింది. జనవరి 26, 2026న, రిపబ్లిక్ డే సందర్భంగా 'డేవిడ్ రెడ్డి' సినిమా ఫస్ట్ లుక్‌ను విడుదల చేయనున్నట్లు మనోజ్ సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. ఈ అప్‌డేట్‌తో ఆయన అభిమానులు ఆనందంలో మునిగిపోయారు. జాతీయ పండుగ రోజున ఫస్ట్ లుక్ రిలీజ్ చేయడం సినిమాకు ప్రత్యేక హైప్‌ను తీసుకువచ్చే అంశంగా మారింది. ఈ సినిమా మనోజ్ కెరీర్‌లో ఒక కీలక మలుపుగా నిలవబోతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇప్పటికే విడుదలైన ప్రీ-లుక్ పోస్టర్ సినిమాకి ఉన్న టోన్‌ను స్పష్టంగా చూపించింది. ముఖంపై రక్తంతో నిండిన గుడ్డ, కళ్లలో ఉగ్రతతో కనిపిస్తున్న మనోజ్ లుక్ చూసి ఇది పూర్తిస్థాయి మాస్, వైలెంట్ యాక్షన్ మూవీ అని అర్థమవుతోంది. ఇప్పటివరకు మనోజ్ చేసిన పాత్రలకు భిన్నంగా, ఈసారి మరింత రా అండ్ ఇంటెన్స్ క్యారెక్టర్‌లో కనిపించబోతున్నారని అభిమానులు అంచనా వేస్తున్నారు. పోస్టర్ నుంచే సినిమాపై అంచనాలు భారీగా పెరిగాయి. ఈ సినిమాకు హనుమ రెడ్డి యక్కంటి దర్శకత్వం వహిస్తుండగా, వెల్వెట్ సోల్ మోషన్ పిక్చర్స్ బ్యానర్‌పై మొటుకూరి భరత్, నల్లగంగుల వెంకట్ రెడ్డి నిర్మిస్తున్నారు. సాంకేతికంగా కూడా ఈ చిత్రం హై స్టాండర్డ్స్‌లో తెరకెక్కుతున్నట్లు సమాచారం. ముఖ్యంగా సంగీతం విషయానికి వస్తే, 'కేజీఎఫ్' సినిమాతో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన రవి బస్రూర్ ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నారు. ఆయన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ఈ మూవీకి మరింత బలాన్ని చేకూర్చనుందని అంచనా. మనోజ్ తన పోస్ట్‌లో "దీ=ఖూరూ జు=రూ దీజు+×చీూ" అనే క్యాప్షన్‌ను ఉపయోగించడం కూడా సినిమాపై ఆసక్తిని పెంచింది. ఈ ఒక్క లైన్‌తోనే 'డేవిడ్ రెడ్డి' ఎంత రఫ్, రియలిస్టిక్ యాక్షన్‌తో రూపొందుతోందో చెప్పేశారు. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, హ్యాష్‌ట్యాగ్స్ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతూ సినిమాపై హైప్‌ను నెక్స్ట్ లెవల్‌కు తీసుకెళ్లాయి. ఇప్పుడు అందరి చూపు జనవరి 26, 2026న విడుదలయ్యే ఫస్ట్ లుక్‌పైనే ఉంది.



# వాలెంటైన్స్ డే స్పెషల్.. బిగ్ స్క్రీన్‌పై చైతూ-సాయిపల్లవి లవ్ స్టోరీ

నాగ చైతన్య,సాయి పల్లవి జంటగా నటించిన చిత్రం 'లవ్‌స్టోరీ'. శేఖర్ కమ్ముల దర్శకత్వంలో వచ్చిన ఈ ప్రేమకథా చిత్రం బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్‌గా నిలిచింది. 2021లో ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు. ఈ చిత్రంలో చైతూ, సాయిపల్లవి నటనకు ఫ్యాన్స్ ఫిదా అయిపోయారు. ఈ సినిమా చైతూ కెరీర్‌లో బ్లాక్‌బస్టర్ టాక్‌ను సొంతం చేసుకుంది. తాజాగా ఈ లవ్ ఎంటర్‌టైనర్‌ను మరోసారి బిగ్ స్క్రీన్‌పైకి తీసుకొస్తున్నారు. ఈ ఏడాది వాలెంటైన్స్ డే సందర్భంగా థియేటర్లలో రీ రిలీజ్ చేస్తున్నారు. ఈ విషయాన్ని హీరో నాగచైతన్య ట్విటర్ ద్వారా వెల్లడించారు. నా హృదయానికి హత్తుకున్న సినిమా లవ్ స్టోరీ.. ఈ ఏడాది ఫిబ్రవరి 14న మరోసారి థియేటర్లలో సందడి చేయనుందని తెలిపారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ లవ్ స్టోరీ మూవీ పోస్టర్‌ను పంచుకున్నారు. ఇది చూసిన అక్కినేని అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. లవర్స్ డే రోజున థియేటర్లలో మరోసారి లవ్ స్టోరీ చూసేందుకు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

## పవన్ కల్యాణ్‌తో సినిమాపై క్లారిటీ.. త్వరలోనే 10వ మూవీ..



దర్శకుడిగా వరుస బ్లాక్‌బస్టర్లు కొడుతున్న అనిల్ రావిపూడి.. 10వ సినిమా ఎవరితో? అని ఇప్పటికే చర్చ మొదలైంది. కొంతకా లంగా మన శంకర వరప్రసాద్ విజయాన్ని ఆస్వాదిస్తున్న ఆయన తాజాగా తన నెక్స్ట్ సినిమాపై అప్‌డేట్ ఇచ్చాడు. చిరంజీవి, నయనతార ప్రధాన పాత్రలో నటించిన మన శంకరవర ప్రసాద్‌గారు మూవీ తాజాగా రూ.300 కోట్ల క్లబ్‌లో చేరింది.

**సరైన నిర్ణయం తీసుకోకపోతే**

ఈ సందర్భంగా అనిల్ రావిపూడి మాట్లాడుతూ.. ఇది నాకు కాస్త కష్టమైన సమయం. ఎందుకంటే సంక్రాంతికి వస్తున్నాం బ్లాక్‌బస్టర్ తర్వాత నేను చేసిన సినిమా ఒక ఎత్తయితే.. ఇప్పుడు రెండు భారీ హిట్స్ తర్వాత సినిమా అంటే కాస్త గందరగోళం ఏర్పడే అవకాశం ఉంది. ఏం చేయాలి? ఎలా చేయాలి? అనే ఆలోచనలు ఎక్కువైపోతాయి. ఇప్పుడు సరైన నిర్ణయం తీసుకోకపోతే దారి తప్పిపోతాం. అందుకే పదిరోజులు గ్యాప్ ఇచ్చాను. తాజాగా వైజాగ్ టూర్‌లో ఒక ఆలోచన వచ్చింది. ఈసారి టైటిల్ ప్రకటన నుంచే ఒక విచిత్రమైన జర్నీ మొదలుకాబోతోంది. ఇది చూసి చాలామంది వామ్మో, ఇదేంట్రా బాబూ అనుకుంటారు. మరికొందరు హమ్మయ్య, ఇంకో సినిమాతో వస్తున్నాడు అనుకుంటారు. కచ్చితంగా ఒక మ్యాజిక్ అయితే జరగబోతోంది. టైటిల్ మాత్రం విచిత్రంగా ఉంటుంది. త్వరలోనే ఆ టైటిల్ ప్రకటిస్తాను.

**పవన్ కల్యాణ్‌తో కాదు!**

ఈ సినిమాలో నటీనటులను ఎవర్నీ అనుకోలేదు. కథ లైన్ మాత్రమే ఫిక్స్ అయ్యాను. అందులో ఎవరు చేస్తే బాగుంటుంది? ఎవరి డేట్స్ దొరుకుతాయి? అన్నది చూడాలి. అన్నింటికంటే ముఖ్యం డేట్స్ దరకడం కదా! జూన్, జూలైలో ఈ సినిమా సెట్స్‌పైకి వెళ్తుంది. పవన్ కల్యాణ్‌ను నేను కలవలేదు, ప్రస్తుతానికైతే ఆయన్ను అయితే అనుకోలేదు అని చెప్పుకొచ్చాడు.

# మహాత్మ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం యధావిధిగా అమలు కోసం పోరాడుదాం

## జి రాంజీ స్కీమ్ ను వ్యతిరేకిద్దాం



**బద్వేల్ జనవరి 22 (ప్రజా జ్యోతి న్యూస్)...**గురువారం నాడు బద్వేలు పట్టణంలోని సుందరయ్య భవనంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వి అన్వేష్ మాటాడుతూ.. 2005లో మహాత్మా గాంధీ పేరుతో వచ్చిన గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్రంలో నరేంద్ర మోడీ ఎన్డీఏ ప్రభుత్వం రద్దుచేసి ఆ స్థానంలో కోట్ల మందికి హామీ లేకుండా గ్యారెంటీ అనే అంశాన్ని కాలరాశి, జాతిపిత మహాత్మా గాంధీ పేరు స్థానంలో జి రాంజీ పేరుతో తెచ్చిన నూతన చట్టం వల్ల 20 కోట్ల మంది గ్రామీణ పేదలకు తీవ్రమైన నష్టం జరుగుతుందన్నారు. 2005 ఉపాధి హామీ చట్టం అమలు జరిగిన చోట గ్రామీణ ప్రాంతాల్లో పేదరిక నిర్మూలనతో పాటు, సామాజిక న్యాయం, ఆర్థిక స్వాతంత్రం తోపాటు భూస్వామ్య వర్గాలతో బేరమాడే శక్తి పేదలకు కల్పించింది. లక్షలాది ఎకరాల పేదల భూమీ అభివృద్ధిజరిగింది. కరోనా సమయములో దేశమంతా చిన్న భిన్నమైన గ్రామీణ ఉపాధి హామీ చట్టం కోట్లాదిమందికి ఉపాధి చూపించి అన్నం పెట్టింది. ఆంధ్రప్రదేశ్లో వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించింది. ఇంతటి ప్రాధాన్యత కలిగిన చట్టాన్ని మరింత బలోపేతం చేయాల్సింది పోయి ఆ చట్టంలోని కీలకమైనటువంటి అంశాలు గ్యారెంటీ మరియు 90:10 ని రద్దుచేసి రాష్ట్రాలకు భారం పడేలా 40% నిధులు ఖర్చు పెట్టాలని మరియు 73, 74 పంచాయతీరాజ్ చట్టానికి విరుద్ధంగా స్థానిక సంస్థలకు అధికారాలు లేకుండా పని హక్కును కాలరాస్తూ జి రాంజీ చట్టం చేయడం కోట్లాదిమంది పేదలకు తీవ్రమైన నష్టం జరుగుతుంది కాబట్టి 2005 మహాత్మా గాంధీ పేరు మీద ఉన్న చట్టాన్ని యధా విధంగా అమలు చేసి ఆ చట్టాన్ని మరింత బలం చేస్తూ కుటుంబానికి రెండు వందల రోజులు పని కేంద్ర బడ్జెట్లో రెండున్నర లక్షల కోట్లు కేటాయించాలని నూతనంగా తెచ్చిన జి రాంజీ చట్టాన్ని రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము. ఫిబ్రవరి 12వ తేదీ దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలనీ తెలిపారు. రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్నవారు. యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కే శ్రీనివాసులు పూలె అంబేద్కర్ సాధన నాయకులు పిచ్చయ్య దళిత నాయకులు కేశవ ఎస్సీ ఎస్టీ మానరటింగ్ కమిటీ నాయకులు చెప్పు. నారాయణ ఆవాజ్ జిల్లా అధ్యక్షులు చాంద్ బాషా కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి జకరయ్య పట్టణ నాయకులు రాయప్ప ఐద్వా మహిళా సంఘం నాయకురాలు బాలమ్మ మస్తాన్ బి దుర్గమ్మ వ్యవసాయ కార్మిక సంఘం అట్లూరు మండల కార్యదర్శి ఈ రమణయ్య నాయకులు రాంబాబు చేతి వృత్తుల సంఘం నాయకులు శ్రీను సుబ్బరాయుడు గంప సుబ్బరాయుడు సుబ్బారామయ్య డివైఎఫ? జిల్లా అధ్యక్షులు చిన్ని పట్టణ కార్యదర్శి ఆదిల్ పాల్గొన్నారు.

# అంకంపాలెం అభివృద్ధికి కూటమి ప్రభుత్వ ముద్ర

-- వరుస నిధులతో గ్రామంలో సీసీ రోడ్ల విప్లవం

ఎంపీటీసీ నాలి శ్రీనివాస్ యాదవ్

"మాట ఇచ్చాం.. నిధులు తెచ్చాం! అంకంపాలెం అభివృద్ధిలో కూటమి ప్రభుత్వ విజయకేతనం."

మాట తప్పని ఎంపీటీసీ నాలి శ్రీను .. మడమ తిప్పని కూటమి సర్కార్!




**జనవరి 22( ప్రజాజ్యోతి పోలవరం ప్రతినిధి) ...**జీలుగుమిల్లి మండల కేంద్రంలో అంకంపాలెం గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందని అంకంపాలెం గ్రామం మరోసారి స్పష్టంగా నిరూపిస్తోంది. జీలుగుమిల్లి మండలంలోని అంకంపాలెం పంచాయతీకి ఎంపీపీ గ్రాంట్స్ నిధుల నుంచి ఎంపీటీసీ నిధులు కింద తాజాగా రూ.5 లక్షలు మంజూరు కావడం జరిగింది. ఈ నిధులను ఎంపీపీ గారు, ఎండీఓ గారు పంచాయతీకి అందజేశారు.ఈ రూ.5 లక్షలతో గ్రామంలో మొత్తం 100 మీటర్ల సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు. ఎస్సీ కాలనీలో 50 మీటర్లు, బీసీ కాలనీలో మరో 50 మీటర్ల సీసీ రోడ్డు నిర్మాణం జరుగుతోంది. ఈ పనులను ఎంపీటీసీ సభ్యులు నాలి శ్రీనివాస్ రావు నేరుగా పర్యవేక్షిస్తూ వేగంగా పూర్తి చేయిస్తున్నారు.ఇది ఒక్కరోజు అభివృద్ధి కాదని, కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి అంకంపాలెం గ్రామానికి వరుసగా నిధులు, వరుసగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని గ్రామ ప్రజలు చెబుతున్నారు. గతంలో ఎన?ర?జీఎస్ నిధుల కింద సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.40 లక్షలు, ఎంపీటీసీ నిధుల కింద మరోసారి రూ.4 లక్షలు మంజూరు కాగా, ఇప్పుడు మళ్లీ రూ.5 లక్షలు మంజూరు కావడం గమనార్హం.మొత్తంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అంకంపాలెం పంచాయతీలో కేవలం సీసీ రోడ్లకే దాదాపు రూ.50 లక్షల నిధులు ఖర్చు కావడం గ్రామాభివృద్ధిపై ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తోంది.గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్న ఎంపీపీ గారికి, కూటమి ప్రభుత్వానికి, పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అంకంపాలెం ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్ బుద్ధ జగ్గారావు , పంచాయతీ కార్యదర్శి కృష్ణ , ఇంజినీరింగ్ అసిస్టెంట్ సురేష్ , టీడీపీ నాయకులు, కార్యకర్తలు, కూటమి నాయకులు మరియు గ్రామ ప్రజలు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.అంకంపాలెం లాంటి గ్రామాల్లో మౌలిక వసతులు బలపడితేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని, ఈ దిశగా కూటమి ప్రభుత్వం చూపుతున్న చిత్తశుద్ధి ప్రశంసనీయమని వారు అభిప్రాయపడ్డారు.

## రేకుర్తి సమ్మక్ -సారక్క జాతరకు పటిష్ట బందోబస్తు

**సీపీ గౌష్ ఆలం**

**కరీంనగర్** : రేకుర్తిలో జనవరి 28 నుండి 31 వరకు అత్యంత వైభవంగా జరగనున్న సమ్మక్క- సారక్క జాతరను పురస్కరించుకొని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం గురువారం బందోబస్తు ఏర్పాట్లను ప్రత్యక్షంగా పరిశీలిం చారు. జాతర జరిగే ప్రాంతాన్ని సందర్శించిన సీపీ, బందోబస్తు మ్యాప్ను పర్యవేక్షించి అధికారుల కు దిశానిర్దేశం చేశారు.?ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ. జాతరకు వచ్చే వేలాది మంది భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన భద్రత కల్పించాలని అధికారులను ఆదేశించారు. అమ్మవార్ల గద్దెల వద్ద భక్తుల రద్దీని నియంత్రిం చేందుకు పటిష్టమైన బారికేడింగ్ ఏర్పాటు చేయాలన్నారు. జాతర ప్రాంగణంలో నిరంతర నిఘా కోసం ప్రత్యేక పోలీస్ కంట్రోల్ రూమ్ను ఏర్పాటు చేసి, భక్తులకు అవసరమైన సహాయం అందించాల న్నారు. జాతర సమయంలో వాహనాల రద్దీ పెరిగే అవకాశం ఉన్నందున, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పార్కింగ్ స్థలాలను కేటాయించి, రాక పోకలను క్రమబద్ధీకరిం చాలని సూచించారు.

# ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేయడం మరొకరికి ప్రాణదానముతో సమానం

## రక్తదానం చేసిన యువకుడిని అభినందించిన - డాక్టర్ కోటా సుమన్



**బద్వేల్ జనవరి 22 (ప్రజా జ్యోతి న్యూస్)** ...ప్రతిరోజు అనుకోకుండా తరచుగా రోడ్డు ప్రమాదాలు సంభవిస్తూ ప్రమాదాల్లో రక్తం పోయి ప్రాణాలు పోయిన సంఘటన కూడా మనం చూస్తూనే ఉన్నాం, ఇటీవల బద్వేల్ ప్రాంతంలో బ్లడ్ డోనర్స్ గ్రూప్ ఆధ్వర్యంలో ఎవరికి ఏ గ్రూప్ రక్తం అవసరమైన విషయం తెలుసుకున్న వెంటనే ఆ మెసేజ్ ను గ్రూప్ ద్వారా తెలియచేసి సకాలంలో అనేకమందికి రక్తదానం చేసి తమ మానవత్వాన్ని చాటుకున్న బ్లడ్ డోనర్స్ గ్రూపును పలువురు డాక్టర్స్ వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు, గురువారం సంజీవిని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్లో ఓ వ్యక్తి కి ఆపరేషన్ కి ఏ నెగిటివ్ రక్తం అత్యవసరం కాగా విషయం తెలుసుకున్న బ్లడ్ డోనర్స్ గ్రూప్ సభ్యులు మైలపల్లి సుబ్రహ్మణ్యం ద్వారా సకాలంలో అతనికి రక్తదానం చేయడం వలన వారి ఆపరేషన్ సుఖవంతంగా జరిగింది, సకాలంలో రక్తదానం చేసిన మైలపల్లి సుబ్రహ్మణ్యం ను సంజీవిని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ కోటా సుమన్, షుగర్ వ్యాధి నిపుణులు డాక్టర్ వై,వి సరస్వతి మరియు పలువురు డాక్టర్స్ ఆ యువకుడిని అభినందించారు, ప్రతిరోజు అనుకోకుండా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు రీత్యా అలాగే గర్భిణీ మహిళకు రక్తం అత్యవసరమైనప్పుడు బ్లడ్ డోనర్స్ గ్రూప్ సభ్యులు తక్షణమే స్పందించి సకాలంలో అవసరమైన రక్తదానం చేయడం వలన అనేకమంది ప్రాణాలను కాపాడిన వారవుతున్నారన్నారు, అత్యవసర సమయాల్లో ఎవరికైనా రక్తం అవసరమైనప్పుడు ప్రజలందరూ కూడా ముందుకు వచ్చి సకాలంలో రక్తదానం చేయాలని వారు పలువురికని కోరారు, ఈ కార్యక్రమంలో బ్లడ్ డోనర్స్ గ్రూప్ అడ్మిన్ వల్లంకొండు రాఘవేంద్ర మరియు హాస్పిటల్ సిబ్బంది సుబ్బరాయుడు తోపాటు పలువురు పాల్గొన్నారు.

# మానవతా సేవలను మరింత విస్తృతం చేయాలి

## రాజ్ భవన్ లో రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి మొదటి సమావేశం లో గవర్నర్



**హైదరాబాద్** : రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి మొదటి సమావేశం లోక్ భవన్ (రాజ్ భవన్ )లో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం లో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ మరియు రాష్ట్ర రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు విష్ణుదేవ్ వర్మ పాల్గొన్నారు.లోక్ భవన్లో నిర్వహించిన రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి మొదటి సమావేశంలో రాష్ట్ర గవర్నర్, రెడ్ క్రాస్ అధ్యక్షులు జిష్ణుదేవ్ వర్మ గారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు ప్రశంసనీయం అని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు అందించే మానవతా సేవలను మరింత విస్తృతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. యువత, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో రెడ్ క్రాస్ కార్యకలాపాలను గ్రామస్థాయికి తీసుకెళ్లాలని సూచించారు. ఆరోగ్యం, విపత్తు నిర్వహణ, రక్తదానం, పోషణ వంటి రంగాల్లో రెడ్ క్రాస్ పాత్రను మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు.రాష్ట్రంలో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వివిధ సేవా కార్యక్రమాలపై ఈ సందర్భంగా సమగ్రంగా చర్చ జరిగింది. ముఖ్యంగా రాష్ట్ర ఏజీఎం ను త్వరలో ఏర్పాటు రెడ్ క్రాస్ సొసైటీ యాక్టివిటీస్ విస్తరణ, రక్తదాన శిబిరాల నిర్వహణ ద్వారా దేశవ్యాప్తంగా ప్రథమ స్థానంలో నిలిచేలా కార్యాచరణ శాశ్వత సభ్యత్వ నమోదు పెంపుపై ప్రత్యేక దృష్టి వంటి అంశాలపై స్పష్టమైన దిశానిర్దేశం జరిగింది. జూనియర్, యూత్ రెడ్ క్రాస్ను మరింత బలోపేతం చేసి యువతను సేవా




Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Villae, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI Registration No. APTEL/26/A0119,